ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 303, పేజీలు : 12 వెల : 8.00

**4 రాష్ట్రాల్లో గెలుస్తాం: మల్లికార్జున ఖర్గే** 9లో

**ఎథిక్స్ కమిటీ సిఫారసుల లీక్‌పై విపక్షాల ఫైర్**



## ముంచుకొస్తున్న మిచాంగ్.. సర్కార్ అప్రమత్తం

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళా ఖాతంలో వాయిగుండం తీవ్రంగా మారింది. ఆదివారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ "మిచాంగ్" తుఫాను ప్రభావంతో ఆదివారం నుంచి కోస్తా తీరం వెంబడి గంటకు 80-100 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని మత్స్యకారులు మంగళవారం వరకు వేట వెళ్లరాదని,రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అంబేద్కర్ హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం నెల్లూరు- మచిలీపట్టణం మధ్య తీరం దాటే అవకాశముంది. నెల్లూరు జిల్లా వైపు మిచాంగ్ తుఫాను దూసుకొస్తోంది. ఐఎండి దాంతో ఈ ప్రాంతంలో రెడ్ అలర్ట్ ప్రకటించింది. తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో ఈ నెల 4వ తేదిన జిల్లాలో విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ ఎం.హరినారయణన్ సెలవు ప్రకటించారు. బంగాళా ఖాతంలో ఏర్పడనున్న తుఫాను కోస్తాంధ్రతో పాటు,రాయలసీమలోను పెను ప్రభావం చూపే అవకాశం ఉంది. తుఫాను ప్రభావిత జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లును ఆదేశించింది.

**కోతకు గురవుతున్న తీరప్రాంతం**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా మారడంతో మండలంలోని పలు తీర ప్రాంత గ్రామాల్లో శనివారం ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఎగసి పడే కెరాటాల తాకిడితో తీరం కోతకు గురవుతున్నాయి. కెరాటాల తాకిడితో ఉప్పాడ -కాకినాడ బీచ్ రోడ్‌లో రోడ్డు కోతకు గురవుతోంది.

**తుఫాను పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి: సిఎం జగన్**

తీవ్రవాయుగుండం తుఫానుగా మారుతున్న దృష్ట్యా అధికారులు పూర్తి స్థాయి అప్రమత్తంగా ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. తుఫాను పరిస్థితుల నేపథ్యంలో అన్ని చోట్ల సహాయక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభావిత జిల్లాల కలెక్టర్లు సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు. కరెంటు, రవాణా వ్యవస్థలకు అంతరాయాలు ఏర్పడితే వెంటనే వాటిని పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను ప్రభావం అధికంగా ఉన్న తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పారిశుధ్య పరిరక్షణకు ప్రాధాన్యం



**● గుంటూరులో వ్యర్థాలనుంచి విద్యుత్ ఉత్పత్తి కర్మాగారం ● రాష్ట్రంలో దోమల నివారణకు 10,628 ఫాగింగ్ మిషన్లు ● 10,645 గ్రామ పంచాయతీల్లో వర్మికంపోస్టు నిర్వహణ**

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల పారిశుధ్య పరిస్థితులను చక్కదిశలో ప్రభుత్వం చర్యలు ముమ్మరంగా అమలు చేస్తోందని సిఎం జగన్ స్పష్టం చేసారు. ప్రస్తుతం వాతావరణంలో చోటు చేసుకుంటున్న క్రమంలో తరుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టంచేసారు. గ్రామాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థలో గణనీయమై రీతిలో మార్పులు చేస్తున్నామన్నారు. పారిశుధ్యానికి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో పారిశుధ్య పరిస్థితులకు ఇబ్బంది కలిగించే వ్యర్ధాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే దిశలో పభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో పారిశుధ్య మెరుగుదల కార్యక్రమాల అమలు, సేకరించిన వ్యర్థాలకు సిఎం జగన్ ప్రత్యేకాదేశాలు జారీ చేస్తున్నారు. సంబంధిత అంశాలపై పురోగతిని కోరడంతో పాటుగా, అధికార యంత్రాంగానికి గైడ్ లైన్స్ పంపిస్తున్నారు..ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రభుత్వం చేపడుతున్న బృహత్తర కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం పెరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విజ్ఞప్తిచేసారు.అందరికి ఆరోగ్యం ఉండాలనే కీలక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు.

గ్రామాల నుంచి నగరాలవరకు పూర్తి స్థాయిలో పారిశుద్యం,స్వచ్ఛమైన మంచినీరు, పరిసరాల పరిశుభ్రతలు ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఇందులో భాగంగానే ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో ఎంతటి వ్యయం ఎంతైనా భరించడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలోని 65నాన్ అమృత్‌సిటీల్లో సెప్టిక్ టాంక్‌ల నుండి సేకరించిన వ్యర్థాలను శుద్ధి చేసేందుకు పీకల్ స్లడ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (ఎస్‌టీటీపీ) ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. క్లిన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రంలో భాగంగా గ్రామాలు, నగరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ. లిటర్‌ఫ్రీ, గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పర్చాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించడం ఎంత ముఖ్యమో,వాటిని పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.

విలేజీ క్లినిక్‌ల ద్వారా నీరు, గాలిలో కాలుష్యంపై పరీక్షలు చేయించాలన్నారు.గ్రామంలో పారిశుధ్యం పైనా నివేదికలు తెప్పించుకుని ఎప్పటికప్పుడు చర్యలను తీసుకోవాలని తెలిపారు. మంచినీటి ట్యాంక్‌లను పరిశుభ్రం చేయించాలన్నారు.తరుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై నిరంతరం దృష్టి ≫2

### తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో
# నేడే ఓట్ల లెక్కింపు

**సిఎంలు కెసిఆర్, చౌహాన్, గెహ్లాట్‌ల భవితవ్యానికి పరీక్ష**


కెసిఆర్


చౌహాన్


గెహ్లాట్

**మూడు రాష్ట్రాలలో తమదే విజయమంటున్న బిజెపి, అదే ధీమాతో కాంగ్రెస్**

**న్యూఢిల్లీ,డిసెంబరు 2:** దేశంలోని ఐదురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీల ఎన్నికల్లో కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తిఅయ్యాయి. ఆదివారం జరిగే కౌంటింగ్ నాలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థుల్లో ఉత్కంఠను రేపుతోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, ఛత్తీస్‌ఘర్, మిజోరమ్ రాష్ట్రాలకు పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఆదివారం ఓట్లలెక్కింపు నిర్వహించడాన్ని మిజోరమ్ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. క్రైస్తవులకు అత్యంత పర్వదినంగా మారిన ఆదివారం కాకుండా మరోరోజు ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేయడంతో మిజోరమ్ ఓట్ల లెక్కింపును నాలుగో తేదీకి మారుస్తు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. కాంగ్రెస్‌కు ఛాన్స్ ఉన్న రాష్ట్రాల్లో రిసార్టు రాజకీయాలు ప్రారంభం అయ్యాయి. తమతమ అభ్యర్థులందరినీ కేంద్రస్థావరాలకురావాలని పార్టీలు ఆహ్వా ≫2



## సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు కెఆర్ఎంబికి!

**రెండు తెలుగు రాష్ట్రాల సిఎస్‌లతో జరిపిన చర్చల్లో కేంద్రం నిర్ణయం**

**విజయవాడ, డిసెంబరు2, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి,తెలంగాణలోను ఉన్న వివాదా స్పద అంశాలకు కారణమవుతున్న ఉమ్మడి జలవనరుల ప్రాజెక్టులను కృష్ణానది యాజమాన్యబోర్డు (కెఆర్ఎంబీ)కి అప్పగించే దిశలో కేంద్ర జలశక్తి శాఖ చర్యలు చేపట్టనుంది.త్వరలోనే ఈ ప్రక్రియ శ్రీకారం చుట్టనున్నది. విభజన చట్టాన్ని అనుసరించి ఎపికి దిగువకు నీటి విడుదల్లో జాప్యం చోటు చేసుకోవడం రాష్ట్ర ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్ట్‌లో రాష్ట్రానికి సంబంధించిన గేట్లు ఎత్తి నీటిని దిగువ విడుదల చేసారు.ఈ క్రమంలో ఎపి, టిఎస్ రాష్ట్రాల పోలీసు అధికారుల నడుమ వాగ్వాదం తోపులాట జరిగింది. తెలంగాణ పోలీసులు ఈ వ్యవహారంలో ఎపి పోలీసులు, జలవనరుల అధికారులపై ఫిర్యాదు చేసారు. ఇందుకు ఎపి పరిధిలోని పోలీసు స్టేషన్‌ల్లో టీఎస్ అధికారులు,పోలీసులపై ఫిర్యాదు చేసారు. ఇరు రాష్ట్రాలఅధికారులు, పోలీసులపై కేసులు నమోదయ్యాయి. ప్రాజెక్ట్ రెండువైపుల ఉభయ రాష్ట్రాల పోలీసులు మోహరించి వున్నారు. తాజాగా సిఆర్‌పిఎఫ్ పోలీసులు ప్రాజెక్ట్‌పై పూర్తిస్థాయిలో మొహరించి ఉన్నారు. నాగార్జునసాగర్‌వద్ద గత మూడురోజులుగా చోటు చేసుకున్న పరిణామాలపట్ల కేంద్రం తీవ్ర అసహనంవ్యక్తం చేసింది. ఈ క్రమంలో నాగార్జునసాగర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాల నడుమ కేంద్ర జలశక్తి కార్యదర్శి దేబాశ్రీ ముఖర్జి నేతృత్వంలో శనివారం అత్యవసరంగా వీడియో(వర్చువల్)సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో నాగర్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులపై తెలుగురాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాల పరిష్కారానికి చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను త్వరలో వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. కేంద్రజలశక్తి శాఖ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఎపి, తెలంగాణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు (సీఎస్‌లు). సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌లు వీడియో కాన్ఫరేన్స్ ద్వారా హజరయ్యారు.సీడబ్ల్యుసీ, కృష్ణాబోర్డు చైర్మన్లు నేరుగా పాల్గొన్నారు.కెఆర్ఎంబి పర్యవేక్షణలో ప్రాజెక్టులను సిఆర్ పిఎఫ్,సిఐఎస్ఎఫ్ భద్రత పరిధిలోకి రెండు జలశయాలను తీసుకుని రావాలని యోచన చేస్తోంది.జలశయాల నిర్వహణ కెఆర్ఎంబికే అప్పగించాలని కేంద్రం ఇప్పటికే నిర్ణయం తీసుకున్న తెలుస్తోంది.నేటి సమావేశంలో దీనితో పలు అంశాలపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం.ఎపిలో వర్షాభావ పరిస్థితుల్లో మంచినీటి అవసరాలకు తమకు నిర్దేశించిన నీటిని విడుదల చేయకుండా జాప్యం ఏమిటని సమావేశంలో ఎపి అధికారులు ≫2

# తెలంగాణ ఫలితాలపై ఉత్కంఠ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్2:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉత్కంఠంగా ఎదురు చూస్తున్న తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మరి కొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ఆదివారం సెలవు దినమైనా ఎన్నికల కౌంటింగ్ ఉండటంతో రాష్ట్ర ప్రజలంతా టీవీలకు అతుక్కుపోనున్నారు. జడ్జిమెంట్ డే కావడంతో అభ్యర్థుల్లో హైరానా మొదలైంది. మునిగేది ఎవరో? తేలేది ఎవరో? అంటూ ఆయా పార్టీల శ్రేణుల్లో టెన్షన్ నెలకొనింది. ఎగ్జిట్ పోల్స్‌పై మిశ్రమ స్పందనలు ఉన్నాయి. దీంతో అసలైన ఫలితాల వెల్లడి కోసం నేతలంతా ఎదురు చూస్తున్నారు. ఓటర్లు ఎవరి తల రాత ఎలా రాసారో ఆదివారం పటాపంచలు కానున్నాయి. 2కోట్ల 33 లక్షల మంది ఓటర్లు నేతల తల రాతలు రాశారు. రెండు రోజులుగా స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రంగా ఉన్న ఈవీఎంలన్నీ తెరుచుకోనున్నాయి. డిసెంబర్ 3న కౌంటింగ్ కేంద్రాలలో ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లను లెక్కిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాలో ఆయా అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల అధికారుల సాక్షిగా ఓట్ల కౌంటింగ్ చేయనున్నారు.

మొత్తం 119 నియోజక వర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాల్లో మొత్తం 1798 టేబుళ్లు వేయగా, 2417 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లను అధికార యంత్రాంగం పూర్తి చేసింది. హైదరాబాద్ జిల్లాలో 14,రంగారెడ్డి జిల్లాలో 4,నిజామాబాద్ జిల్లాలో 2 ప్రాంతాల్లో లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఒకేచోట కేంద్రం ఉండగా మిగిలిన 28 జిలాల్లో ఒకటి చొప్పున లెక్కింపు కేంద్రాలు ఉన్నాయి. ప్రతి నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం 14 టేబుళ్ల ఏర్పాటు చేయగా, పోస్టల్ బ్యాలెట్ కోసం అదనంగా మరొక టేబుల్ ఏర్పాటు చేస్తారు. 6 నియోజకవర్గాల్లో 500కు పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. దీంతో అక్కడ లెక్కింపు కోసం 28 చొప్పున

**తొలి ఫలితం భద్రాచలం నుంచి!**

**గజ్వేల్ నుంచి రాత్రి ఆఖరి ఫలితం**

టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం ఈవీఎంల లెక్కింపు కోసం 1766 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం 131న టేబుళ్లు ఉంటాయి.

ఉదయం 5 గంటలకే పోలింగ్ సిబ్బంది, ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి చేరుకుంటారు. మొదట ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. ఎనిమిదన్నర గంటలకు ఈవీఎంల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉంటే పోస్టల్ బ్యాలెట్,ఈవీఎం లెక్కింపు సమాంతరంగా కొనసాగుతుంది. ఒకవేళ చివరి రౌండ్‌లోపు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తికాకపోతే పూర్తయిన తర్వాతే చివరి రౌండ్ లెక్కింపు ప్రారంభిస్తారు. ప్రతి టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్,ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉంటారు.

లెక్కింపు కేంద్రాల వద్ద మూడం చెల భద్రత ఏర్పాటు చేస్తున్నామని 144 సెక్షన్ అమలు ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు. తొలి రౌండ్ నుంచే ఓటరు నాడి వెల్లడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రౌండ్ రౌండ్‌కూ ఉత్కంఠ రేపేలా ఫలితాలు వచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. పోలింగ్ బూత్‌లఆధారంగా లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుం డటంతో... ఇప్పటికే అభ్యర్థులు తమకు ఏ రౌండ్‌లో ఎలాంటి ఫలితాలు వస్తాయన్న లెక్కలువేసుకున్నారు. వారుఊహించినట్లుగానే ఓటరుతీర్పు ఉంటుందా లేక ఫలితాలు తారుమారవుతున్నాయా అన్నది రెండు,మూడు రౌండ్లలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అభివృద్ధి పనులకు రూ. 1045 కోట్లు

**త్వరలో టెండర్లు పిలుస్తాం**

**72 వంతెనలకు రూ. 496 కోట్లు**

**డిప్యూటీ సిఎం బూడి ముత్యాల నాయుడు**



**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని 187 అభివృద్ధి పనులకు రూ.1,045. 44 కోట్లు మంజూరైనట్లు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. సిఎం జగన్ గ్రామీణాభివృద్ధి లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు.ఆయన మీడియాకు తెలిపిన వివరాలను అనుసరించి జీవో నెంబరు ≫2


రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి

## తుఫాను హెచ్చరికతో రైతుల్లో ఆందోళన

**10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గట్టుకు రావాలి**

**మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని అధికారులు హెచ్చరిక**

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వరి, మొక్కజొన్న, అరటి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. రోబోయే మూడు రోజులు మిచాంగ్ తుఫాను గండం పొంచి ఉండటంతో రైతులకు కంటి మీద కునుకులేదు. కోతకు సిద్ధంగా ఉన్న చేలు వాయుగుండం దెబ్బకు ఏమైపోతాయోననే దిగులు వారిని వెంటాడుతోంది. పైగా తుఫాను మచిలీ ≫2

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**అనంతపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్టు దిశ డీఎస్పీ అంథోనప్ప, అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డిలు తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనంతపురం నగరంలోని నలంద ఇంటర్ కళాశాలలో బొమ్మనహాళ్ మండలం కలుగొళ్ల గ్రామానికి చెందిన సుధ(17) సిఇసి రెండో సంవత్సరం చదువుతోంది. నవంబరు 29వ తేదీన గౌరమ్మ పండుగ నిమిత్తం తన సొంతగ్రామానికి వళ్లింది. పండుగ ముగించుకుని ఈనెల 1న మధ్యాహ్నం తాను ఉంటున్న లేడిస్ హాస్టల్‌కువచ్చింది. అనంతరం తన రూంనెంబరు 7లో తన స్నేహితులతో మాట్లాడింది. అనంతరం బయటకు వచ్చి సదరు గది తలుపులు బయటి నుంచి గడియ పెట్టి నాలుగో అంతస్తునుంచి కిందకు దూకింది. పాటిల్ సుధా పైనుంచి కిందకు దూకి అక్కడికక్కడే చనిపోయింది. విద్యార్థిని సుధ చనిపోవడానికి గల కారణాలను అన్ని కోణాల్లో పరిశీలించి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు. విద్యార్థిని మృతి పట్ల ఎస్పీ సీరియస్‌గా పరిగణించారన్నారు. దిశ డీఎస్పీతో విచారణ చేయిస్తున్నామని అన్నారు.

# రంగంలోకి డికె

**తెలంగాణలో ఫలితాల అనంతర వ్యూహంపై కసరత్తు**

**ఎమ్మెల్యేలు చేజారకుండా ఎఐసిసి పరిశీలకుల నియామకం**

**హైదరాబాద్,డిసెంబర్ 2,ప్రభాతవార్త :** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో అధికారం కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ అధినాయకత్వం విశ్వాసంతో ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలు చేజరి పోతారేమో అపనమ్మకం అదేస్థాయిలో ఉంది. తెలంగాణ ఎన్నికల ఫలితాలు ఆదివారం ప్రకటించనున్న నేపథ్యంలో కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ వ్యూహాత్మకమైన రక్షణ చర్యలు తీసుకుకోడానికి పకడ్బంది ఎత్తులు వేస్తున్నారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక ఏఐసిసి పరిశీలకుడిని నియమించారు.

వారు అభ్యర్థి వెంట ఉంటారు. ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకున్న డికె శివకుమార్ తాజ్‌కృష్ణా హోటల్‌లో బస చేశారు. గెలిచిన అభ్యర్థులంతా అక్కడికి చేరుకోవాల్సి ఉంటుంది. తీసుకొస్తారు. వారంతా డి.కె.శివకుమార్ పర్యవేక్షణలో ఉండేలా అధిష్ఠానం చర్యలు తీసుకుంది. సంపూర్ణ మెజార్టీ వచ్చినా కూడా ఇదే వ్యూహాన్ని అమలు చేయాలని డికెఎస్ భావిస్తున్నారట. ఎమ్మెల్యే అభ్యర్థులు ఏలాంటి ప్రలోభాలకు గురికాకుండా చూసుకునే బాధ్యత ఇప్పటికే ఆయన స్వయంగా చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. మ్యాజిక్ ఫిగర్‌కు అటు ఇటుగా ఫలితాలు ఉంటే పార్టీ ఎమ్మెల్యేలు చేజారి పోకుండా నెగ్గిన వాళ్లను బెంగుళూరుకు తరలిస్తారని ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. "తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. మాకు పూర్తి మెజార్టీ వస్తుంది. మేం ఏలాంటి క్యాంపులు రాజకీయాలు పెట్టడం లేదు. కొంత మంది మా ఎమ్మెల్యే అభ్యర్థుల్ని ప్రలోభాలకు గురి చేస్తున్నారు. మాకు సమాచారం ఉంది.

కానీ, మా వాళ్ళు పార్టీకి విధేయులు.లొంగరు.." -డికె శివకుమార్ దానిని కొట్టి పారేశారు. ఎమ్మెల్యేలను ఎక్కడి తరలించబోమని ఆ అవసరం లేదని ఆయన అన్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాల సమాయాల్లోను అక్కడ రాజకీయ సంక్షోభాలు తలెత్తినప్పుడల్లా డికెశివకుమార్ పేరు వినిపిస్తుంది. సంక్షోభ సమయంలో అభ్యర్థులను ఏకతాటిపై ఉంచడంలో ఆయన మంచి రాజకీయ దౌత్యం ప్రదర్శిస్తాడనే పేరు ఉంది. ఆయనకు ట్రబుల్ షూటర్ అని పేరు కూడా వుంది. అందుకే ఇప్పుడు తెలంగాణలో ఎన్నికల ఫలితాల వేళ ఆయన హైదరాబాద్‌లోనే మకాం వేశారు.



కెటానియా సమీపంలోని నికొలోసి వద్ద అగ్ని పర్వత ప్రాంతంలో లావా వెల్లుబికిన దృశ్యం

# పారిశుధ్య పరిరక్షణకు ప్రాధాన్యం

>> పెట్టాలన్నారు. ఎక్కడా కూడా మురుగునీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లలో అత్యాధునిక విధానాలను పాటించాలన్నారు. క్లాప్ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సమర్ధులైన అధికారులను పెట్టాలన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, నగరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ, లిటర్‌ఫ్రీ, గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పర్చాలన్నారు. గ్రామాల్లో డస్ట్‌బిన్స్ లేని వాళ్లకు డస్ట్‌బిన్స్ ఇవ్వాలన్నారు. ప్రతి ఇంటికి నీలం, ఆకుపచ్చ, ఎరుపురంగు చెత్త బుట్టలను పంపిణీ చేసి చెత్తను సేకరిస్తారు. దీనితో పాటుగా ఇంటి వద్దనే కంపోస్టు చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రజలను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రతి ఇంటి నుండి సేకరించిన తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర వ్యర్ధాలను గార్బేజ్ టిప్పర్ల ద్వారా గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ సెంటర్లు తరలిస్తారు. తిరిగి అక్కడ నుంచి తడి, పొడి చెత్తలను వేర్వేరు వాహనాలో ట్రీట్‌మెంట్ ప్రాజెక్టు వద్దకు చేర్చుతారు. అనంతర చర్యల్లో భాగంగా తడి చెత్తనుంచి కంపోస్టు ఎరువు, బయోగ్యాస్‌లను తయారు చేస్తారు. పొడి చెత్తలో ఉన్న హానికర వ్యర్ధాలను నిర్మూలించడంతో పాటుగా, వాటిలో ఉపయోగించిన వస్తువులను వినియోగంలోకి తీసుకుని వచ్చే ప్రయత్నంచేస్తారు. తద్వారా రాష్ట్రంలోని గ్రామాలు, నగరాలు నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్ధాలను సంపూర్ణంగా శుద్ధి చేయాలనే సంకల్పంతోనే క్లాప్ పనిచేస్తుందని వివరించారు. గుంటూరులో వ్యర్ధాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే కర్మాగారం సిద్ధమైన నేపథ్యంలో ఇతర ప్రతిపాదిత నగరాల్లోను ఈ ప్లాంట్లు ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. కొత్తగా వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. ప్రజలు దరు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పరిశుభ్రమైన వాతావరణం అవసరమన్నారు. పారిశుధ్య పరిస్థితులు మెరుగ్గా ఉండాలన్నారు. వాతావరణానికి, ప్రజలకు హానికరమైన వ్యర్థాల తొలగింపులో అత్యుత్తమ విధానాలు పాటించాలన్నారు. ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ధతో చేయాలన్నారు. పల్లెలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ఆధునిక టెక్నాలజీని వినియోగించాలన్నారు. గ్రేడ్-2, గ్రేడ్-3 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు క్లాప్‌కింద నిర్దేశించిన వాహనాలన్ను పూర్తి స్థాయిలో పని చేయాలన్నారు. ఆ వాహనాలన్నింటిని ఆయా నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీలకు, పంచాయతీలకు చేరవేయాలన్నారు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌ను వీలైనంత త్వరగా తెప్పించుకోవాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత కంపెనీలతో మాట్లాడుకుని ఆయా వాహనాలను సత్వరమే తెప్పించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పట్టణాలు, నగరాల్లో గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు నుంచి సమీప ఇళ్లకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు గార్బేజ్‌ను తొలగించేలా చూడాలని, ఎక్కడా దుర్వాసన ఆ ప్రాంతంలో రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



శనివారం న్యూఢిల్లీలో రాజేంద్రప్రసాద్ స్మారక ప్రసంగాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# తెలంగాణలో ఉద్యోగుల డిఎ విడుదలకు సిఇసి గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిలిచిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డియర్‌నెస్ అలెవెన్స్ (డీఏ) విడుదలకు తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం అనుమతినిచ్చింది. ఒక డీఏ విడుదలకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని రాష్ట్ర సర్కారుకు తెలిపింది. కాగా గత కొన్ని నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన మూడు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరుణంలో ఒక డీఏను విడుదల చేసేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌తో సంప్రదింపులు జరిపింది. డిఏ బకాయిల చెల్లింపు ఎందుకు ఆలస్యం అయిందని కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ సర్కార్‌ను ప్రశ్నించింది. అంతేకాకుండా ఇప్పుడే ఎందుకు ఇవ్వాలని నిర్ణయించుకోవడం ఏమిటని నిలదీసింది. గతంలో డీఏల చెల్లింపు విధానాలపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగింది. మరోపక్క డీఏ విడుదలకు అనుమతి ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు కూడా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తులు పంపాయి. ఈనేపథ్యంలో తాజాగా పోలింగ్ ప్రక్రియముగియడంతో ఉద్యోగులకు డీఏ విడుదలకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది.

# అభివృద్ధి పనులకు రూ. 1045 కోట్లు

>> 788ను అనుసరించి ఈ పనులకు ఆర్థిక శాఖ నుంచి పరిపాలన ఆమోదం లభించిందన్నారు. త్వరలో ఈ పనులకు సంబంధించి టెండర్లు పిలుస్తామన్నారు. ఆ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. తమ శాఖకు చెందిన 115 రోడ్లు విస్తరణ చెయ్యడానికి రూ.,576.15 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇదే శాఖకు చెందిన 72 వంతెనల నిర్మాణానికి రూ.496.29 కోట్లు మంజూరు చేసామన్నారు. 115 రోడ్లు విస్తరణఫ వల్ల 916 కిలో మీటర్ల మేర రోడ్లు బాగు పడతాయన్నారు.
ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ఫేజ్-3 కింద మంజూరైన ఈ పనులకు అయ్యే వ్యయంలో కేంద్రం వాటా కింద 60శాతం భరించగా, రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద 40శాతం భరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇన్ని రోడ్లు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. ఈ రోడ్లతో పాటు వంతెనల నిర్మాణం పూర్తయితే ప్రజలకు రహదారి కష్టాలు తీరతాయన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనునిత్యం పరితపించే జగన్మోహనరెడ్డికి ఈ రాష్ట్రానికి సిఎం కావడం తమ అదృష్టంగా ప్రజలు భావిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమ పనితీరుకు నిదర్శనమన్నారు. ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా పని చేసే ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఆయన ఒక పని చేస్తానంటే అమలు చేసే వరకు విశ్రమించరన్నారు. ప్రతి వర్గానికి చెందిన వారు సంతృప్తకర జీవితాన్ని గడపాలన్నదే ఆయన ఆశయం అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్రాన్ని అత్యంత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్న సిఎం జగన్‌కు ప్రజలు మళ్లీ అధికారం అందిస్తారన్నారు.

# కెఆర్ఎంబికి!

>> తీవ్రస్థాయిలోనే స్పందించారు. నాగార్జునసాగర్ వద్ద పరిణామాలను సున్నిత స్థితికి తీసుకుని వెళ్లే దిశలో కెఆర్ఎంబి లేఖను విడుదల చేయడంపై అధికారులు తీవ్రంగానే స్పందించారంటున్నారు. సమావేశం ముగిసిన అనంతరం ఇందుకు సంబంధించిన మినిట్స్ విడిగా విడుదల చేస్తామని కేంద్ర జలశక్తి కార్యదర్శి దేబాశ్రీముఖర్జి మీడియాకు స్పష్టం చేసారు. కృష్ణా జలాలపై కొనసాగుతున్న వివాదానికి మంచి పరిష్కారం ఇస్తామని తెలిపారు. ఈ అంశంపై డిసెంబరు 6న వీడియో సమావేశం నిర్వహిస్తామన్నారు. సాగర్‌నుంచి జలాలను ఎపి వాటా ఇండెంట్‌పై స్పష్టత ఇవ్వాలని తెలంగాణా సీఎస్‌ను ఆదేశించినట్లు వివరించారు. ఈ సమా వేశాన్ని మొదట ఈ నెల నాలుగునే నిర్వహించాలని భావించామని, అయితే తెలంగాణా అభ్యర్ధన మేరకు 6వ తేదికి వాయిదా వేసామన్నారు.

# తెలంగాణలో 49 కౌంటింగ్ కేంద్రాలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్2: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాటు పూర్తయ్యాయి. 33 జిల్లాల్లో 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధికారులు పంపిన ప్రతిపాదనలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోద ముద్ర వేసింది. దీంతో ఆయా కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజధాని హైదరాబాద్‌లో ఎక్కువ సంఖ్యలో 14 లెక్కింపు కేంద్రాలు ఉన్నాయి. షేక్ పేట విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనుండగా... మిగిలిన 13 నియోజకవర్గాలకు విడిగా కేంద్రాలు ఏర్పాటుచేశారు. రంగారెడ్డి జిల్లాలో నాలుగు లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేశారు. మిగిలిన జిల్లాల్లో జిల్లాలకు ఒకటి చొప్పున ఏర్పాటుచేశారు. ఓట్ల లెక్కింపుకేంద్రాలు, నియోజక వర్గాలు ఇలా.... ఎస్సీ వెల్ఫేర్ గురుకుల కాలేజీ, (సిర్పూర్, ఆసిఫాబాద్), ఆదిజియా ఇంజనీరింగ్ కాలేజ్ (చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల), టెక్నికల్ ట్రైనింగ్ డెవలప్‌మెంట్(ఆదిలాబాద్, బోథ్), ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ(ఖానాపూర్, నిర్మల్, ముథోల్), ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ (ఆర్మూర్, బాన్స్ వాడ, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ), ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్(బోధన్), ఎస్ఎస్ గోడౌన్(జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి), వీకేర్ ఇంజనీరింగ్ కాలేజ్(కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి), జెఎన్టీయు ఇంజనీరింగ్ కాలేజ్(రామగుండం, మంథని, పెద్దపల్లి), ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కాలేజ్(కరీంనగర్, చొప్పదండి, మానకొండూరు, హుజూరాబాద్), ఎస్సీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల (వేములవాడ, సిరిసిల్ల), గీతం యూనివర్సిటీ (నారాయణఖేడ్, ఆందోల్, జహీరాబాద్, సంగారెడ్డి, పటాన్‌చెరు), వైపిఆర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (మెదక్, నర్సాపూర్), ఇందరూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్), సీవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ(ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి), సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం (ఎల్బీనగర్), లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజ్(రాజేంద్ర నగర్, చేవెళ్ల, షాద్‌నగర్), బాలయోగి స్టేడియం (శేరిలింగంపల్లి), ఎఎంసీ గోడౌన్(పరిగి, వికారాబాద్, తాండూరు, కొడంగల్), హోలీమేరీ ఇంజనీరింగ్ కాలేజ్(మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్), ఏవీ కాలేజ్(ముషీరాబాద్), ఇండోర్ స్టేడియం(మలక్‌పేట), కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్(సనత్‌నగర్), ప్రభుత్వ ఫైన్ ఆర్ట్స్ (నాంపల్లి), ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ (కార్వాన్), తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం (గోషామహల్), కమలానెహ్రూ పాలిటెక్నిక్ కాలేజ్ (చార్మినార్), నిజాం కాలేజ్(చంద్రాయణగుట్ట), సరోజిని నాయుడు వనిత మహావిద్యాలయ (యాకత్‌పుర), అరోరా కాలేజ్(బహదూర్‌పుర), డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్(సికింద్రాబాద్), వెస్లీ కాలేజ్(కంటోన్మెంట్), శ్రీదత్త బృందావన్ ఇన్స్టిట్యూట్(నారాయణపేట, మక్తల్), జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్(మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర), ఎఎంసీ గోడౌన్(నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్), ఎఎంసీ గోడౌన్(వనపర్తి), ప్రభుత్వ పాలిటెక్నిక్(గద్వాల, అలంపూర్), వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్(దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నల్లగొండ, మునుగోడు, నకిరేకల్) ఎఎంసీ గోడౌన్ (హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి), ఆరోరా అకాడమీ (భువనగిరి, ఆలేరు), విద్యాభారతి ఇన్స్టిట్యూట్ (జనగాం, స్టేషన్‌ఘన్‌పూర్ , పాలకుర్తి), ఎస్సీ బాలికల గురుకుల కాలేజ్ (డోర్నకల్, మహబూబాబాద్), ఎఎంసీ గోడౌన్(నర్సంపేట, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వరకాల, వర్ధన్నపేట), సీఈఆర్ క్లబ్(భూపాలపల్లి), జిల్లా కలెక్టర్ కార్యాలయం (ములుగు), అనుబోస్ ఇనిస్టిట్యూట్ (పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం), శ్రీచైతన్య కాలేజ్(ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి) .

# తుఫాన్ హెచ్చరికతో రైతుల్లో ఆందోళన

>> పట్నం ప్రాంతంలో తీరాన్ని దాటగలదనే ముందస్తు హెచ్చరిక మరీ భయపెడుతోంది. కార్తీకమాసం కావటంతో కె.పి.పాలెం, పేరుపాలెం ప్రాంతాల్లో సముద్ర స్నానాలకు వెళ్లటం గానీ, మత్యకారులు సముద్రంలోకి వెళ్లటం గానీ చేయరాదని అధికారులు హచ్చరిక విడుదల చేసారు. తాడేపల్లిగుడెం, ఏలూరు, నూజివీడు, చాట్రాయి ప్రాంతాల్లో కోతలు మొదలు కాగా నరసాపురం పాత డివిజన్ ఏరియాలోని 12 మండలాల్లో ఇంకా కోతలు ముమ్మరం కాలేదు. ఈ నెల రెండో పక్షం నుండి వేగం కాగలవని రైతులు చెబుతున్నారు. చేలు కోతకు సిద్ధంకావటంతో నీరును బయటకు పంపి ఆరబెట్టే పనిలో రైతులు ఉన్నారు. ఎంతలేదన్నా 10-11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గట్టుకు చేరాల్సివుంది. ఎండలు ఈ ఏడాది ఎక్కువ కావటం పదునులో వర్షాభావం వల్ల సార్వా దిగుబడులు కూడా తగ్గాయి. 30-36 బస్తాల మధ్య సగటు దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ద్వారకాతిరుమల, దెందులూరు, చింతలపూడి, జీలుగుమిల్లి ,నూజివీడు ప్రాంతాల్లో మొక్కజొన్న, అరటి సాగుపై కూడా తుఫాను ప్రభావం ఉండనుంది. పరిస్థితిని గమనించి అధికారులు కాలువ, గోదావరి గట్లుతో పాటు పాత వంతెనలు వద్ద కూడా నిఘా బృందాలను నియమించారు. తుఫాను కారణంగా భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ ఏడాది బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానులలో ఇదే పెద్ద తీవ్రత చూపబోతోందనే హెచ్చరిక మరింత కలవరపెడుతోంది. ఇంతవరకూ పశ్చిమ,ఏలూరు, అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు 2023 లో తుఫాను సమస్య తలెత్తలేదు. వరద కూడా ఒకసారే వచ్చింది. గత సంవత్సరంతో చూస్తే వరదలు, తుఫానులు తక్కువ. ఈ నెల దాటితే తుఫాను లేని సంవత్సరంగా 2023 దాటిపోయేది. కానీ ఈలోగానే మిచాంగ్ తీరాన్ని ముట్టడించబోతోంది. పశ్చిమ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో రైతులను కలుసుకుని పరిస్థితిని సమీక్షించారు. తడిసిన ధాన్యం విషయంలోను చేలు మునకకు గురైతే తీసుకోవలసిన చర్యలపై మాట్లాడారు. పెనుమంట్ర మండలం బట్లమగుటూరు, శ్రీరామపురం, ఆలమూరు గ్రామాల్లో చేలను ఆరబోసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు.రాగల నాలుగైదు రోజులు ఏ విధమైన ప్రభావం లేకపోతే తుఫాను కరుణించినట్లే, అయితే ఆ అదృష్టం డెల్టా, ఏజెన్సీ రైతుకు ఏ మేరకు ఉండనుందో మిచాంగ్ తేల్చాలి. అది ముంచుతుందా.....వరిని మిగులుస్తుందా? అనేది తేలాలి.

# నేడే ఓట్ల లెక్కింపు

>> నాలు పంపించాయి. ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీకి ఛాన్స్ ఉన్న మధ్యప్రదేశ్; రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో ఈసారి శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. రిసార్టు రాజకీయాలు లేవని కర్ణాటక డిప్యూటిసిఎం డికె శివకుమార్ చెపుతున్నప్పటికీ బిజెపిని బిఆర్ఎస్‌ను అంత తక్కువగా అంచనా వేయకపోవడంతో శిబిరాలను నిర్వహిస్తున్నారు.ఇక ఫలితాల పరంగాచూస్తే ఐదోసారి ముఖ్యమంత్రి పదవిని చేపట్టేందుకు మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఎంతో ధీమాతో ఉన్నారు. మొత్తం 236 స్థానాల్లో మెజార్టీమార్కు 116 దాటి తమకు సీట్లు లభిస్తాయని చెపుతున్నారు. అలాగే రాజస్థాన్‌లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఎడ్జ్ ఉన్నప్పటికీ ఈసారి బిజెపి పుంజుకుంటుందన్న వాదనలున్నాయి. రాజస్థాన్ పార్టీలో ఉన్న కుమ్ములాటలు ఒకింత పార్టీ విజయావకాశాలను దెబ్బతీస్తాయని భావిస్తున్నా ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌మాత్రం ఈసారికూడా అధికారం మాదేనన్న ధీమాతో ఉన్నారు.ఇక ఛత్తీస్‌ఘర్‌లో ముఖ్యమంత్రి భూపేష్ బాగెల్ తమ ప్రభుత్వం ఏర్పాటుఖాయం అన్న విశ్వాసంతో ఉన్నారు. పోటాపోటీగా సర్వేలున్నప్పటికీ కొంతమేర కాంగ్రెస్‌కే ఎక్కువ స్థానాలు వచ్చాయి. 48వరకూ బిజెపికి రావచ్చని, 53నుంచి 56వరకూ కాంగ్రెస్ పార్టీకే రాగలవని పార్టీశ్రేణులు అంచనాలు వేస్తున్నారు. ఇక తెలంగాణపరంగాచూస్తే పోటీ ప్రధానంగా బిఆర్ఎస్, కాంగ్రెస్‌లమధ్యనే నడిచిన సంగతి తెలిసిందే. హ్యాట్రిక్‌వైపు బిఆర్ఎస్ చూస్తుంటే ఖచ్చితంగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని కాంగ్రెస్ ఎంతో నమ్మకంతో ఉంది. దీనికి తోడు సర్వేలు కూడా కాంగ్రెస్‌కే అనుకూలంగా రావడంతో పార్టీ అభ్యర్థులు ఎంతో ధీమాతోఉన్నారు. మధ్యప్రదేశ్‌లో 230, ఛత్తీస్‌ఘర్‌లో 90, తెలంగాణలో 119, రాజస్థాన్‌లో 199 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కర్ణాటక ఎన్నికల్లో బిజెపిని ఓడించి పాలన కాంగ్రెస్‌కు పాలన పగ్గాలురావడంతో ఇపుడు దేశవ్యాప్తంగా జరిగిన ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలు, జాతీయ పార్టీలమధ్యనే పోటీ ఎక్కువ ఉంది. మధ్యప్రదేశ్‌తోపాటు రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో కూడా పార్టీ అధికారంలోకి వస్తుందన్న ధీమా బిజెపి వర్గాల్లో ఉంది. రాజస్థాన్‌లోని 199 స్థానాలకు మొత్తం 1800 మంది పోటీచేసారు. ప్రతి ఐదేళ్లకోసారి బిజెపి కాంగ్రెస్ పార్టీలు అధికారాన్ని పంచుకుంటున్నాయి.మూడు దశాబ్దాలుగా ఇదే కొనసాగుతోంది. ఛత్తీస్‌ఘర్‌లో అయితే 90 స్థానాల్లోను 1181 మంది పోటీచేసారు. భూపేష్‌భాగెల్, డిప్యూటి సిఎం టిఎస్ సింగ్‌దేవ్, మాజీ సిఎం రమణ్‌సింగ్‌లు బలబలాలు సమీకరించుకో వడంలో నిమగ్నం అవుతున్నారు. తెలంగాణలో అయితే 2290 మందివరకూ పోటీలో ఉన్నారు. 119 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. బిఆర్ఎస్, బిజెపి, మజ్లిస్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 70 సీట్లతో తామే అధికారంలోకి వస్తామని కేడర్‌కు నేతలు దిశా నిర్దేశంచేస్తున్నట్లు సమాచారం. మొత్తంగాచూస్తే మిజోరమ్ మినహాయించి నాలుగు రాష్ట్రాల్లో అభ్యర్థుల భవిష్యత్తు ఆదివారం మధ్యాహ్నానికి తేలిపోనుంది.

## వారం - వర్జ్యం

తేది : 03-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
షష్ఠి రా.7.27, ఆశ్లేష రా.9.35,
వ.ఉ.9.08-10.55,
దు.సా.4.02-4.47
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** పూర్తి అయిందనుకున్న పనుల విషయంలో మళ్ళీ చర్చలు చేయవలసి రావడం జరుగుతుంది.

**వృషభం :** వ్యాపార వరవ్మైన విషయాల్లో తొందర పాటు వల్ల కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి.

**మిథునం :** శ్రమించిన వాడికీ దొంగకు- ఒకే విధమైన స్థానము, సన్మానము లభించడం మీరు సహించరు.

**కర్కాటకం :** అసమర్థులతో కలిసి అందలం ఎక్కడం కన్నా నడిచి వెళ్ళడమే మేలని భావిస్తారు.

**సింహం :** కాంట్రాక్టులు, భూమి సంబంధిత విషయ వ్యవహారాలు లాభిస్తాయి. వాహన యోగం.

**కన్య :** ఆకస్మిక భారం తప్పక పోవచ్చు. ఋణాలు చేస్తారు. క్రీడా రంగంలో మంచి ఖ్యాతి లభిస్తుంది.

**తుల :** సంతాన పురోగతి సంతోషం కలిగిస్తుంది. కుటుంబ ప్రతిష్ఠ పెరుగుతుంది. వస్తులాభం.

**వృశ్చికం :** రాజకీయంగా మీ వల్ల నష్ట పోయిన వ్యక్తులు మీకు అనవసర సమస్యలు సృష్టిస్తారు.

**ధనుస్సు :** మీ ద్వారా లాభం పొందిన వాళ్ళు మీకు అండగా నిలబడకపోగా. వినోదం చూస్తారు.

**మకరం :** వ్యాపారంలో లాభాలు సంతృప్తి కరంగానే ఉంటాయి. విలువైన ఆస్తులను కొనుగోలుచేస్తారు.

**కుంభం :** భాగస్వాముల అసమర్థత వల్ల అధికారులతో ఇబ్బందులు వస్తాయి. శుభకార్యాలు చేస్తారు.

**మీనం :** కుటుంబంలో బంధువుల్లో ఏకాభిప్రాయం సాధించి కొన్ని సమస్యలు పరిష్కరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:02/12/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 838391
2nd Prize Rs.7000/- 48386
3rd Prize Rs.3500/-
05765 06414 11610 11707 29184
29326 40983 61392 78309 80625
4th Prize Rs.200/-
3197 3250 3519 4202 5095 5186 5274
5621 7199 7405
5th Prize Rs.100/-
3055 3304 6639 7210 7383 7753 8039
8316 8522 9239
6th Prize Rs.50/-
0027 1704 3125 4722 6026 7080 9435
0065 1759 3455 4843 6068 7248 9492
0106 1891 3539 4853 6105 7251 9690
0206 2117 3699 4987 6158 7344 9697
0265 2168 3727 5062 6357 7853 9716
0269 2170 3778 5202 6379 7862 9762
0375 2248 3886 5204 6474 7981 9819
0561 2259 3953 5305 6542 8326 9871
0765 2425 4021 5351 6559 8472 9877
0838 2541 4122 5655 6673 8614 9981
0887 2647 4149 5740 6764 9114
0916 2651 4183 5847 6771 9180
0960 2912 4409 5855 6804 9242
1256 3037 4459 5863 6917 9336
1328 3066 4707 5973 6949 9378

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 741952
2nd Prize Rs.7000/- 50222
3rd Prize Rs.3500/-
11387 23030 45674 49943 54228
56144 64697 67544 87371 97739
4th Prize Rs.200/-
1817 3551 4472 5972 6258 6653 7449
7580 9411 9620
5th Prize Rs.100/-
0421 1201 1665 3334 3369 4574 5738
7474 7701 9057
6th Prize Rs.50/-
0057 0978 2233 4170 5541 6999 8841
0163 1034 2360 4172 5565 7015 8941
0170 1082 2568 4220 5583 7040 8963
0218 1174 2660 4250 5828 7263 9073
0228 1187 2689 4331 5867 7303 9217
0245 1209 3086 4359 5951 7350 9403
0252 1225 3178 4495 6033 7506 9447
0366 1368 3231 4563 6040 8070 9459
0401 1441 3439 4789 6141 8191 9650
0427 1495 3457 4868 6142 8217 9780
0713 1590 3510 4967 6266 8264
0743 1809 3575 5348 6403 8404
0895 2064 3578 5391 6454 8517
0904 2089 3601 5453 6784 8617
0919 2124 3772 5471 6867 8762

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:02/12/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 497546
2nd Prize Rs.7000/- 51043
3rd Prize Rs.3500/-
02803 04505 08293 12634 29355
33722 69379 71819 81707 97774
4th Prize Rs.200/-
1242 1421 1712 3675 4491 4704 5199
8789 9456 9632
5th Prize Rs.100/-
0523 1913 4098 5579 6849 7105 8419
8988 9238 9560
6th Prize Rs.50/-
0143 1657 4060 5931 6609 8026 9292
0176 2208 4069 5966 6636 8072 9390
0219 2373 4275 6016 6793 8165 9536
0250 2481 4289 6047 6895 8201 9589
0585 2721 4345 6203 6912 8205 9703
0736 2763 4412 6250 6936 8391 9782
0960 2880 4449 6265 6942 8546 9826
0977 3193 4656 6355 7147 8726 9885
1178 3516 4779 6357 7220 8830 9890
1191 3546 5109 6392 7248 9038 9901
1267 3552 5369 6420 7296 9092
1271 3581 5534 6434 7342 9127
1300 3727 5731 6513 7654 9202
1413 3884 5748 6567 7748 9208
1426 3917 5789 6575 7779 9282

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 582379
2nd Prize Rs.7000/- 38845
3rd Prize Rs.3500/-
00546 02053 04954 08633 41619
65767 67976 71276 74855 84298
4th Prize Rs.200/-
1220 1642 1769 2589 3217 4530 6712
6769 8101 8776
5th Prize Rs.100/-
0658 2743 3829 5606 6492 6533 6891
8502 8784 9478
6th Prize Rs.50/-
0177 1348 2616 4184 5781 7101 8768
0296 1379 2692 4187 5993 7107 8990
0326 1395 2702 4218 6006 7217 9264
0377 1517 2802 4344 6092 7360 9410
0465 1524 2878 4732 6096 7375 9420
0539 1813 3139 4765 6155 7457 9626
0677 1842 3197 4906 6231 7505 9703
0718 1934 3289 4940 6351 7537 9706
0726 2121 3300 5113 6412 7828 9723
0737 2160 3303 5480 6593 8044 9900
0827 2187 3445 5533 6640 8118
1021 2241 3852 5571 6657 8350
1045 2445 3951 5623 6708 8473
1281 2488 4002 5630 6807 8544
1294 2523 4167 5720 6845 8681

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:02/12/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 364707
2nd Prize Rs.7000/- 71575
3rd Prize Rs.3500/-
05475 08368 16235 22423 30012
63656 77797 84057 85110 85456
4th Prize Rs.200/-
1361 2364 2728 2884 3593 4211 5805
9436 9442 9960
5th Prize Rs.100/-
1354 2961 3844 4160 4968 6322 6784
7098 8703 9445
6th Prize Rs.50/-
0091 1444 3264 4425 6088 7239 9088
0170 1658 3352 4435 6217 7488 9248
0211 1744 3625 4647 6296 7506 9283
0246 1868 3709 4708 6536 7532 9414
0273 1881 3847 4726 6591 7540 9473
0296 2117 3869 5427 6633 7977 9593
0419 2259 3883 5528 6652 7998 9614
0494 2291 3956 5602 6660 8393 9775
0505 2302 3988 5790 6736 8444 9831
0573 2377 4118 5883 6792 8527 9866
0636 2435 4183 5887 6899 8795
0836 2552 4294 5899 6915 8807
0847 2865 4295 5977 7172 8859
1223 2971 4304 6029 7177 8864
1380 2978 4310 6067 7229 9029

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 475623
2nd Prize Rs.7000/- 80132
3rd Prize Rs.3500/-
03112 30092 57317 63269 63379
63606 65864 84226 94457 99952
4th Prize Rs.200/-
0822 0926 3452 3754 4987 7165 7610
7969 8461 9420
5th Prize Rs.100/-
2223 2859 3021 4876 4956 6696 8629
9186 9197 9786
6th Prize Rs.50/-
0082 0998 2511 4461 5908 7553 9268
0137 1040 2681 4519 6073 7696 9358
0216 1104 2762 4561 6239 7832 9414
0246 1502 2868 4675 6254 7878 9424
0276 1520 2891 4783 6416 8125 9507
0302 1709 3040 4805 6423 8144 9535
0351 1715 3161 4823 6806 8145 9590
0369 1807 3332 4842 6817 8231 9772
0419 1825 3365 5060 6837 8460 9976
0564 1891 3664 5078 6948 8643 9989
0767 1949 3755 5282 7051 8689
0783 1978 3842 5324 7237 8714
0814 2318 3965 5375 7275 9079
0940 2338 4139 5798 7406 9132
0979 2431 4424 5808 7513 9241

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:02/12/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 128425
2nd Prize Rs.7000/- 81366
3rd Prize Rs.3500/-
02757 19842 31512 32076 43390
50843 62472 71757 73733 84187
4th Prize Rs.200/-
0050 1328 1786 3170 4217 7542 8048
8524 8527 8701
5th Prize Rs.100/-
0506 2001 2728 3020 4347 5187 5659
6037 7808 9121
6th Prize Rs.50/-
0095 1479 2863 3972 5634 6722 8871
0123 1593 3026 4117 5734 7635 9327
0146 1623 3031 4142 5799 7770 9377
0187 1722 3083 4268 5875 7831 9576
0249 1977 3097 4346 6018 7904 9769
0263 1995 3222 4550 6270 7960 9824
0293 2068 3378 4576 6306 7966 9898
0502 2105 3379 4600 6414 7973 9902
0674 2439 3485 4648 6446 7990 9905
0715 2474 3503 4961 6458 8416 9945
1012 2475 3722 5430 6473 8429
1048 2487 3820 5440 6598 8486
1176 2526 3825 5468 6650 8495
1213 2565 3871 5477 6656 8649
1314 2824 3963 5531 6680 8702

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 929264
2nd Prize Rs.7000/- 03809
3rd Prize Rs.3500/-
06935 18088 36101 36111 52984
61325 80958 87625 94768 98247
4th Prize Rs.200/-
0052 1077 1222 1831 3901 4241 5718
7035 7751 8993
5th Prize Rs.100/-
0839 1504 2908 3217 4764 4878 5365
7689 7939 9455
6th Prize Rs.50/-
0007 1294 2943 4126 5689 7276 9025
0147 1301 3056 4140 5737 7412 9048
0185 1333 3120 4187 5762 7417 9075
0222 1377 3251 4398 5902 7743 9175
0313 1612 3268 4430 6035 7918 9257
0566 1703 3275 4492 6050 8033 9336
0671 1739 3377 4495 6153 8055 9338
0748 1740 3427 4622 6516 8078 9648
0789 2024 3518 4873 6711 8086 9963
0921 2053 3563 4971 6785 8192 9968
0959 2117 3681 5172 6804 8303
0960 2127 3789 5250 6862 8489
0967 2290 4005 5385 6938 8558
1155 2719 4053 5535 6956 8705
1274 2828 4117 5557 6987 8987

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:02/12/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 939514
2nd Prize Rs.7000/- 26168
3rd Prize Rs.3500/-
16678 20409 24940 27119 27523
52520 57797 73984 87349 90031
4th Prize Rs.200/-
0645 0984 3898 4282 4308 4362 4888
8179 8813 9860
5th Prize Rs.100/-
0433 1329 2850 3617 5476 5645 6019
7662 8527 9055
6th Prize Rs.50/-
0203 1248 3086 5113 6413 7506 8863
0279 1526 3182 5410 6443 7578 9029
0445 1537 3232 5444 6463 7625 9163
0507 1655 3311 5522 6510 7646 9279
0680 1662 3794 5646 6634 7701 9291
0744 1741 3833 5669 6878 7769 9347
0745 1770 3899 5697 6917 8078 9693
0783 1841 3987 5763 6996 8210 9890
1013 1952 4028 5796 7013 8345 9902
1052 2465 4254 5807 7077 8386 9961
1085 2600 4274 6131 7103 8545
1086 2608 4309 6144 7200 8557
1109 2710 4741 6160 7238 8603
1114 2819 4918 6164 7400 8702
1135 3054 4970 6363 7418 8827

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 635215
2nd Prize Rs.7000/- 73602
3rd Prize Rs.3500/-
11067 14640 20010 39408 43035
68203 74276 75030 87922 91616
4th Prize Rs.200/-
1611 2547 2584 3705 6396 7113 8539
9349 9678 9799
5th Prize Rs.100/-
1895 3870 4307 5822 6314 7011 8493
9209 9305 9760
6th Prize Rs.50/-
0570 1512 3111 4200 5599 7752 9556
0715 1519 3146 4209 5783 7773 9560
0821 1630 3414 4213 5908 7951 9605
0825 1841 3426 4279 6049 8077 9677
0996 2067 3430 4499 6400 8523 9734
1019 2088 3527 4515 6526 8563 9777
1025 2196 3535 4592 6655 8666 9792
1227 2288 3644 4620 6766 8741 9820
1239 2444 3647 4626 6843 8746 9919
1269 2453 3836 4627 6994 8987 9921
1285 2574 3844 4634 7116 9159
1320 2715 3851 4729 7209 9227
1325 2756 3882 4956 7319 9242
1409 2925 3904 5159 7592 9522
1434 2973 4055 5245 7644 9554

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:02/12/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 276138
2nd Prize Rs.7000/- 54987
3rd Prize Rs.3500/-
19508 21334 32147 43219 54401
65809 76558 87310 98500 98836
4th Prize Rs.200/-
0412 0716 0931 1614 2083 3213 4742
5718 6944 7864
5th Prize Rs.100/-
3786 3830 5874 6021 7015 7416 7799
7902 8747 9135
6th Prize Rs.50/-
0001 1767 2848 4759 5946 8002 9460
0078 1830 2888 4778 6134 8228 9473
0222 1894 2902 4785 6228 8245 9671
0311 1903 3046 5160 6422 8297 9715
0388 1927 3195 5340 6597 8309 9793
0462 1989 3305 5356 6617 8537 9799
0597 2301 3415 5381 6669 8634 9852
0866 2377 3444 5390 6708 8701 9936
0883 2388 3480 5521 6839 8748 9960
1079 2448 3757 5609 6902 8984 9996
1126 2558 4133 5666 6903 9121
1207 2564 4435 5675 7192 9126
1440 2617 4552 5746 7286 9148
1485 2635 4559 5780 7476 9181
1495 2744 4614 5839 7561 9208

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 218210
2nd Prize Rs.7000/- 86118
3rd Prize Rs.3500/-
18666 29746 31378 42125 53605
64226 75378 86747 86989 97523
4th Prize Rs.200/-
0638 1351 2116 2248 2480 3947 7469
8072 9262 9738
5th Prize Rs.100/-
0366 0765 0866 0890 3463 6249 7209
7255 7589 8977
6th Prize Rs.50/-
0025 2088 3699 5504 6634 8298 9251
0093 2136 3729 5584 6735 8341 9293
0134 2225 4050 5721 6849 8353 9353
0432 2304 4276 5785 6876 8529 9368
0614 2398 4381 5861 6914 8545 9514
0692 2407 4387 5862 6981 8591 9769
0700 2639 4622 5942 7109 8654 9774
0762 3039 4786 6063 7193 8803 9925
0974 3081 4829 6135 7262 8890 9936
1346 3116 4918 6179 7283 8893 9984
1558 3118 4919 6267 7716 8929
1588 3294 5433 6284 7759 8969
1671 3606 5442 6340 7987 9178
1771 3683 5453 6452 7990 9219
1836 3697 5489 6494 8059 9240

# అధికారాలల కోసం ఐక్యంగా పోరాడదాం

**జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షురాలు హెలీనా పిలుపు**

**అంబాజీపేటలో నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘ సమావేశం**

**11న కాకినాడలో జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న చంద్రబాబు నాయుడు**



అంబాజీపేటలో జరిగిన నియోజకవర్గ సర్పంచ్‌ల సమావేశంలో మాట్లాడుతున్న హెలీనా

**అంబాజీపేట,డిసెంబరు 2,ప్రభాతవార్త:** గ్రామ స్వరాజ్యం కోసం గ్రామ పంచాయతీలకు సంక్రమించిన విధులు,నిధులు,అధికారాల కోసం సర్పంచ్‌లు ఐక్యంగా పోరాడదామని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షురాలు చెల్లుబోయిన హెలీనా పిలుపునిచ్చారు.అంబాజీపేట కోప్రా మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో పి.గన్నవరం నియోజకవర్గ సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు అడబాల రామ సత్యనారాయణమూర్తి (తాతకాపు) అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సర్పంచ్‌ల సమావేశం శనివారం జరిగింది.ఈ సందర్భంగా హెలీనా మాట్లాడుతూ రాష్ట్రంలో 2019లో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం గ్రామ సచివాలయ,వలంటరీ వ్యవస్థలతో పాటు గృహ సారథులు,సచివాలయ కనీర్వనర్లను ప్రవేశపెట్టి సర్పంచ్‌ల హక్కులు, అధికారాలు, విధులు, బాధ్యతను దారిమళ్ళించి పంచాయతీ పాలనకు సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేసి పంచాయి తీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. 14,15వ ఆర్థికసంఘం నిధులు రూ. 8,660 కోట్లను వైసీపీ ప్రభుత్వం దొడ్డిదారిన దోసేసి సొంత పథకాలకు, అవసరాలకు వాడుకుంటుందన్నారు. దీనివలన గ్రామాల్లో త్రాగునీరు,పారిశుధ్యం,వీధి దీపాలు,రహదారుల సౌకర్యాలు కల్పించలేక సర్పంచ్‌లు గ్రామాల్లో తిరగలేకపోతున్నారన్నారు. ఆర్థికసంఘం నిధులను గ్రామ పంచాయితీలకు ఇవ్వకుండా, చెక్కు లమీద సర్పంచ్‌ల సంతకాలు లేకుండా పంచాయి తీల సి.ఎఫ్.ఎం.ఎస్ అక్కౌంట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దోచేయడం అన్యాయమన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉంటింటికీ త్రాగునీటి కుళాయి పథకం (జలజీవన్ మిషన్)ప నులకు రాష్ట్ర ప్రభుత్వం తనవాటా నిధులను కేటాయించి పనులను అన్ని గ్రామాల్లో ప్రారంభించాలని డిమాండ్ చేసారు. ఎమ్మెల్యేలద్వారా గ్రామ సచివాలయాల ప్రాంతాల అభివృద్ధికి కేటాయిస్తున్న రూ.20 లక్షల నిధులను గ్రామపంచాయితీలకే ఇచ్చి పంచాయితీల తీర్మానంమేరకు పనులుచేపట్టాలని కోరారు.

**11న కాకినాడలో జరిగే సమావేశానికి తరలిరావాలి :** ఈ నల 11న కాకినాడలో జరిగే ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల సర్పంచ్‌ల సంఘ సమావేవానికి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలోని ఆరు జిల్లానుండి అధిక సంఖ్యలో సర్పంచ్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వార్డు మెంబర్లు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా పాల్గొనాలని హెలీనా పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.గ్రామ సర్పంచ్‌ల న్యాయబద్ధమైన 16 డిమాండ్‌లను టీడీపీ మ్యానిఫెస్టోలో పెట్టాలని కోరుదామన్నారు. సర్పంచ్‌ల డిమాండ్‌లను మ్యానిఫెస్టోలో పెట్టిన పార్టీకే సంఘీబావం తెలుపుదామన్నారు.ఈ నల 11న సమావేశం జరిగిన తర్వాత జనసేనాని పవన్‌కల్యాణ్‌తో మరోసారి సమావేశమవుదామని హెలీనా తెలిపారు.నియోజకవర్గ సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు అడబాల రామ సత్యనారాయణమూర్తి ( తాతకాపు) మాట్లాడుతూ నియోజకవర్గంలోని 61 గ్రామ పంచాయితీలు నిధులలేమితో జీతాలు చల్లించలేకపోతున్నామని,పారిశుధ్య పనులు, రహదారుల నిర్మాణాలు చేపట్టలేకపోతున్నామన్నారు.ఎన్నో హామీలతో పంచాయితీ పాలనా పగ్గాలు చేపట్టి గ్రామ ప్రజలకు ముఖాలు చూపించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు.రాష్ట్రప్రభుత్వంపై గ్రామ సర్పంచ్‌లు ఐక్యంగా మన హక్కులను సాధించేంతవరకు పోరాడదామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు బొండాడ నాగమణి, ట్రెజరర్ మేడిద దుర్గాప్రసాద్,సలాది బుచ్చిరాజు, మాజీ ఎంపీపీ దాసరి వీర వెంకట సత్యనారాయణ,మాజీ జెడ్పీటీసీలు అరిగెల బలరామ మూర్తి, బొంతు పెదబాబు,నాయకులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు, దొమ్మేటి సాయి కృష్ణ,వివిధగ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

**రాజ్‌భవన్‌లో అసోం రాష్ట్ర అవతరణ దినోత్సవాలు**

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ సర్వ సమగ్రత,భద్రత భారతీయ పౌరులందరి లక్ష్యమని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉద్బోదించారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈశన్య భారతంలో అందమైన ప్రకృతి సోయగాలతో, సంప్రదాయక ఆచారాలతో అస్సామ్ శోభిల్లుతుందన్నారు. ఒకే భారతం,స్వచ్ఛా భారతం కార్యక్రమంలో భాగంగా ఏపీ రాజభవన్‌లోని దర్బారు హాలులో అసోం రాష్ట్ర అవతరణ దినోత్స వాలు జరిగాయి.ఈ సందర్భంగా ఆ మన రాష్ట్రానికి చెందిన అస్సామీలు వారి రాష్ట్ర ఆచారాలను,విశేషాలతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనలను,విశిష్టతలను వివరించే కార్యక్రమాలను నిర్వహించారు.వీటన్నింటిని అస్సామీలు గవర్నర్ సమక్షంలో ప్రదర్శించారు.వారి కళా విశిష్టతకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మంత్రముగ్ధుల య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే టీ సాగుకు ప్రసిద్ధి చెందిన అస్సామ ఆధ్యాత్మిక శోభిల్లితుందన్నారు.అక్కడి పర్వత శ్రేణులు,కామక్యై దేవాలయం ఆధ్యాత్మికంగా ప్రసిద్ధమన్నారు.మన అందరికి ఒకే భారతం,ఒకే జాతి అన్నారు.రాజ్యాంగం నిర్దేశించిన హక్కులను అనుసరించి మనమంతా ఐక్యంగా ఉండాలన్నారు.ఈ దేశం సంఘటితంగా ఉండేందుకు శక్తివంతంగా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశమంతా ఒక్కటే,జాతులన్ని ఒక్కటే అనే నినాదంతో ఎక్‌భారత్,శ్రేష్ట భారత్ కార్యక్రమం ద్వారా ప్రతి రాష్ట్ర అవతరణోత్స వాలను అన్ని రాష్ట్రాల్లోను నిర్వహిస్తుందన్నారు. ఇది మనం ఎక్కడి వెళ్ళినా మనమంతా ఒక్కటనే భావన కలిగిస్తోందన్నారు.వేర్వేరు రాష్ట్రాల జీవన విధానాలు భిన్నంగా ఉన్నా,అందరి భావాల నడుమ సారుపత్య ఉంటుందన్నారు.మనం అందరు భారతీయులమనే భావన మనకు ఎంతో స్ఫూర్తిదాయక భావనన్నారు.ఈ కార్యక్రమాలకు అనుసరణగా అసోం గవర్నర్ గులాబ్ చంద్ కటారియా వీడియో ద్వారా తమ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలను తెలిపారు.

విఐటి విశ్వవి ద్యాలయం అధ్యాపకులు డాక్టర్ తన్మయ్‌దాస్, విజ్ఞాన్ విశ్వవిద్యాలయం అధ్యాపకులు అనిష్ సర్కార్, వైఎస్సా ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం అధ్యాపకులు ఈ సందర్భంగా ప్రసంగించారు. సిమ్స్ కాలేజీ అధికారులు, సిబ్బంది, రాకేష్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో సంప్రదాయక కళా ప్రదర్శనలు చేసారు.



ఏపీ రాజభవన్‌లో అసోం సాంస్కృతిక ప్రదర్శనలను తిలకిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

# యాబై లక్షల విలువైన గంజాయి పట్టివేత



**శృంగవరపుకోట (విజయనగరం జిల్లా) డిసెంబర్ 2 ప్రభాతవార్త :** భారీ ఎత్తున అక్రమ గంజాయి రవాణా చేస్తుండగా విజయనగరం జిల్లా సెబ్ పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి సెబ్ జిల్లా అడిషనల్ ఎస్పీ ఎస్.వెంకటరావు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు ప్రాంతం నుంచి విజయనగరం జిల్లా ఎస్.కోట వైపు ఓ బొలేరో వాహనంలో అక్రమ గంజాయి తరలిస్తున్నారని కమిషనర్ ఎం.రవి ప్రకాష్, డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, ఎస్పీ మహేశ్వరరాజుకు అందింది.ఈ మేరకు ఆ యా ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం రాత్రి బొడ్డవర ప్రాంతంలో బొలొరో వాహనాన్ని పట్టుకునేందుకు జిల్లా టీడీఎఫ్, ఎస్‌కోట ఎస్ఈబీ సిబ్బందితో పహారా నిర్వహించామని అడిషనల్ ఎస్పీ వెంకటరావు తెలిపారు. అరుకు నుంచి వస్తున్న బొలొరో వాహనాన్ని తనిఖీ నిమిత్తం బొడ్డవరలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టు పోలీసు సిబ్బంది ఆపినప్పటికీ బొలేరో వాహనం డ్రైవర్ ఆపలేదన్నారు. పైగా వాహనాన్ని తాటిపూడి -విజయనగరం వెళ్ళేరహ దారిలోకి మళ్ళించాడని తెలిపారు. తాము ఆ బొలొరో వాహనాన్ని పట్టుకోవడం కోసం పహారా నిర్వహిస్తున్న సిబ్బందితో వెళుతుండగా అతివేగంతో ముందు వెళుతున్న బొలొరో వాహనం అదుపు తప్పి నవోదయ స్కూల్ వద్ద బోల్తా పడిందని తెలిపారు. అక్కడ వాహనాన్ని తనిఖీ చేసి బొలొరో వాహనంలో ఉన్న 434 కేజిల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అలాగే గంజాయిని తరలిస్తున్న బొలొరో డ్రైవర్ కొర్రా రమేష్‌ను అరెస్టు చేశామని తెలిపారు. అయితే అక్రమంగా తరలిస్తున్న గంజాయిని వేపాడ మండలం బొద్దాం తీసుకెళుతున్నట్లు విచారణంలో తేలిందన్నారు. కాగా ఈ గంజాయి అక్రమ రవాణా మూలాలను గుర్తించేందుకు టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అలాగే అక్రమ గంజాయి పట్టుకోవడంతో జిల్లా ఎస్పీ దీపికా పాటిల్ ఆదేశాలతో ఎస్.కోట పోలీసు అధికారులు సహాయ సహకారాలు అందించారని ఆయన తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 50 లక్షల పైగా ఉంటుందని అంచనా వేస్తున్నామని పేర్కొ న్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఎస్ఈబి సూప రింటెండెంట్ శైలజారాణి, ఎస్.కోట ఎస్ఈబీ సి.ఐ ఎస్.దర్మరావు, డీటిఎఫ్ సి.ఐ రాజేశ్వరి, ఎస్.ఐ ఎస్.రమ్యశ్రీ, ఎస్ఈబి, డీటిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న రిటైర్ట్ ఐఎఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం

# పెన్షనర్ల హక్కుల కోసం కొత్త రాజకీయ పార్టీ

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పెన్షనర్ల హక్కుల సాధన కీలక లక్ష్యంగా ఒక కొత్త రాజకీయ పార్టీ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల పార్టీ పేరిట ఈ పార్టీని ప్రభుత్వ పెన్షనర్లు ఏర్పాటు చేసారు.పదవి విరమణ తరువాత విశ్రాంతి తీసుకోవాల్సిన స్తితిలో తామున్నామని,ఐనా తప్పని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావాల్సి వస్తోందని ఈ పార్టీ గురించి మీడియా వివరిస్తూ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేసారు.రాజ్యాంగం అమలు చేసే వ్యక్తులు సరైన వారైతే అందరి హక్కులకు రక్షణ ఉంటుందన్నారు. వ్యవస్థలు సక్రమంగా నడిచినప్పుడు వ్యక్తుల స్వాతంత్ర్యం కాపాడబడు తుందన్నారు. పెన్షనర్ల హక్కులను ప్రస్తుత ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల,పెన్షనర్ల సంక్షేమాన్ని విస్మరిస్తుందన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామని వాగ్దానం చేసి విస్మరించిందన్నారు. సకాలంలో పెన్షన్లు అందకవ విశ్రాంత ఉద్యో గులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ పార్టీ రాబోయే ఎన్నికల్లో నగర,పట్టణ ప్రాంతాల్లో పోటీలో అభ్యర్థులను పోటీ పెడుతుందన్నారు. పెన్షనర్ల హక్కుల కోసం,యువత భవిష్యత్తు కోసం తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

# గ్రామ దేవతల అనుగ్రహంతోనే సకల సౌభాగ్యాలు

**నేటి అర్ధరాత్రి గంగమ్మ జాతర చాటింపు**

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 2 ప్రభాతవార్త:** గ్రామ దేవతల అనుగ్రహంతోనే సకల సౌభాగ్యాలు వర్తిస్తాయని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.గత ఏడాది నగరి వీధిలో జాతర చాటింపు నూతన శిలా ప్రతిష్ట కార్యక్రమం నిర్వాహకులు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అంజూరు తారక శ్రీనివాసులు విచ్చేసారు.పురాతన కాలం నుంచి జాతర సందర్భంగా చాటింపు శిలారాయి నగరి వీధిలో ఉంది. అయితే ఇటీవల కాలంలో రోడ్డు నూతనంగా నిర్మించటంతో శిలారాయి దిగువకు మూసుకుపోయింది. దాంతో జాతర కమిటి నిర్వాహకులు జాతర చాటింపుకు శిలారాయి రోడ్డులో మూసుకుపోవటంతో దానిని బాగు చేయటానికి నిర్ణయించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు నియమించబడిన తరువాత జరుగుతున్న మొదటి ఏడుగంగమ్మల జాతర నిర్వహణలో కీలకమైన చాటింపు రాయిని బాగా ఎత్తు పెంచారు.

**శాస్త్రోక్తంగా జాతర చాటింపు:** శ్రీకాళహస్తీశ్వరాల య ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల సూచనలతో నగరివీధిలోని జాతర చాటింపు రాయి ఎత్తు పెంచుటకు తీర్మానిం చారు. ఈ కార్యక్రమాలను శాస్త్రోకతంగా స్థానిక సంప్రదాయ బద్దంగా పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అర్చకులు స్థానిక రజక పూజా రులు శిలారాయి వద్ద హోమ పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా చైర్మెన్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఏడు గంగమ్మల .జాతరనుశ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మాత్రమే నిర్వహించటం ప్రత్యేకత అన్నారు.పురాతన కాలం నుంచిఇక్కడ జాతరను నిర్వహించుటకు నాడు పరిపాలించిన రాజుల కాలం నుంచివస్తుందన్నారు.పునఃప్రతిష్ట నిర్వహించటం తన అదృష్టమన్నారు.గ్రామ దేవతలను పూజించి వారిని సంతృప్తి పరిస్తే వారి దివ్య అనుగ్రహంతో గ్రామాలు ప్రజలు సుభిక్షంగా ఉంటారని వివరించారు. ఏడుగంగమ్మల జాతరలో ముఖ్యంగా పెండ్లిమండపం వద్ద పొన్నాలమ్మ, బేరివారి మండపం వద్ద ముత్యాలమ్మ, జయరామరావువీధిలో కావమ్మ, సన్నిధివీధి అంకాళమ్మ, బ్రాహ్మణవీధిలో నల్లగంగమ్మ, కొత్తపేటలో భువనేశ్వరిదేవి, గాంధీవీధిలో అంకాళమ్మలు కొలువు తీరనున్నారు. నేడు అర్ధరాత్రి జాతర చాటింపు, 5వతేదీన ఏడుగంగమ్మలకు సారె సమర్పణ కార్యక్రమాలు ఉంటాయి.ఉత్సవ నిర్వాహకకమిటీలు వివిధ రూపాల్లో అమ్మవార్లను సర్వాంగ సుందరంగా పోటీలు పడి ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు.





# శివయ్య దర్శనానికి విచ్చేసిన రష్యా భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** కార్తీక మాసం సందర్బంగా స్థానికులతోపాటు వివిధ ప్రాంతాల నుంచే కాకుండా రష్యాదేశం నుంచి విచ్చేసిన సుమారు 120 భక్తులు శివయ్య దర్శనానికి శనివారం విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వాహాధికారి కెయస్.రామారావు, ఆలయ చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను దర్శించుకోవడంతో పాటు వారికి ఆలయంలో శిల్పకళ, ఆలయంలో వెలసిన వివిధ స్వామిఅమ్మవార్ల గురించి ఆలయ సిబ్బందితో వారు తెలుసుకున్నారు. ఆలయంలో జరిగే మహిమాన్విత రాహుకేతుపూజలు గురించి వివరించారు.

దీంతో ఆలయం శిల్పకళను చూసి రష్యాభక్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం వీరికి ఆలయంలోని దక్షిణామూర్తి సన్నిధి వద్ద తీర్థప్రసాదాలు అందించారు. అంతేకాకుండా ఆలయం వెలుపల ఉన్న ఊంజల్ సేవ మండపం వద్ద జరిగే సేవలను, కార్తీకమాసంలో వెలిగించే కార్తీక దీప ప్రాశస్త్యంను ఇఒ రామరావు రష్యాదేశస్తులకు వివరించారు.

# తిరుమల సమాచారం



## నేడు టిటిడి కార్తీక వనభోజనం

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో పచ్చని ఉసిరిచెట్ల నీడన ప్రతి ఏటా నిర్వహించే కార్తీకవనభోజనం కార్యక్రమం నేడు (ఆదివారం)తిరుమలలోని వైభవోత్సవ మండపంలో చేపట్టనున్నారు. ఇప్పటికే వాతావరణంలో మార్పువచ్చి బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తుఫాన్ హెచ్చరికలతో కార్తీక వనభోజనంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు వైభవోత్సవమండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు ఉత్సవర్లకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారు ఆలయానికి చేరుకుంటారు.

ఈసందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

## 11న విశాఖలో కార్తీకదీపోత్సవం

**పటిష్ట ఏర్పాట్లపై జెఇఒ సదాభార్గవి సమీక్ష**



**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో ఎంతో వైభవంగా నిర్వహించే కార్తీకదీపోత్సవాన్ని 11వతేదీ సోమవారం విశాఖపట్నంలో ఏర్పాటుచేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇందుకోసం విశాఖపట్నంలో వేదికను ఖరారుచేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. దాతల సహకారంతో కార్తీకదీపోత్సవాన్ని నిర్వహించేందుకు వేగవంతం చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ముందుగా వెళ్ళి వేదిక, క్యూలైన్లను తదితర పనులు పూర్తిచేయాలన్నారు. విశాఖలో కార్తీకదీపోత్సవం నిర్వహణ, ఏర్పాట్లు,సౌకర్యాలపై శనివారం సాయంత్రం పద్మావతి విశ్రాంతి గృహంలో ఎస్వీవేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ధర్మగిరి వేదపాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ అవధాని, డిపిపి కార్యదర్శి సోమయాజులు, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో జెఇఒ సదాభార్గవి నేరుగా సమీక్షించగా దాతలు రాజేశ్, హిమాంశుప్రసాద్, కృష్ణప్రసాద్‌తో ఆమె చర్చించారు. కార్తీక దీపోత్సవంలో భాగంగా ఎస్వీ సంగీతనృత్య కళాశాల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్ర మాలు ఆకట్టుకునేలా ఉండాలని, రికార్డింగ్ పనులకోసం ఎస్వీరికార్డింగ్‌ప్రాజెక్టు సహకారం తీసుకోవాలన్నారు. స్థానిక పోలీసుల సహకారం తీసుకుని భద్రత ఏర్పాట్లు చేపట్టాటలని విజి లెన్స్ అధికారులను ఆదేశించారు. తగినంత మంది శ్రీవారిసేవకులను ఆహ్వానించాలని, మీడియాతో సమన్వయం చేసుకోవాలని పిఆర్ఒ డాక్టర్ రవికి సూచించారు.




## భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా అభివృద్ధిచెందాలి: బిజెపి ఎంపి లక్ష్మణ్

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే భారతదేశం అన్నివిధాలా అగ్రగామిగా అభివృద్ధిచెందే దిశగా అడుగు లేయాలని ఆకాంక్షిస్తూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందుకోవడం జరిగిందని బిజెపి ఎంపి కె.లక్ష్మణ్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి,పట్టుదల చారిత్రక రామమందిరం నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవ దిశగా అడుగులేస్తూ, స్వామివారి విగ్రహస్థాపన విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ధర్మోరక్షతిరక్షిత: ధర్మాన్ని కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా వున్న ప్రజల్లో భక్తిభావం పెరిగిందన్నారు. టిటిడి పురాతన ప్రాచీన కట్టడాలు, దేవాలయాలు, పురాతన సంపను పరిరక్షించాలని, భవిష్యత్ తరాలకు ఇదీ చెరగని గుర్తులని లక్ష్మణ్ అన్నారు. తిరుమలలో పురాతనమైన పార్వేటమండపం కూలదోసి పున:నిర్మాణం చేయడం చూస్తుంటే ప్రాచీన కట్టడాలను టిటిడి కనుమరుగుచేసేలా ఉందన్నారు. అలాగే ఆలయ సంపద, పురాతన సంపదను పరిరక్షించే దిశగా టిటిడి పాలకమండలి చర్యలు తీసుకోవాలన్నారు. పార్వేటమండపం సందర్శించానని, అక్కడ పురాతన కళాఖండాలను పక్కనపడేశారని ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కొన్ని వందల సంవత్సరాల నాటి పురాతన కట్టడాలను టిటిడి పరిరక్షించి భావితరాలకు గుర్తుగా ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం ఉదయం ఎంపి లక్ష్మణ్ తిరుమలకు చేరుకుని పార్టీ నాయకులు, అనుచరులు భానుప్రకాష్‌రెడ్డి, వరప్రసాద్ తదితరులతో కలసి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోపలకు వెళ్ళారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం పార్వేటమండపం సందర్శించారు.

## పాంచరాత్ర ఆగమంలో ధర్మమార్గం మోక్షప్రసాదం

**పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు**



**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** పాంచరాత్ర ఆగమంలో సూచించిన ధర్మమార్గం మోక్షాన్ని ప్రసాదిస్తుందని టిటిడి పాంచరాత్ర ఆగమ సలహాదారుడు కాందూరు శ్రీనివాసాచార్యులు తెలియజేశారు. పాంచరాత్ర ఆగమం 108 సంహితల్లో నిక్షిప్తమై ఉందని, ఇందులో నాట్యం, వైద్యం, సంగీతం, జ్యోతిష్యం, శిల్పశాస్త్రాలు ఇమిడి ఉన్నాయని తెలిపారు. వామనాచార్యులు,భగవద్ రామానుజాచార్యులు, వేదాంత దేశికర్ పాంచరాత్ర ఆగమాన్ని రక్షించారని వివరించారు. టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ,భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ సంరక్షణ సభ సంయుక్త ఆధ్వర్యంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆస్థానమండపంలో అఖిలభారత భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ విద్వత్ సమ్మేళనం శనివారం రెండవరోజు కొనసాగింది. అనంతరం తిరుచానూరుకు చెందిన ప్రతాపస్వామి, ఆర్యస్వామి, తిరుపతికి చెందిన లక్ష్మీనరసింహన్‌స్వామి, మైసూరుకు చెందిన గోపాలన్‌స్వామి పాంచరాత్ర ఆగమంలోని అంశాలపై ప్రసగించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి రాజగోపాల్‌రావు, డిపిపి ప్రత్యేక అధికారి ఆనం దతీర్థా చార్యు లు, సయన్వయకర్త పరకాలన్ స్వామి, శ్రీరంగం పాంచరాత్ర ఆగమసంరక్షణ సభ నిర్వాహకుడు రామభట్టర్, కార్యదర్శి జయపాల్, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం పాల్గొన్నారు.

## మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు: తెలంగాణ విఫ్ సుంకరిరాజు

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలో ప్రజలు అభివృద్ధికి స్పష్టమైన తీర్పునివ్వనున్నారని, మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకానుందని తెలంగాణా ప్రభుత్వ విఫ్ సుంకరి రాజు విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పార్టీ అనుచరులతో కలసి తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోపలకు వెళ్ళారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కృష్ణా ట్రిబ్యునల్ -1 బచావత్ ట్రిబ్యునల్ 811టిఎంసిలను కేటాయించింది. ఈ నీటిని ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసింది. తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు అంతర్రాష్ట్ర నదీ వివాదాలచట్టం –1956 లోని సెక్షన్ 5(1)12ల కింద జస్టిస్ బ్రిజేష్ కుమార్ నేతృత్వంలోని కృష్ణా ట్రిబ్యునల్ -2 మరిన్ని విధివిధానాలను జారీచేస్తూ ఈ సంవత్సరం అక్టోబర్ 9న ఉత్తర్వులు జారీ చేసింది. పోలవరం ప్రాజెక్టు ద్వారా 80 టిఎంసిలు గోదావరి జలాలు కృష్ణా డెల్టాకు తరలిస్తే దానికి ప్రతిగా నాగార్జున సాగర్ ఎగువ ఉన్న రాష్ట్రాలు 80 టిఎంసిలు కృష్ణాజలాలువాడు కోవడానికి వెసులుబాటు కల్పించింది. ప్రస్తుతం ఈ నీటిని కూడా రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయాలని కేంద్రం తాజాగా విధివిధానాల్లో స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే 80టిఎంసిల్లో ఏ రాష్ట్రం వాడుకొని 45 టిఎంసిలను కృష్ణా ట్రిబ్యునల్ -2 కొత్తగా రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయనున్నది. దీనితో మొత్తంగా 856 టిఎంసిలు కృష్ణాజలాలు ఉభయ రాష్ట్రాల మధ్య పంపిణీ కానున్నాయి. రెండు రాష్ట్రాలకు నీటి పంపకాలపై తుది నివేదిక సమర్పించడానికి గతంలో కృష్ణాట్రిబ్యునల్ -2కు ఉన్న గడువు 2024 మార్చి 31 వరకు కేంద్రం పొడిగించింది. ఇప్పుడు అదనపు విధివిధానాలను కూడా ప్రకటించినా గడువు పొడగింపు ఏదీ వెల్లడించలేదు. తెలంగాణ రాష్ట్ర విజ్ఞప్తి మేరకు ఏపి తెలంగాణ రాష్ట్రాల్లో నిర్మాణం పూర్తైన ప్రాజెక్టులతో పాటు నిర్మాణంలో ఉన్న ప్రతి ప్రతిపాదన దశలో వున్న ప్రాజెక్టులకు సైతం కృష్ణాజలాలు పంపిణీ చేయాలని కృష్ణాట్రిబ్యునల్ -2 కు కేంద్రం ఆదేశించింది. పాలమూరు రంగారెడ్డి, డిండి,ఎస్ఎల్‌బిసి వంటి వాటికి కూడా నీటి కేటాయింపులు జరిపే అవకాశం వుంది. ఇది ఆంధ్రప్రదేశ్‌కు కంటగింపుగా మారింది.

# జ్వలించే జలాల్లో జడలు విప్పుతున్న పగలు

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

"నీటి నిప్పుగా మారితే వెలుగే చీకటి రువ్వితే పొగలో సెగలో మమతల పూవ్వులు కాలిపోయేనా " వడ్డేపల్లి కృష్ణ పెద్దరికం సినిమాలో రాసిన పాట వ్యక్తీకరించినట్లు తెలుగు తల్లి వేదనకు గురవుతున్న తరుణమిది. నాగార్జునసాగర్ డ్యామ్ కట్ట ఇప్పుడు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య వాఘా బార్డర్‌గా మారింది. అక్కడ ఇరు రాష్ట్రాల పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. ఇరు రాష్ట్రాల పంతాలకు పోయి దురుసుగా వ్యవహరిస్తుండటంతో సామాన్యులకు ప్రాణాంతకంగా మారుతున్నది. 2023 ఫిబ్రవరి9 విద్యుత్ తయారీ కేంద్రం నుంచి ఆకస్మికంగా ఏ హెచ్చరిక లేకుండా నీటిని విడుదల చేయడంతో కృష్ణానది తీరంలో ఇసుకయ వేదు కలో వున్న నాగరాజు చంద్రకాంత్,వాసన్నలి మృత్యువాత పడ్డారు. ఓవైపు గోదావరి కావేరి నదుల అనుసంధానం కోసం ఇచ్చంపల్లి వద్ద బ్యారేజి నిర్మించి 149.93 టిఎంసిల నీటిని కావేరీ బేసిన్‌కు తరలించాలని జాతీయ జల అభివృద్ధి సంస్థ నదుల అనుసంధాన టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిర శ్రీరాం కసరత్తు వేగంగా జరుగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వంగా నీటి కోసం తలపడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం నిర్వహించాలి. 2014లో శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ కేంద్రం తమ భూభాగంలో వుందనే సాకుతో తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. అంతేకాదు అదే సాకు తీసుకొని తెలంగాణ ప్రభుత్వం పులిచింతల విద్యుత్ కేంద్రాన్ని సైతం తన ఆధీనంలో తీసుకొంది. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలంగాణ భూభాగంలో వుండటంతో ఆయన సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా ఆ ప్రభుత్వానికి యాజమాన్య హక్కు పుంటుందని మిన్నకుండి పోయారు. కానీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ వచ్చిన నాటినుంచి రాయలసీమ నీటి హక్కులు కోల్పోతుందని పేచీ పెట్టడం ప్రారంభించారు. దీనికి తోడు నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు అడుగంటడంతో తాగునీటి అవసరాలు కోసం ఒత్తిడిపెరుగుతోన్నది. కృష్ణాజలాల పునసరిశీలన అనడంతో ఏపికి తీవ్ర మంటపుట్టింది. కృష్ణానది జలాల పంపిణీ పునఃసరిశీలిస్తామని కేంద్రం ప్రకటనచేసినాటి నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం తెలుపుతోన్నది.తెలంగాణ ప్రభుత్వం కేంద్రప్రభుత్వ నిర్ణయం స్వాగతించింది.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం నుంచి అక్రమంగా తెలంగాణ నీటిని తరలించుకునే అవకాశం వుందని ఏపి ప్రభుత్వం గట్టిగా వాదిస్తున్నది. కృష్ణానది యాజమాన్య బోర్డుకు తెలంగాణ గత మూడు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ తనకు కేటా



యించిన నీటి పరిమాణం కంటే ఎక్కువ మొత్తం వాడుతోన్నదని ఈ యేడు తెలంగాణ అవసరాలకు నాగార్జున సాగర్ నుంచి అంతే మొత్తం నీటిని తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో వివాదం చెలరేగింది. గుంటూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాలో తాగునీటి అవసరాల కోసం నీటి విడుదల చేయాలనే ఏపి ప్రభుత్వం విజ్ఞప్తిని తెలంగాణ సర్కార్ పట్టించుకోలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగేళ్లుగా కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తున్నది. గుంటూరు పల్నాడు బాపట్ల ప్రకాశంజిల్లాలో చెరువులు నవంబర్ రెండోవారం వరకు పూర్తిగా ఎండిపోయాయి. భూగర్భజలాలు కూడా అడుగంటి ప్రజలు మంచినీటి కోసం అల్లాడుతున్నారు. దీనితో జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం తెల్లవారు జామున సిఐ మురళీనాథ్‌రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు జలవనరులశాఖ అధికారులు నాగార్జున సాగర్‌కు చేరుకొని రాష్ట్రభూభాగంలో వున్న నాగార్జునసాగర్ స్పిల్‌వే 13 క్రస్టర్ గేట్లతో సహా కుడికాలువ హెడ్ రెగ్యులేటర్‌ను సాగర్ సగభాగం తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తెలంగాణ పోలీసులు మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి అక్కడికి చేరుకొని ముళ్లకంచెలు తొలగించాలని ఆంధ్రప్రదేశ్ పోలీసులను నీటి పారుదల శాఖ అధికారులను కోరారు వారు ససేమిరా అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖ అధికారులు కుడికాలువ ద్వారా2,300క్యూసెక్కుల నీటిని దౌర్జన్యంగా విడుదలచేశారు. మరోవైపు నాగార్జున సాగర్ వద్ద ఇరు రాష్ట్రపోలీ సులు పెద్ద ఎత్తున మోహరించడం బారికేడ్లు ఏర్పాటుతో ఉద్రిక్తత నెలకొంది. కృష్ణానదిపైఉన్న శ్రీశైలం,పులిచింతల, నాగార్జునసాగర్ జలాశయాలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మధ్యగొడవలకు మూల కారణంగా మారింది. తెలంగాణ సర్కార్ అక్రమంగా నిర్మించే ప్రాజెక్టులను నిలిపివేయాలని జగన్ సర్కార్ కేంద్రప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తుండటంతో వివాదం మొదలైంది. ఆంధ్రప్రదేశ్ కూడా తెలంగాణ ప్రభుత్వంవలే శ్రీశైలంనుంచి 800అడుగుల స్థాయిలో నుంచి నీటిని పోతిరెడ్డి పాడు హెడ్‌రెగ్యులేటర్ లోకి రోజుకు 3టిఎం సిలను ఎత్తిపోసేలా రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టడం తెలంగాణ సర్కార్ అభ్యంతరం చెబుతోన్నది. శ్రీశైలం ఎడమగట్టుపైవున్న విద్యుత్ కేంద్రాలను తెలంగాణ స్వాధీనం చేసుకొని నిరంతరం జెన్‌కో ద్వారా విద్యుత్ తయారీకి పాల్పడుతుంది.అయితే ఆంధ్రప్రదేశ్ మాత్రం సాగర్‌స్పిల్‌వే 13 గేట్లతోపాటు కుడికాలువ హెడ్‌రెగ్యులేటర్‌ను రాష్ట్రానికి అప్పగించాలని లేదంటే ఉమ్మడి ప్రాజెక్టులను బోర్డు పరిధిలోకి తీసుకోవాలని జగన్ డిమాండ్ చేస్తూవస్తున్నారు. తెలంగాణలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మాకు సంబంధం లేదని కృష్ణానదిలో మా వాటా మాకు కావాల్సిందే అని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు గురువారంనాటి వివాదంపై స్పందిస్తూ అన్నారు.నాగార్జున సాగర్‌పై దండయాత్ర కొంతమంది చిత్రీకరణ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ పోలీ సులు నమోదుచేసిన కేసులు చెల్లవు అని అన్నారు. నాగార్జున సాగర్ కుడికాలువ నుంచినీరు తీసుకోవడం ఆపాలని ఏపిప్రభుత్వానికి కృష్ణాబోర్డ్ ఆదేశించింది. ఏపి జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శికి కెఆర్‌ఎంబి సభ్య కార్యదర్శి లేఖరాశారు. అక్టోబర్ నెలకోసం అడిగిన 5టిఎంసిల నీటిలో ఇప్పటికే 5.01 టిఎంసిల నీటిని విడుదలచేసినట్లు లేఖలోపేర్కొంది. నవం బర్ 30 తరువాత నీటివిడుదలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఏలాంటి వినతి అందలేదని కెఆర్ఎంబి స్పష్టంచేసింది.కెఆర్ఎంబి ఆదేశాలు ఏపి ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోలేదని కుడికాలువ నుంచి నీటి విడుదల కొనసాగుతుంది. మరోవైపు నల్లగొండ జిల్లా సాగర్‌డ్యామ్ వద్ద పోలీసులపహారా కొనసాగుతోన్నది.ముళ్ల కంచెల నడుమ సాగర్‌డ్యామ్‌పై పోలీసులు బందోబస్తు చేస్తున్నారు.ఏపివైపు భారీగా పోలీసులు మోహరించారు. తెలంగాణ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. కృష్ణాబోర్డు అధికారులు సాగర్ వద్ద పరిస్థితి సమీక్షించారు. నాగార్జునసాగర్ నుంచి నీటివిడుదల విషయంలో యథాతస్థితి కొనసాగించాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా ఆదేశించారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలప్రధానకార్యదర్శులు, డిజిపిలతో శుక్రవారం కేంద్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్‌గౌబా కూడా హైబ్రిడ్‌మోడ్‌లో తెలంగాణఏపి సిఎస్‌లతో అయ్యారు.సాగర్ జలాల విడుదల విషయంలో నవంబర్ 29కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ డ్యామ్ నిర్వహణ బాధ్యత కృష్ణానదియాజమాన్య బోర్డుకు, రక్షణబాధ్యతలు సిఆర్‌పిఎఫ్‌కు అప్పగించనున్నట్లు కేంద్రహోంశాఖ కార్యదర్శి ప్రతిపాదించారు.ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించాయి.తెలంగాణ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ నవంబర్ 29వతేది రాత్రిఆంధ్రకు చెందిన దాదాపు 500 సాయుధ పోలీసులు ఎస్‌పిఎఫ్ డ్యామ్‌పైకి వచ్చి సిసి కెమెరాలు ధ్వంసం చేయడంతోపాటు 5,7నంబర్‌గేట్లు తెరిచి దాదాపు ఐదువేల క్యూసెక్కుల నీటిని విడుదలచేశారని ఆరోపించారు. తెలంగాణశాసన సభ ఎన్నికల నిర్వహణలో ఉండగా ఏపి ప్రభుత్వం చేసిన చర్య రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యసృష్టించింది. ఏపిప్రభుత్వం తీవిధమైన అత్యుత్సాహం పాల్పడకుండా ఇది రెండోసారి. ఏపి చర్యలతో హైదరాబాద్‌నగరంతో పాటు పరిసరప్రాంతాలకు చెందిన రెండుకోట్ల మంది ప్రజలతాగునీటి అవసరాలపై తీవ్రఅటంకం కలుగుతోందని ఆమె వివరించారు. 2014నుంచి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్‌కో కొనసాగించాలని అనితాంతికుమారి కోరారు హైబ్రిడ్‌మోడ్‌లో ఏపి సిఎస్‌తో కేంద్ర సిఎస్ సమావేశం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కృష్ణానది జలాల వివాదంపై కేంద్ర సిఎస్ ప్రత్యేక దృష్టిసారించింది. ●

---

**ఉత్తరాఖండ్**

# మృత్యుంజయులు..

**ఎ.వి.వి ప్రసాద్**

ఆ 41 మంది నిజంగా మృత్యుంజయులే. ఉత్తర కాశీలోని సిల్క్యారా సొరంగంలో చిక్కుకొని 17 రోజులపాటు మృత్యువుతో పోరాడి బయటికి వచ్చిన ఆ కార్మికులందరిని చూసి వారి బంధుమిత్రులే కాదు, దేశ ప్రజలందరు కూడా ఆనందం పొందారు. గత మంగళవారం (28 నవంబరు) రాత్రి ఆ 41 మంది ఒకరొకరుగా బయటకు వస్తుంటే ఆ దృశ్యాన్ని చూడడానికి అంతా టీవీలకు అతుక్కుపోయారు. వారు క్షేమంగా తిరిగి బయటపడినందుకు, దాని వెనుక ఎంతో శ్రమించిన వివిధ ప్రభుత్వ విభాగాల సిబ్బందిని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అందరు ఎంతో అభినందించారు. ఆ కార్మికుల కోసం దేశ ప్రజలందరు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూశారు. చివరికి ఆశాజనకమైన ఘటన ఏదైనా జరుగుతుందేమోనని అంతా ఎంతో టెన్షన్ పడ్డారు. అయితే అందరు క్షేమంగా, సురక్షితంగా బయటకు రావడంతో ప్రజలందరు కూడా హాయిగా ఊపిరిపీల్చుకున్నారు. అందుకే అసలైన మృత్యుంజయులంటే వారే అని చెప్పాలి. 17 రోజుల పాటు వారు ఎదుర్కొన్న పరిస్థితి చూస్తే చివరికి ఏమవుతుందోననే భయం, ఆందోళన అందరిలోను ఆవహించాయి. కేంద్రం, ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఎన్నో మార్గాలను అనుసరించి వారిని బయటకుతెచ్చే ప్రయత్నాలు చేశాయి. అన్నీ విఫలం కావడంతో ఆశలు వదులుకోవలసిన పరిస్థితి కూడా ఏర్పడింది. కానీ చివరగా 'ర్యాట్-హోల్ మైనింగ్' విధానం కూడా అనుసరించి చూద్దామని ప్రయత్నించారు. ఆ విధానం మనదేశంలో గతంలోనే నిషేధానికి గురైంది. అయినా సరే, ఒక ప్రయత్నం చేద్దామని చూశారు. అదే ఫలించి ఆ 41 మంది కార్మికులను జాగ్రత్తగా బయటకు రప్పించిందంటే ఆ తతంగమంతా ఎంతో విభిన్నంగా కనిపించింది. సొరంగాలు తవ్వడం, గనులలో అక్రమతవ్వకాలు జరపడం అప్పుడప్పుడు వినపడుతూనే ఉంటాయి. వాటిలో చిక్కుకొని ఎందరో మరణిస్తూంటారు కూడా. ప్రభుత్వం అధికారికంగా తవ్వకాలు జరిపినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొన్నా, అక్రమ తవ్వకాలలో ఆటు వంటి జాగ్రత్తలు ఉండకపోవడంతో వారు తరచుగా ప్రమాదాలను ఎదుర్కొంటూ ఉంటారు. కానీ ఈ సిల్క్యారా సొరంగాన్ని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా నిర్మిస్తుండడంతో చాలా జాగ్రత్తలే తీసుకొని పనులు ప్రారంభించారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 900 కి.మీ 'చార్‌ధామ్ యాత్ర ఆల్‌వెదర్ రోడ్' ప్రాజెక్టులో భాగంగా సిల్క్యారా సొరంగం నిర్మిస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్‌లో భాగమైన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బదరీనాథ్ క్షేత్రాలను అనుసంధానించడానికి కేంద్రం రూ.12000 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును శ్రీకారం చుట్టింది. అన్నిరకాల వాతావరణ పరిస్థితులలో నాలుగు క్షేత్రాలను చుట్టి రావడానికి వీలుగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఉద్దేశ్యం మంచిదే.



కార్మికులు

ఈ ప్రాజెక్టు అంచనా ప్రకారం 2020మార్చి నాటికే పూర్తికావలసి ఉన్నా, రకరకాల కారణాలవల్ల నెమ్మదిగా సాగి ఇప్పటిదాకా వచ్చింది. ఇంకా చాలా భాగం ఉంది. కాని మధ్యలోనే తవ్వుతున్న సొరంగం నవంబర్ 12న కూలిపోయింది. అప్పటికి పనిచేస్తున్న 41 మందికార్మికులు ఆ శిథిలాలమధ్య చిక్కుకుపోయారు. అయితే అదృష్టవశాత్తు వారు చిక్కుకొన్న ప్రదేశంలో భారీ మట్టి పెళ్లలేవీ విరిగిపడకపోవడంతో అంతా ప్రాణాలు దక్కించుకొన్నారు. కానీ ఆ 17 రోజులు నరకయాతనను అనుభవించారు.మక్కుటిలోనే. మెతుకు తిండిలేదు. నాలుగైదు రోజుల తర్వాత అధికారులు పైపు ద్వారా చిరుతిళ్ళు, ఆహారమేదానికి పంపగలిగినా వారందరు వాతావరణప్రభావాల అలికి,దప్పిక బాధలు అనుభవించారు. తాము అనుభవించిన దారుణ పరిస్థితిని బయటకు వచ్చిన తర్వాత వారు వివరిస్తుంటే వింటున్నవారి కళ్లు చెమర్చాయి. ఎన్డీఆర్ఎఫ్,బీఆర్ఓ, ఐటిబిపి, ఇంకా మరికొన్నిసంస్థలు సహాయక చర్యలు ప్రారంభించినా, ఎవరిలోను ప్రాణాలు దక్కుతాయనే ఆశకలగలేదు. కొన్ని స్టీలు పైపులను సొరంగంలోకి పంపించినప్పుడు మట్టిపెళ్లలు విరిగిపడడంతోఆయుధ ర్యాటు ఆ ప్రయత్నాన్ని నిలిపివేశారు. తర్వాత అమెరికా నుంచి తెప్పించిన ఆగర్‌మెషీన్‌తో డ్రిల్లింగ్ జరిపారు కానీ అదికూడా తగిన ఫలితం ఇవ్వకపోవడంతో ప్రత్యామ్నాయం అన్వేషించారు. పరిస్థితి గడిచినా ఆశాజనకమైన పరిస్థితి కనిపించలేదు.ఎంతో క్లిష్టమైన ఆగర్ మెషీన్బ్లేడ్లు కూడా విరిగిపోయాయి. వాటిని బయటకు తీయడం మరో సమస్యగా మారింది. కార్మికులు చిక్కుకున్న ప్రదేశం ఇంకో 12 మీటర్లు ఉండగా డ్రిల్లింగ్ ఆపవలసి వచ్చింది.ఇకపోతే ప్రత్యామ్నాయంలేక 2014లోనే నిషేధించిన 'ర్యాట్ హోల్' విధానం అవలంభించాలని నిర్ణయించి ఆ నిపుణులను రప్పించారు. టన్నెల్‌పై భాగం నుంచి నిలువుగా 36 మీటర్ల మేర రంధ్రం చేయడంతో ర్యాట్‌హోల్ మైనర్లలోకి ప్రవేశించి కార్మికులందరిని 17వ రోజురాత్రి జాగ్రత్తగా బయటకు తీసుకురాగలిగారు.చిన్నచిన్న పనిముట్లతో గోడల్లోకి దిగి ఎలుకలా తొలుచుకుంటూ వెళ్లే ర్యాట్‌హోల్ విధానాన్ని ముందే అనుసరించి ఉంటే ఆ కార్మికులు చాలాతేలికగా బయటపడి ఉండేవారేమో. అధునాతనమైన విదేశీయంత్రాలు చేయలేని పని 'నాటు మందు' తరహాలో ఆ సాధారణ సిబ్బంది అసాధారణ ప్రయత్నం చేసి కార్మికులందరిని రక్షించగలిగారు.ఇటువంటి వాటా ఉదాహరణ ఘటనలు. వాటి నుంచే పాఠాలు నేర్చుకోవలసి ఉంటుంది. సొరంగ తవ్వకాలు వంటి ప్రమాదకరమైన పనులు చేపట్టినప్పుడు ఆటువంటి 'ర్యాట్ మైనర్ల'ను పక్కనే ఉంచుకోవాలని ఈ ఉదంతంనుంచి గ్రహించవలసి ఉంటుంది. ఇలాంటి ప్రమాదాలు గతంలో కొన్ని జరిగాయి. వాటి నుంచి ఏమీ నేర్చుకోలేదు గనుకనే సిల్క్యారా అనుభవం వచ్చింది. ఇకనైనా తగిన జాగ్రత్తలు తీసుకోగలరని భావించాలి. ●


---

**రష్యా**

# జనాభా వృద్ధిపై పుతిన్ ఫోకస్

**గన్ని మోహన్**


ప్రదీకాక్షతో ప్రత్యర్థులను ఎలా కట్టడి చేయాలా అన్న ప్రణాళికలతో నిత్యం గడిపే రాజ్యాధినేతలకు ఇప్పుడు జనాభా పెరుగుదలపై ఆసక్తి పెరిగింది. నిన్నమొన్నటివరకూ చైనా జనాభా నియంత్రణను కఠినంగా అమలుచేసి మిలియన్ల గొప్పతో ఆశీవదించేసింది. కానీ సామాజిక పరిస్థితులను బేరీజు వేసుకుని దిగివచ్చి ఇద్దరుకంటే ఎక్కువమందిని కూడా కనొచ్చన్న సడలింపులు తెచ్చింది. అయినా కూడా చైనాలోని యువజనాభా ముందుగా పిల్లల్ని కనేందుకు ఇష్టపడటం లేదు. ముందు జీవితంలో స్థిరపడాలి ఆ తర్వాతనే పిల్లలు అంటూ మొండికేస్తున్నారు.ఇప్పుడు అదే పరిస్థితి రష్యాలో తలెత్తింది. యువజనాభా తగ్గిపోతుండటంతో కార్మిక శక్తి నిర్వీర్యం అవుతోంది. వృద్ధ జనాభాకు ప్రభుత్వపరమైన సంక్షేమ కార్యక్రమాలు అందించాలంటే ఆర్థికవృద్ధి పెరగాలి. అందుకు ఉత్పత్తిరంగం, సేవారంగాలతోపాటు ఇతరత్రా ఆర్థిక విధానాలు కూడా తోడవ్వాలు. ఈలోపు యువజనాభా పెరగాలంటే దేశ ప్రజల్లో సంతానోత్పత్తి పెరగాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ బలంగా నమ్ముతూ ప్రతి మహిళా ఎనిమిది మందివరకూ పిల్లల్ని కనాలని రానున్న తరాల సంక్షేమం కోసం మనం ఇప్పటినుంచే బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. గత ఏడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రకటించినప్పటి నుంచి రష్యావరంగా మూడు లక్షలమందికిపైగా సైనికుల ఉమరణిస్తున్నారు. అంతేకాకుండా ఆ యుద్ధం కోసం ఉక్రెయిన్‌ను విలీనం చేసుకోవడం కోసం రష్యాలోని ప్రతి ఇంటినుంచి ఒకరు కనీసం సైన్యంలోకి రావాలని, కుటుంబ పెద్దలు యువతను ఒప్పించాలని పిలుపునిచ్చారు. దీనితో కొందరయితే దేశాన్నే వదిలి వెళ్లిపోయారు. రష్యాలో మన ముందుతరాలు మన నానమ్మ.అప్పటి తరం కూడా ఎక్కువ మంది పిల్లల్ని కన్నారని, ఎనిమిది అంతకుమించిన సంతానం కూడా కలిగి ఉన్నారని గుర్తుచేస్తూ ఇప్పుడు మనం కూడా ఆ బాటలను అనుసరించాలని సూచించారు.రష్యా ప్రజా మండలిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో 1990నుంచి రష్యాలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా పెరుగుతోంది.దీనివల్ల జనాభా సమస్య తీవ్రస్థాయిలో ఎదుర్కోవలసి వస్తోంది. దీనికితోడు ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించినప్పటినుంచి రష్యాలో యువజనాభా పెరాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఇందుకోసమే కాకుండా రష్యా ప్రజల ఉత్పత్తి కాంక్షించాలని ముందు జనాభా పెరగాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ భావించారు. అనేక జాతుల్లో ఇప్పటికీ బహుళ సంతానాన్ని కలిగి ఉన్నవారిన్ని గుర్తుచేస్తూ ఇప్పుడు రష్యా మహిళలు కూడా ఏడెనిమిది మందికి తగ్గకుండా పిల్లల్ని కనాలని పిలుపునిచ్చారు. రష్యాలో ప్రాచీన కాలంనుంచి వస్తున్న సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని చెబుతూ కుటుంబం అనేది దేశం, సమాజానికి పునాది వంటిదని చెప్పారు. ఉమ్మడి కుటుంబాలకు చేయూతనివ్వాలని అలా సంతానోత్పత్తిపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. వాస్తవానికి రష్యాలో ప్రజల సగటు జీవిత కాలం 71.34 సంవత్సరాలుగా ఉంది. మొత్తం జనాభాలో యువజనాభా తగ్గిపోతోంది. కాగా ప్రస్తుతం జననాల రేటు రష్యాలోప్రతి మహిళకు 1.5గాఉంది. అంటే ఇద్దరు కంటే తక్కువగానే ఉంది.అదే యూరోపియన్ దేశాల్లో అయితే సగటున ప్రతి మహిళ 2.1మందికి జన్మనిస్తున్నారు.ఇక మరణాలు చూస్తే ప్రతి వెయ్యి జనాభాలో 13.1 మంది చనిపోతున్నారు. జననాలు మాత్రం 9 మందిమాత్రమే.శిశుమరణాలు ప్రతి వెయ్యిమందిలో 4.5 నమోదవుతున్నాయి.ప్రతి వెయ్యిమందిలో తొమ్మిది మంది వలసలుపోతున్నారు. ఇప్పుడున్న జనాభాను నిశితంగాపరిశీలిస్తే రష్యాలో 45నుంచి 64ఏళ్లమధ్య వయసున్న వారే ఎక్కువ మందిఉన్నారు. వీరు జనాభాలో 26.55శాతంగా ఉంది.ఇక 65 ఏళ్లకు పైబడిన వారు15.6శాతంగా ఉన్నారు. అందుకోసమే కార్మికశక్తి పడిపోతోందని, ఉత్పత్తి, అభివృద్ధి కుంటుపడకుండా ఉండాలంటే ఇప్పుడు సంతానోత్పత్తి పెరగాలని, యువజనాభా పెరిగితేనే దేశంలో కార్మిక ఉపాధి కల్పన మరింతపెరుగుతుందని పుతిన్ నమ్ముతున్నారు.అందుకోసమే ఇప్పుడు పదిమందిని ప్రసవించిన పర్యావేలలన్న సడలింపులు ఒక్కసారిగా తెచ్చారు. రష్యాలో ప్రపంచ దేశాల ఆంక్షలు, ప్రత్యేకించి అమెరికాతో ఆర్థిక ఆంక్షలు వంటివి దేశ ఆర్థికవృద్ధిని దెబ్బతీసాయనే చెప్పాలి. రష్యా పరంగా ఆయుధసామగ్రి విక్రయాలకు పెట్టింది పేరు.ఆలాగే ముడిచమురు ప్రధాన వాణిజ్యంగా జరుగుతోంది వీటన్నింటికీ మూల కారణం యువజనాభా. కార్మికశక్తిని మరింతగా పెంచుకోవల్సిన అవసరం ఏర్పడతోంది. ఆర్థికవృద్ధికి, దేశంలో ఉత్పత్తి సేవల రంగం కుదుటపడాలంటే ఇతరులపై ఆధారపడని వ్లాదిమిర్‌పుతిన్ జనాభా పెరుగుదలకు సంతానోత్పత్తి ఒక్కటే మూలమని భావించారు. ఇక రష్యాపరంగా చూస్తే మరణాలు కూడా పెరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో కొవిడ్ మహమ్మారి ప్రతాపం కూడా జనాభా లోటుకు కారణం అయింది. లక్షలాది మంది వ్యాక్సిన్ అందక, చికిత్సలు అందక మృతిచెందారు. స్పుత్నిక్‌వి అనే వ్యాక్సిన్‌ను తీసుకువచ్చినా రష్యాలో అప్పటికే అమలుచేయలేదు. ఇప్పుడు కొత్తగా ఉక్రెయిన్ యుద్ధం ఒకటి వచ్చిపడింది. దీనికి తోడు రష్యాకు దోస్తులుగా ఉండే దేశాలకు తరచూ మిలిటరీ సాయం కూడా అందిస్తున్నది. ప్రత్యేకించి కార్మికుల కొరతను ఎదుర్కొంటున్న రష్యాలో యువజనాభా పెంపొందాలంటే ముందు సంతానోత్పత్తి పెరగాలన్నది రష్యా అధ్యక్షుడి సిద్ధాంతంగా ఉంది. అభివృద్ధి, సామాజిక సమతుల్యత కోసం ఇప్పుడు దేశాధినేతలు సంతానోత్పత్తిపై దృష్టిసారించారనడానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇచ్చిన పిలుపు ప్రత్యక్ష తార్కాణం అని చెప్పుకోవచ్చు. నిత్యం యుద్ధం, సరిహద్దుల్లో పోరాటాలు, సామ్రాజ్య విస్తరణ కాంక్షతో రగిలిపోయే దేశాధినేతలు సొంత దేశంలో సామాజిక సమీకరణాలపై దృష్టిసారించడం సంతోషకరమైన అంశం. ●



వ్లాదిమిర్‌పుతిన్

---

# మరోసారి బహిర్గతమైన భాగ్యనగర్ ఓటర్ల బాధ్యతారాహిత్యం



**యేచన్ చంద్రశేఖర్**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3, 2023న గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేయడంతో ప్రారంభమైన నామినేషన్ల పర్వం చివరి తేదీయైన 10 నవంబర్ 2023 వరకు కొనసాగింది. నామినేషన్ల ఉపసంహరణ తేదీ నాటికి 4,798 మంది అభ్యర్థులు, 5176నామినేషన్లు దాఖలు చేయగా అందులో 606నామినేషన్లు తిరస్కరించబడి మొత్తం 119 నియోజకవర్గాలకు గాను 2,898 నామినేషన్లు ఆమోదించబడ్డాయి. అందులో 608 నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 2290 అభ్యర్థులు బరిలో మిగలగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడం కోసం 36,655 పోలింగ్ స్టేషన్లలో 59,779 బాలెట్ యూనిట్లతో ఎన్నికలు నిర్వహించింది. కాగా ఈసారి శాసనసభ ఎన్నికలలో 1,58,71,493 పురుషులు, 1,58,43,339 స్త్రీలు, 2,557 ట్రాన్స్‌జెండర్స్ ఓటర్లు ఉన్నారు. 2,290 అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. నవంబర్ 30వ తేదీన జరిగిన పోలింగ్ ఫలితాలు డిసెంబర్ 3వ తేదీన ఓట్లలెక్కింపు జరుగుతుంది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకు గాను 18 నియోజకవర్గాలు ఎస్సీలకు, 9 నియోజకవర్గాలు ఎస్టీలకు కేటాయించబడినవి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో నవంబర్ 30, 2023న ఒక్కదఫాలో జరిగిన పోలింగ్ సంఖ్య టనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ పూర్తి కావడంతో ఓట్ల లెక్కింపు కోసం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగగా మధ్యాహ్నానికి కొంత మందగించినప్పటికీ తిరిగి సాయంత్రానికి వేగం పుంజుకుంది. రాష్ట్రం మొత్తం మీద 70.74 శాతం (2018తో పోలిస్తే మూడు శాతం తక్కువ) పోలింగ్ నమోదు కాగా భాగ్యనగరంలో మాత్రం ఎప్పటిలాగానే అత్యల్పంగా 39.97 శాతం పోలింగ్ నమోదయింది. ఈ విధంగా జంటనగరాల ఓటర్లు ప్రజాస్వామ్య స్ఫూర్తి పట్ల తమకు గల నిర్లక్ష్యతను అలసత్వాన్ని మరోసారి ప్రదర్శించుకున్నట్లయింది. రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలైన సిద్దిపేటలో 77.19 శాతం, రాజన్న సిరిసిల్లలో 71.87 శాతం, కామారెడ్డిలో 71శాతం, కరీంనగర్ 69.22 శాతం పోలింగ్ నమోదయింది. కాగా మునుగోడులో అత్యధికంగా 91.50 శాతం,అత్యల్పంగా హైదరాబాద్ పాతబస్తీలోని యాకుత్‌పురలో 31.60 శాతం పోలింగ్ నమోదయింది. కొన్ని కేంద్రాలలో ఇవిఎంలు మొరాయించడం తదితర కారణాల వలన పోలింగ్ దాదాపు రాత్రి తొమ్మిదిన్నర గంటల వరకు కూడా కొనసాగింది. అయితే ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకొని క్యూలో నిల్చున్న ఓటర్లను మాత్రమే ఓటు వేయడానికి అనుమతించారు. జంటనగరాలలోని వివిధ శాసనసభ నియోజకవర్గాలలో పోలింగ్ శాతం ఈ విధంగా ఉంది. బహదూర్‌పుర 39.11, చంద్రాయన్‌గుట్ట 39, చార్మినార్ 34.02, గోషామహల్ 45.79, జూబ్లీ హిల్స్ 44.20, కార్వాన్ 40.49, ఖైరతాబాద్ 45.50, మలక్‌పేట్ 46.90, ముషీరాబాద్, నాంపల్లి 32.40, సనత్ నగర్ 51.86, సికింద్రాబాద్ 45.01, సికింద్రాబాద్ కంటోన్మెంట్ 47.14, యాకుత్‌పుర 31.60 (వివిధ మాధ్యమాల ద్వారా లభించిన సమాచారం ఆధారంగా) జిల్లాలవారీగా చూస్తే యాదాద్రి భువనగిరి జిల్లా 90.03 శాతంతో మొదటిస్థానంలో, 39.97 శాతంతో హైదరాబాద్ చివరి స్థానంలో నిలిచాయి. తెలంగాణలోని మొత్తం 33 జిల్లాల్లో అత్యధికంగా 15 అసెంబ్లీ నియోజకవర్గాలు కలిగిన హైదరాబాద్ జిల్లా పేలవమైన పోలింగ్ శాతంతో మరోసారి వార్తలకెక్కింది. హైదరాబాద్ తర్వాత మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 49.25 శాతం (సుమారు), రంగారెడ్డి జిల్లాలో 59.94 శాతం (సుమారు) పోలింగ్ నమోదైంది. కాగా ఈ మూడు ప్రాంతాలు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ అంతర్భాగం కావడం గమనార్హం. జంటనగరాలలోని ఓటర్లలో ఆశాజనక కల్పించడంతోపాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మెమో నెం.5087/ఎలక్షన్స్.ఎ 28.11.2023 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంస్థలకు వేతనంతో కూడిన సాధారణ సెలవుదినంగా ప్రకటించినప్పటికీ హైదరాబాద్‌లో అత్యధికంగా విద్యావంతులైన పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ బూత్‌లకు వెళ్లేందుకు ఆసక్తి చూపకపోవడం ఆశ్చర్యం కలిగించకమానదు. రాజకీయ నాయకులను విమర్శించడంలో వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపడంలో సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టడంలో, దేశ రాష్ట్ర అభివృద్ధి గురించి హితబోధనాలు మాట్లాడడంలో ఎంతో చురుకుగా ఉండే చాలామంది హైదరాబాద్ ఓటర్లు ఓటు వేసే విషయంలో మాత్రం నిర్లిప్తతను, నిస్సత్తువను ప్రదర్శించడం ఎంత మాత్రం సమర్థనీయం కాదు. ఈ సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు జిహెచ్ఎంసి క్రీడాకారులు, సినీ ప్రముఖులు, స్థానిక ప్రభావశీలుర వీడియోలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడంతోపాటు ఎంజిబిఎస్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని స్క్రీన్‌లపై కూడా ప్రదర్శించింది. అయితే పోలింగ్ వారాంతం(శుక్రవారం) కావడం, శని, ఆదివారాలు కూడా సెలవు రోజులు కావడంతో చాలా మంది ఐటీ, ఇతర ఉద్యోగులు ఓటింగ్‌కు దూరంగా ఉండి సరదాగా గడిపేందుకు మొగ్గుచూపారు. మొదటిసారి ఓటు హక్కు పొందిన ఓటర్లతో పాటు మరింత మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఇది భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 25 జనవరి 2011 నుండి నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా యువ ఓటర్ల ద్వారా భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛ యుత, నిష్పక్ష పాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము అని ప్రతిజ్ఞ చేయిస్తారు. అంతేకాక వివిధ స్వచ్ఛంద సంస్థలతోపాటు భారత్ స్కౌట్స్, బాల భటుల ద్వారా పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంతాలలో ఓటర్లలో చైతన్యం కలిగించి ఓటు హక్కుపై అవగా హనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సగానికి పైగా హైదరాబాద్ ఓటర్లు అలసత్వంతో పోలింగ్‌లో పాల్గొనకపోగా మలుగు జిల్లా వాజేడు మండలం కొంగాల పంచాయతీ పరిధిలోని పెనుగోలు ఆదివాసీ కుటుంబాలు మూడు గుట్టలు ఎక్కి దిగి, మూడు వాగులు దాటి పదహారు కిలోమీటర్ల నడిచి పోలింగ్ కేంద్రానికి చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవడం బహుధా ప్రశంసనీయం. 2024 ప్రథమార్థంలో లోక్‌సభ ఎన్నికలు రానున్న నేపథ్యంలో, పట్టణ ప్రాంత ఓటర్లు ప్రత్యేకించి హైదరాబాద్ ఓటర్ల దృక్పథంలో ప్రజాస్వామ్య విలువల పట్ల సానుకూల మార్పు ఏర్పడుతుందని భావిద్దాం. చైతన్యవంతులైన ఓటర్ల ద్వారానే విలువలతో కూడిన పటిష్టమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని నిర్వివాదాంశం. పోలింగ్‌లో పాల్గొనకుండా నిరాసక్తతను ప్రదర్శించే యువత ప్రత్యేకించి అవెరికా 35వ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెన్నెడీ 'మీ దేశం మీ కోసం ఏమి చేయగలదో అడగకండి- మీ దేశం కోసం మీరు ఏమి చేయగలరో అడగండి' అని ప్రసంగించిన చారిత్రాత్మక పదాలు సమాజ హితం కోసం ప్రతి అవెరికన్ ఏదో ఒక విధంగా సహకరించేలా ప్రభావితం చేయడంలో దోహదమయ్యాయన్న విషయాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకుని ప్రజాస్వామ్య పరిపుష్టికి సహకరించాలి. ●



**చైతన్యవంతులైన ఓటర్ల ద్వారానే విలువలతో కూడిన పటిష్టమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందన్నది నిర్వివాదాంశం. పోలింగ్‌లో పాల్గొనకుండా నిరాసక్తతను ప్రదర్శించే యువత ప్రత్యేకించి అవెరికా 35వ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెన్నెడీ 'మీ దేశం మీ కోసం ఏమి చేయగలదో అడగకండి- మీ దేశం కోసం మీరు ఏమి చేయగలరో అడగండి' అని ప్రసంగించిన చారిత్రాత్మక పదాలు సమాజ హితం కోసం ప్రతి అవెరికన్ ఏదో ఒక విధంగా సహకరించేలా ప్రభావితం చేయడంలో దోహదమయ్యాయన్న విషయాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకుని ప్రజాస్వామ్య పరిపుష్టికి సహకరించాలి.**

## 3న జిల్లా ఫెన్సింగ్ జట్టు ఎంపికలు

గుంటూరు స్పోర్ట్స్,డిసెంబర్ 2,ప్రభాతవార్త : విజయనగరంలోని డిఎస్ఎ ఇండోర్ స్టేడియంలో జరగబోయే 10వ ఏపి ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ (అండర్-14) బాల,బాలికలు,9వ ఏపి ఇంటర్ డిస్ట్రిక్ట్ క్యాడెట్ (అండర్0-17)బాల బాలికల ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో సబ్-జూనియర్ (అండర్-14) విభాగంలో 01/01/2010 తర్వాత పుట్టినవారు,క్యాడెట్ విభాగంలో (అండర్-17) 01/01/2007 నుండి 30/11/2010మధ్యలో పుట్టినవారు మాత్రమే అర్హులని రెండు కేటగిరిల జిల్లా టీమ్ సెలక్షన్స్ 03/12/2023వ తేది ఉదయం 10గంటలకు స్థానిక బి.ఆర్.స్టేడియంలోని ఇండోర్‌హాల్ డిఎస్ఎ క్రీడా ప్రాంగణంలో జరుగుతాయని పోటీల్లో పాల్గొనేవారు ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఐటి కార్డు కలిగి ఉండినవారు అర్హులని జిరాక్స్ కాపీలతో,వ్యక్తిగత ఫెన్సింగ్ ఎక్విప్‌మెంట్‌తో హాజరు కావాలని జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి డి.అశోక్‌బాబు తెలిపారు.మరిన్ని వివరాలకు 9247111266లో సంప్రదించాలని కోరారు.

# గుంటూరు వార్త

## నేడు ప్రపంచ ఐస్ స్కేటింగ్ డే సెలబ్రేషన్స్

గుంటూరు స్పోర్ట్స్,డిసెంబర్ 2,ప్రభాతవార్త : స్థానిక బి.ఆర్.స్టేడియంలో డిసెంబర్ 3వ తేదిన ప్రపంచ ఐస్ స్కేటింగ్ డే సెలబ్రేషన్స్ జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ ఖాజా తెలిపారు.ఈ వేడకకు పలు జిల్లాల నుంచి స్కేటింగ్ క్రీడాకారులు హాజరవుతారని,ఈ సందర్భంగా ప్రొఫెషనల్ స్కేటర్స్ కొరకు కాంపిటీషన్ పెట్టి విజేతలకు బహుమతులు ఇవ్వబడతాయన్నారు.పోటీలకు ఎంట్రీ ఉచితం కావున కార్యక్రమానికి స్కేటర్స్ అందరూ పాల్గొనాల్సిందిగా తెలిపారు.మరిన్ని వివరాలకు 9160222334 అసోసియేషన్ కార్యదర్శి షేక్ ఖాజాను సంప్రదించవచ్చని తెలిపారు.

# కృష్ణమ్మ విడదీసింది 'ఇద్దరినీ'..!

విజయపురిసౌత్, డిసెంబరు 2 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ డ్యాంకు ఇప్పటి వరకు తెలంగాణ ప్రత్యేక రక్షణ పోలీసులు (ఎస్పీఎఫ్) డ్యాంపై విధులను నిర్వర్తిస్తున్నారు. నిన్న జరిగిన కృష్ణా రివర్ బోర్డు ఇరు రాష్ట్రాలతో చర్చలు జరిపిన అనంతరం నాగార్జునసాగర్ డ్యాంను కేంద్ర బలగాలైన సెంట్రల్ రిజర్వ్ ప్రొటెక్షన్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) ను నియమించటానికి నిర్ణయం తీసుకుంది. కాగా ఆంధ్ర ప్రాంతానికి





చెందిన కుడి కాలువను ఆంధ్రాకు అప్పజెప్పాలని, నాగార్జునసాగర్ డ్యాంపై మొత్తం క్రస్టుగేట్లు 26 ఉన్నాయి. అందఉలో 13 ఆంధ్రప్రదేశ్‌కు చెందాలని దానికి సంబంధించిన అన్ని రకాల హక్కులు కావాలని కుడి కాలువ నీటి విడుదలలో ప్రతిసారి తెలంగాణ ప్రాంతానికి చెందిన అధికారులకు చెప్పి నీటిని విడుదల చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని, ఆ పరిస్థితికి స్వస్తి చెప్పాలని అధికారులు, నాయకులు కోరుకుంటున్నట్లు సమాచారం. అందులో భాగంగానే మొన్న జరిగిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన కేంద్ర హోంశాఖ ఏపీ, తెలంగాణ సీఎస్‌లు, డీజీపీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాత్కాలికంగా సీఆర్పీఎఫ్ పర్యవేక్షణలో డ్యాం భద్రత కొనసాగుతుందని కేంద్రం ప్రతిపాదించింది. నవంబరు 28వ తేదీకి ముందున్న పరిస్థితి కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డ్యాం నిర్వహణను కృష్ణా వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగించి, సీఆర్పీఎఫ్ దళాల పర్యవేక్షణకు ఇరు ప్రభుత్వాలు అంగీకరించాయి. ఏదేమైనా జలాల సమస్య పూర్తిగా సద్దుమణిగినట్లు కనబడటం లేదని సామాన్యుల మాట. ఇదిలా ఉండగా నాగార్జునసాగర్ వివాదంలో కీలక పరిణామం




చోటుచేసుకుంది. ఏపీ పోలీసులపై నాగార్జునసాగర్ పోలీసు స్టేషన్లో ఎస్పీఎఫ్ పోలీసుల ఫిర్యాదు మేరకు తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. పోలీసుల అనుమతి లేకుండా డ్యాం వద్దకు వచ్చి కుడి కాలువకు నీటిని విడుదల చేశారని ఫిర్యాదులో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు కూడా పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ పీఎస్‌లో తెలంగాణ ఎస్పీఎఫ్ పోలీసులపై రెండు కేసులు నమోదు చేశారు. ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు సెక్షన్ 447, 341, రెడ్‌విత్ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఏఎస్ఐ సోమ్లానాయక్ ఫిర్యాదు మేరకు సెక్షన్ 323, 427, 341, రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

**కుడి కాలువకు నీటి సరఫరా తగ్గించిన ఇరిగేషన్ అధికారులు**

నాగార్జునసాగర్ కుడి కాలువ నీటి సరఫరాను ఇరిగేషన్ అధికారులు 750 క్యూసెక్కుల నీటిని తగ్గించారు. కుడి కాలువ 5వ గేటు ద్వారా 2620 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కుడి కాలువ నుండి 3, 5వ గేటు ద్వారా వదులుతుండగా 3వ గేటు నుంచి నీటిని నిలిపివేశారు. ఈ నెల 6న కృష్ణా రివర్ బోర్డు చర్చల అనంతరం ఆంధ్రా పోలీసులు బలగాలను వెనక్కి పంపించే అవకాశం ఉంది. నాగార్జునసాగర్ భూభాగంలో గతంలో ఉన్న తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌గా ఉన్న గార్డ్ రూమ్ బోర్డులను ఆంధ్రప్రదేశ్ పోలీస్ గార్డ్ రూములుగా మార్పులు చేశారు.

## నేడు అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 2,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం నేచురోపతి,ఆయుర్వేద వైద్యవిధానాలపై సభ ఏర్పాటు చేసింది.డిసెంబర్ 3వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభకు ప్రధాన వక్తగా డాక్టర్ నల్లబోతు మురళీచంద్,సురభి రవికుమార్‌లు పాల్గొంటారన్నారు.ఆరోగ్యాభిమానులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

గుంటూరు విద్య,డిసెంబర్ 2,ప్రభాతవార్త : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఫార్మసీ ప్రాక్టిసు విభాగం,జాతీయ సేవా సంస్థ(ఎన్ఎస్ఎస్),ఎన్‌సిసి విద్యార్థులు సంయుక్తంగా ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ ని కళాశాల నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సెంటర్‌వరకు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.ర్యాలీని కళాశాల చైర్మన్ జూపూడి




రంగరాజు,కరస్పాండెంట్ డాక్టర్ మధుసూదనరావు జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీలో ఎయిడ్స్ సంక్రమించడానికి కారణాలు,లక్షణాలు,చికిత్సా విధానం,నివారణోపాయాలు సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా తయారు చేసిన కరపత్రాలను పంపిణీచేశారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్,ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ సీతారామయ్య,వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఎన్.హేమకుమారి,జె.శివజ్యోతి,డాక్టర్ ఎ.రాజేష్,ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సి.హెచ్ అజిత్ బాబు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎప్పటికీ గుర్తుండిపోయే 'విజయవాడ ఆకాశవాణి'

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 2,ప్రభాతవార్త : చరిత్రలో కొట్టుకు పోయామనుకున్న వాటిని పట్టితెచ్చి ప్రపంచానికి చూపించింది విజయవాడ ఆకాశవాని కేంద్రమేనని, 60,70దశకాల్లో విజయవాడ ఆకాశవాణి కేంద్రం ఓ భువనవిజయం లా ఉండేదని అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సాహితీవేత్తలు,గాయకులు




ప్రశంసించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి 75ఏళ్ళు వచ్చిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది.కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత బి.వి.రామ్‌కుమార్,గాయకుడు డి.టి.సాయిబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అరగంటలోపే బాలాంత్ర పురజనీ కాంతారావు రాసి,టంగుటూరి సూర్యకుమారి గానం చేసిన మోయింపు జయభేరీ,ఆకాశవాణిలో ప్రసారం అయిందన్నారు.కార్యక్రమంలో అశోక్,మొగిలి,భాగ్యలక్ష్మి తదితరులు ప్రసంగించారు.

## కళలకు సరిహద్దులు లేవు

- కళాకారులు అన్ని భాషల్లో ప్రావీణ్యం పొందాలి
- కట్టుబాట్లు చెరిపేసేలా కళారంగం
- ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు2, ప్రభాతవార్త: కళలకు, కళాకారులకు సరిహద్దులు ఉండవని, భాష ఏదైనా వారి భావంతోనే అన్ని ప్రాంతాలను వారు సొంతం చేసుకుంటారని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా రెండు రోజులుగా జరుగుతున్న ప్రథమ ఆల్‌ఇండియా ఫైన్‌ఆర్ట్స్ ఫెస్ట్, నేషనల్ ఆర్ట్ ఎగ్జిబిషన్-2023




శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంకు స్కూల్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.అనిత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న వీసి రాజశేఖర్ మాట్లాడుతూ కళాకారులు సాధ్యమైనంత ఎక్కువ భాషలపై ప్రావీణ్యం పొందాలని సూచించారు. కళలకు ప్రాంతాల మధ్య, భాషల మధ్య అంతరాలు ఉండవన్నారు. అన్ని రంగాలలో కంటే కళారంగానికి ప్రత్యేకమైన స్థానం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తన చిన్నతనంలో కళారంగం పట్ల ఆసక్తి ఉండేదని ప్రస్తుతం తన పిల్లలు కళా రంగంలో ప్రావీణ్యం పొందినట్లు గుర్తుచేసుకున్నారు. ఏడాది క్రింత ప్రారంభించిన స్కూల్ ఆఫ్ ఫెరా ఫ్ర్మింగ్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విభాగం దినదినాభివృద్ధి చెందుతుందని నిర్వాహకులను అభినందించారు. రెండు రోజులు జరిగిన ఈ ఫెస్ట్‌లో తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి వచ్చిన విద్యార్థి కళాకారులు వారి ప్రతిభను చూపడం సంతోషంగా ఉందన్నారు.



వర్సిటీలో రానున్న 6నెలల్లో తమిళం, మళయాళం, కన్నడ భాషలను డిప్లమో విధానంలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా అధిక భాషల పట్ల అవగాహన పెంచుకోవాలని వీసి సూచించారు. చిత్రకారుడుని ఒక కవిగా అభివర్ణించిన వీసి వారు గీసిన చిత్రాలలో కవిత్వం, సాహిత్యం వెల్లివిరిస్తాయన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో కల్చరల్ సెంటర్ తిరిగి ప్రారంభమైందని, ఏఎన్‌యు కూడా రానున్న రోజుల్లో కళలకు నిలయంగా మారనుందని అందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఫెస్ట్‌లో పాల్గొన్న వివిధ రాష్ట్రాల కళాకారులను అభినందిస్తూ సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంలో ఆయా రాష్ట్రాల విద్యార్థులు స్పందిస్తూ వర్సిటీలో రెండు రోజుల పాటు తమకు ఇచ్చిన ఆతిథ్యం అత్యున్నతంగా ఉందని, ప్రతీ విషయంలోనూ చాలా కేర్‌గా తమను చూసుకున్నారని, తమకు ఎప్పటికప్పుడు తోడుగా ఉండి, తమ సందేహాలను నివృత్తి చేశారని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో ఫైన్‌ఆర్ట్స్ కోర్సులో ఆర్టిస్టులకు ఈవెనింగ్ కళాశాల సౌకర్యాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్.స్వరూపరాణి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య, నూటా అధ్యక్షుడు డాక్టర్ బి.నాగరాజు, ఫైన్‌ఆర్ట్స్ కోర్సు అసిస్టెంట్ కోఆర్డినేటర్ బి.శేఖర్‌బాబు, అధ్యాపకులు బి.జాన్ రత్నబాబులు ప్రసంగించారు.

## క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలి

--కమీషనర్ కీర్తి చేకూరి

గుంటూరు నగరపాలక సంస్థ,డిసెంబర్ 2,ప్రభాతవార్త : క్రీడల పట్ల ఆసక్తి కల్గిన యువతకు ఆడుదాం ఆంధ్ర ద్వారా మంచి అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిసు్తందని,ఆసక్తిగల వారు అందుబాటులో వార్డు సచివాలయంలో పేరు నమోదు చేసుకోవాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి కోరారు.డిసెంబర్ 15నుంచి జరిగే ఆడుదాం ఆంధ్ర ద్వారా 15ఏళ్ళపైబడి క్రీడల పట్ల ఆసక్తి ఉండి,అవకాశం కోసం ఎదురు చూసేవారికి రాష్ట్రప్రభుత్వం మంచి అవకాశం కల్పిసు్తందన్నారు.వాలీబాల్,కబడ్డి,ఖోఖో,క్రికెట్,బ్యాట్మింటన్ విభాగాల్లో గ్రామ,వార్డు సచివాలయాల



స్థాయి నుండి మండల,అసెంబ్లీ నియోజకవర్గ,జిల్లా,రాష్ట్రస్థాయి వరకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తారన్నారు.ఒక్కో క్రీడాకారుడు గరిష్టంగా 2ఆటల్లో పాల్గొనవచ్చుని,ప్రభుత్వ ఉద్యోగులు,సచివాలయ కార్యదర్శులు,వాలంటీర్లు ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో పాల్గొనకూడదన్నారు.నగర పరిధిలోని వార్డు సచివాలయాల్లో అడ్మిన్,ఎడ్యుకేషన్ కార్యదర్శులు సచివాలయం పరిధిలో క్రీడలపట్ల ఆసక్తి ఉన్న వారి నుండి వివరాలు తీసుకొని ఆన్‌లైన్ చేస్తున్నారని,డిసెంబర్ 13వరకు రిజిస్ట్రేషన్ జరుగుతుందని పేర్కొన్నారు.15ఏళ్ళ పైబడిన ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనవచ్చని తెలిపారు.క్రీడల్లో నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన వారికి రూ.20వేలు,రన్నర్స్‌కు రూ.10వేలు,జిల్లాస్థాయిలో రూ.50వేలు,రన్నర్స్‌కు రూ.30వేలు, రాష్ట్రస్థాయిలో విజేతలకు రూ.5లక్షలు,ద్వితీయ స్థానం రూ.3లక్షలు,తృతీయస్థానం రూ.2లక్షలు నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు.నగర యువత పెద్దఎత్తున క్రీడా పోటీల్లో పాల్గొని గుంటూరు నగరానికి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు.



**శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ ఏర్పాటుచేసిన ఓటర్ల జాబితా పరిశీలన పోలింగ్ స్టేషన్లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)**

## లోకేష్ యువగళం పూర్తయ్యేనాటికి వైకాపా కనుమరుగు : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,డిసెంబర్2,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పూర్తయ్యేనాటికి రాష్ట్రంలో వైసిపి కనుమరుగు కావడం ఖాయమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, జోన్2 ఇన్‌ఛార్జ్ ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. వైసిపి మోసపూరిత హామీలు, దగాకోరు పాలనతో దిగాలు పడిన రాష్ట్రానికి తిరిగి భరోసా కల్పించడంలో లోకేష్ యువగళం



పాదయాత్ర పూర్తిస్థాయిలో విజయవంతం అయిందన్నారు. ప్రజలలో పాదయాత్రకు వస్తున్న స్పందన, పార్టీలో చేరికలే అందుకు నిదర్శనం అని ప్రత్తిపాటి వివరించారు. ఎక్కడికక్కడ అన్ని వర్గాలతో లోకేష్ మమేకం అవుతున్న తీరు ప్రజలలో మరింత ఆదరాభిమానాలు పెంచుకుందని తెలిపారు. లోకేష్ యువగళం పాదయాత్ర 215వ రోజు పిఠాపురం నియోజకవర్గంలో కొనసాగుతుంది. పిఠాపురం మండలం చిత్రాడ వద్ద ఆ నియోజకవర్గంలోకి యువగళం పాదయాత్ర ప్రవేశించింది. ఈ సందర్భంగా పిఠాపురం టిడిపి ఇన్‌ఛార్జ్ వర్మ, టిడిపి నాయకులతో కలసి ప్రత్తిపాటి యువనేతకు ఘనస్వాగతం పలికారు. యువగళం పాదయాత్రలో టిడిపి, జనసేన శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని కదం తొక్కారు. అంతకుముందు మీడియాతో ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆనాడు ఎన్‌టిఆర్‌కు ఏ విధంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారో అదే విధంగా ఈనాడు లోకేష్‌కు అదేస్థాయిలో ప్రజలు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. లోకేష్‌ను చూడాలని, సమస్యలు చెప్పుకోవాలని, రేపు అధికారంలోకి వస్తే వారి సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తారని ఒక నమ్మకం, విశ్వాసాన్ని లోకేష్ కలుగచేస్తున్నారని, రాష్ట్రమంతా అదే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇదంతా చూసి జగన్, వైసిపి నాయకులలో ఓటమి భయం రెట్టింపు అయినట్టు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. యువగళం పాదయాత్ర పూర్తయితే వైసిపి మనుగడ ఉండదనేది జగన్‌రెడ్డి, ఆ పార్టీ నేతలకు అర్థమైపోయిందన్నారు. జగన్‌రెడ్డి పేరుకు బటన్ నొక్కి రూ 10వేలు ఇవ్వడం తప్ప అదే చేతితో అంతకు రెట్టింపుగా తిరిగి లాక్కుంటున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబంపై రూ 2లక్షల భారం మోపారని దుయ్యబట్టారు. పేద కుటుంబాలు బతకలేని పరిస్థితి జగన్ తెచ్చారని అన్నారు. పేదవాడు కష్టపడి సంపాదించిన డబ్బులను మద్యం రూపంలో జగన్‌రెడ్డి ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం మద్యంతో పేదల జీవితాలు బుగ్గిపాలు చేస్తున్నారని, విద్యుత్ బిల్లులు కూడా కట్టలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉందన్నారు. జగన్ సర్కారుపై తీవ్ర వ్యతిరేకత ఉండటం కారణంగానే యువగళం పాదయాత్ర విజయవంతంగా సాగుతుందని తెలిపారు. టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల కష్టాలు తీరుస్తామని, పెరిగిన ధరలను చంద్రబాబు అయితేనే తగ్గిస్తారనే నమ్మకంతో ప్రజలు ఉన్నారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు.

## కాంతారావుకు ఘననివాళి

చిలకలూరిపేట,డిసెంబర్2,ప్రభాతవార్త: నరసరావుపేట పట్టణంలో రాధా సుందర కళ్యాణ మండపంలో జరిగిన ప్రముఖ న్యాయవాది, కమ్యూనిస్ట్ నాయకుడు సిహెచ్‌ఎల్ కాంతారావు ప్రథమ



వర్ధంతి జరిగింది. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొని కాంతారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు

## కమ్మవారిపాలెంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన

చిలకలూరిపేట,డిసెంబర్3,ప్రభాతవార్త: మండలంలోని కమ్మవారిపాలెం గ్రామంలో శనివారం జరిగిన శ్రీ శీతలాంబ అమ్మవారి బొడ్డు రాయి ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రఘురాజు పాదయాత్రకు మర్రి రాజశేఖర్ సంఘీభావం



చిలకలూరిపేట ,డిసెంబర్2, ప్రభాతవార్త: సిఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని తిరుమలకు పాదయాత్ర చేపట్టిన విజయనగరం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చిలకలూరిపేట చేరుకున్న సంద ర్భంగా ఆయనను శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ కలిసి సంఘీభావం తెలియచేశారు.

## అసిస్ట్ సహకారంతో వాటర్ ప్లాంట్లు ప్రారంభం


చిలకలూరిపేట,డిసెంబర్2,ప్రభాతవార్త: పట్టణంలోని పురుషోత్తమపట్నంలో, నరసరావుపేట మండలంలోని పెట్లూరి వారి పాలెం గ్రామమందు ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ అసిస్ట్, డిఎస్‌వి చారిటబుల్ ఫౌండేషన్ ముంబైవారి సంయుక్త ఆర్థిక సహకారంతో వెయ్యి లీటర్ల సామర్థ్యం గల



రెండు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను శనివారం అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌వి ఛారిటబుల్ ఫౌండేషన్ తరుపున విక్రాంత్, జగదీష్, అజయ్, అసిస్ట్ అసోసియేట్ డైరక్టర్ జాష్టి విష్ణుప్రియ, అసిస్ట్ సిబ్బంది డేవిడ్, పురుషోత్తమపట్నం మరియు పెట్లూరివారి పాలెం గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్ట్ చేస్తున్న సేవలను వారు కొనియాడారు.

## మళ్లీ జగనే సిఎం కావాలని వైకాపా నేత గోపీపాదయాత్రకు సంఘీభావం

చిలకలూరిపేట,డిసెంబర్2,ప్రభాతవార్త: మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేపట్టిన పాదయా త్రలో శనివారం వైసిపి యువనాయకుడు విడదల గోపి పాల్గొని సంఘీభావం తెలిపారు. విజయనగరం జిల్లా నుండి తిరుమల తిరుపతికి మొత్తం 820 కిలోమీటర్లు, 43 రోజుల పాటు చేపట్టిన ఈ పాదయాత్ర 25వ రోజు పట్టణానికి చేరుకుంది. ఈ పాదయాత్రలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ వలేటి



వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపిపి దేవినేని శంకర్రావు, చిలకలూరిపేట రూరల్ మండల అధ్యక్షులు వేమలయ్య, కోటిరెడ్డి, కె సుందరరావు, బేరింగ్ మౌలాలి, పి చిన్నబాబు, జెసిఎస్ కన్వీనర్ తోట బ్రహ్మాస్వాములు, చింతారావు, రామారావు, యడవల్లి శ్రీను,దండా నాగేశ్వరరావు, కక్కెర శ్రీను, సైదావలి, మోషే, మరియు స్దానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావం తెలియచేశారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన

నరసరావుపేట, డిసెంబర్2 ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజ



రయ్యారు. ఈ సందర్భంగా వారు రైతులకు తమ సందేశాలు ఇచ్చారు. అల్లారివారిపాలెం గ్రామంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించటం సంతోషమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో ద్రవ జీవామృతంతో సూక్ష్మజీవులు అభి వృద్ధిచెంది పైరు ఏపుగా పెరుగుతుందని వివరించారు. అదే విధంగా చీడపీడలను తట్టుకుని వేరుశాతం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులు అధిక దిగుబడులు కోసం ఎరువులుక్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా వాడుతుండడంతో నేల కలుషితమవుతుందన్నారు. దీంతో దిగుబడులు భారీగా పడి పోతున్నాయనిపేర్కొన్నారు. అలా కాకుండా ప్రకృతి వ్యవసాయ పద్దతుల్లో వ్యవసాయం చేయటం వలన భూమిలో సారం పెరగటం, దిగుబడులు అత్యధికంగా రావటం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖధికారులతోపాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాస్థాయి బాలోత్సవం-7వేల మందితో పోటీలు

నరసరావుపేట, డిసెంబర్2 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాసాయి బాలోత్సవం (పిల్లల పండుగ) ఈ నెల 9,10వ తేదిలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటి అధ్యక్షులు ఆక్స్‌ఫర్డ్ రాజారెడ్డి శనివారం తెలిపారు. స్దానిక ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన తెలిపారు. నవంబర్ 30వ తేదితో బాలోత్సవాల ఎంట్రీల సమయం ముగిసిందన్నారు. ఇప్పటి వరకు 7వేల మంది బాల బాలికలు వివిధ సాంస్కృతిక పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆయన తెలిపారు. బాలోత్సవాలకు అనూహ్యస్పందన వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్దలకు చెందిన బాలబాలికలు తమ పేర్లు నమెదు చేయించుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు నిర్వాహక కమిటి ఇప్పటికే పూర్తి చేయటం జరిగిందన్నారు. స్దానిక పిఎన్‌సిఅండ్‌కేఆర్‌కళాశాల ఆవరణలో డిసెంబర్9న ఒకే సమయంలో నాలుగు వేదికలపై అకాడమిక్ ఈవెంట్లు జరుగుతాయన్నారు. 64 ఈవెంట్లలో జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజారెడ్డితో పాటు కమిటి సభ్యులుకట్టా కోటేశ్వరరావు, ఎంఎస్‌ఆర్‌కె ప్రసాద్, షేక్ గౌస్, కోయ రామారావు, షేక్ మస్తాన్‌వలి, లక్ష్మీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపిసిఆర్‌పిఎఫ్‌ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

నరసరావుపేట, డిసెంబర్2 ప్రభాతవార్త : ఏపిసిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్, జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు దమ్మాలపాడు గ్రామం జెడ్‌పి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పునూరి కృష్ణ కుమారి దిశ చట్టం గురించి బాలికలకు తెలిపారు. అదే విధంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. జిల్లా సెక్రటరీ లాజరు వినియోగదారుల హక్కుల గురించి సూచనలు చేసారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పల్నాడులో చైతన్య గోదావరి బ్యాంకు ద్వారా రైతులకు రూ.750 కోట్ల రుణాలు


రొంపిచర్ల, డిసెంబర్2 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు రైతులకు ఈ ఏడాది రూ.750కోట్ల రుణాలు అందించిందని కలెక్టర్ ఎల్ శివశంకర్ శనివారం తెలిపారు.



మండల కేంద్రమైన రొంపిచర్లలో బ్యాంకు శాఖను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా స్దానికులతో ఆయన మాట్లాడారు. జిల్లాలో జరిగే డిస్ట్రిక్ కన్సల్టేషన్ కమిటి మీటింగ్లో చైతన్య గోదావరి బ్యాంక్ పూర్తిగా సహకారం అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రైతులతో పాటు కౌలు రైతులకు రూ.12కోట్ల రుణాలు ఇవ్వటం అభినందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ లబ్దిదారులకు రూ. 12కోట్ల చెక్కును అందించారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మిచాంగ్ తుఫాన్‌తో విద్యుత్ సమస్యలు వస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలి

నరసరావుపేట టౌన్, డిసెంబర్2 ప్రభాతవార్త : మిచాంగ్ తుఫాను కారణంగా విద్యుత్ సమస్యలు ఎవైన ఏర్పాడితే తక్షణమే సమాచారంతమ శాఖకు చెప్పాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాసరావు శనివారం కోరారు. టోల్‌ఫ్రీ నెంబర్ 1912, 9491052195 నెంబర్‌లకు తమ ఇబ్బందులు చెప్పాలని ఆయన సూచించారు. తుఫానుతో విద్యుత్ తీగాలు తెగిపోవడం, స్తంభలు



పడిపోవడం, ట్రాన్సాఫర్మర్ల వద్ద ఫీజులు పోవడం జరిగితే తమకు తెలపాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రామైన నరసరావుపేట విద్యుత్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.

## వైఎంసిఎ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

చిలకలూరిపేటటౌన్,డిసెంబర్2,ప్రభాతవార్త : పట్టణంలోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌నందు వైఎంసిఎ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కొమరవల్లిపాడు సొసైటీ చైర్మన్ కొండవీటి ఆంజనేయులు, వైసిపి నాయకులు తాళ్ల అంజిరెడ్డి, వైఎంసిఎ అధ్యక్షులు చుక్కా విన్సెంట్‌పాల్, కార్యదర్శి పులిపాటి కెనడి, కె రామ్మోహన్, సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్ డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ ఎస్‌యం భాషా, రోటరి డైరక్టర్ అలంగార్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఓటు నమోదుపై ప్రదర్శన

చిలకలూరిపేటటౌన్,డిసెంబర్2,ప్రభాతవార్త: పట్టణంలో ఓటు నమోదు ర్యాలిని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, తహసిల్దార్ జి సుజాత, ఎన్నికల అధికారులు పాల్గొని ఓటు హక్కు గురించి, ఓటు నమోదు గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామానాయుడు, రెవెన్యూ సిబ్బంది, ఎయంజి విద్యార్థిని, విద్యార్దులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కాగా ర్యాలిని తొలుతగా ఎయంజి నుండి కుమ్మరి కాలనీ మీదుగా పాత సంత, ఎన్‌ఆర్‌టి సెంటర్ మీదుగా తిరిగి ఎయంజి వరకు నిర్వహించారు.

## మహబూబ్ సాహెబ్‌కు ఘననివాళి

చిలకలూరిపేట,డిసెంబర్2,ప్రభాతవార్త: ఎపి రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ డేరక్టర్ షేక్ దరియావలి తం డ్రి షేక్ మహబూబ్ సాహబ్ మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ శనివారం దరియావలి ఇంటికి వెళ్లి మహబూబ్ సాహెబ్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం షేక్ దరియావలిని, కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు భక్షు మేస్త్రీ, వేటపాలెం సుభాని, జిలాని, అడ్వకేట్ మహబుల్లా, సుభాని తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, ఎపి ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరక్టర్ మల్లెల రాజేష్ నాయుడు, వైసిపి కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొని మహబూబ్ సాహెబ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

## కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నా క్యాంటీన్ సేవలు

చిలకలూరిపేట,డిసెంబర్2,ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్ సేవలు నిర్విరామంగా కొనసాగుతునా న్నయి. శనివారం కళ్యాణి సెంటర్‌లో నిర్వహించిన అన్నక్యాంటిన్ వద్ద 630 మందికి భోజన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి బుచ్చిబాబు,తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఉదయ్ శంకర్‌సింగ్ తదితరులు పాల్గొని తమ సేవలు అందించారు.

## నవయుగ కవి చక్రవర్తి జాషువా : కలెక్టర్

రొంపిచర్ల, డిసెంబర్2 ప్రభాతవార్త : నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిశ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్‌లు అన్నారు. శనివారం నెల నెలా సాహిత్య మేళ కార్యక్రమం స్దానిక టౌన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న కలెక్టర్ ఎల్ శివశంకర్ పల్నాడు జిల్లా నుండి ఎందరో కవులు, గొప్ప రచయితలు సాహితి సేవలు అందించారని తెలిపారు.

## 31వార్డులో బాబు షూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ

నరసరావుపేట టౌన్, డిసెంబర్2 ప్రభాతవార్త : పట్టణంలోని 31వార్డులో బాబు షూరిటి-భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లివారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మాజీ సిఎం చంద్రబాబు ప్రకటించిన పథకాలను, మిని మేనేఫెస్టోను స్దానికులకు వివరించారు. అనంతరం డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ వైకాపా పాలన అంతా అవినీతిమయంగా ఉందన్నారు. రాష్ట్రంలోనూ. స్దానికనియోజకవర్గంలోనూ ప్రజలకు ఎటువంటి మంచి జరగలేదని ఆయన విమర్శంచారు. ప్రభుత్వ శాఖలను వినియోగించుకుని అవినీతి చేస్తునా న్నరని, 40ఎళ్ల దోపిడీ చేసారని ఆరోపించారు. రాజకీయం అంటే లాభాలు అర్జించే ఖరీదైన వ్యాపారంగా భావిస్తూ పాలన చేస్తున్నారని ఈసందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్దానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్‌స్టార్‌కృష్ణ స్మారక పాటలతో మ్యూజికల్ నైట్


నకరికల్లు, డిసెంబర్2 ప్రభాతవార్త : సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్దంతిని పురస్కరించుకుని ఆల్ ఇండియా కృష్ణ-మహేష్‌బాబు అభిమానులఆధ్వర్యంలో ఈ నెల 16న గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మ్యూజికల్ నైట్ జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని న్యాయవాది మర్రి వెంకట సుబ్బారెడ్డి, ఎండి పర్వేజ్, ఎండి ఫారూఖ్‌బాబు, ఎస్‌కె షంషీర్ అలీ, తదితరులు శనవారం అవిష్కరించారు. అభిమానుల అత్మీయ కలయికతో పాటు కృష్ణ పాటలతో మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సినీ సంగీత ప్రియులు, కృష్ణ ఫ్యాన్స్ పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నిర్వహకులు విజ్ఞప్తి చేసారు.

## జూడో పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

రొంపిచర్ల, డిసెంబర్2 ప్రభాతవార్త : రాష్ట్రస్దాయి సబ్ జూనియర్ బాల బాలికల జూడో పోటీలకు పల్నాడు జిల్లా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జూడో సంఘం కార్యదర్శి సాయిరాం, శివకృష్ణ శనివారం తెలిపారు. ఏపి సబ్ జూనియర్ బాల బాలికల ఛాంపియన్ షిప్ ఈనెల9 నుండి 11తేదిన చిత్తూరు జిల్లా శ్రీనివాసస్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లా నుండి జట్టు ఎంపిక కోసం 3వ తేది ఆదివారం నరసరావుపేట డిఎస్సీ స్టేడియం నందు సెలక్షన్స్ ఏర్పాటు చేసామని వారు తెలిపారు. అర్హత కలిగిన వారిని బరువు ఆధారం గా ఎంపిక చేసి పోటీలు జరుపుతామని పేర్కొన్నారు. పాల్గొనే వారు ఆధార్‌కార్డు, జనన దృవీకరణ పత్రం జిరాక్స్ తీసుకుని రావాలని జి ల్లా సెక్రటరీ జి సాయిరాం తెలిపారు.

## 'నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా'

రొంపిచర్ల, డిసెంబర్2 ప్రభాతవార్త : నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిశ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్‌లు అన్నారు. శనివారం నెల నెలా సాహిత్య మేళ కార్యక్రమం స్దానిక టౌన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో



ముఖ్యఅతిధులుగా పాల్గొన్న కలెక్టర్ ఎల్ శివశంకర్ పల్నాడు జిల్లా నుండి ఎందరో కవులు, గొప్ప రచయితలు సాహితి సేవలు అందించారని తెలిపారు. అదే విధంగా జిల్లాలో కవులు, కళాకారులను తగిన ప్రోత్సాహం తమ వైపు నుండి అందిస్తామని కలెక్టర్ ఎల్ శివ శంకర్ ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లా చరిత్రలోనటులు, కవులు, రచయితలు తమ కంటూ ప్రత్యేక స్దానలు పొందటం జరిగిందన్నారు. యువత చదువుతో పాటు రచన, నటన రంగాలలో తమ పాత్రను పోషించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అదే విధంగా గుర్రం జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి తొలుత నివాళి తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి, బిఆర్ సుషీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పశర్లపాడు సర్పంచ్‌గా హసన్ ప్రమాణ స్వీకారం



మాచర్ల, డిసెంబర్ 2 ప్రభాత వార్తః రెంట చింతల మండలం పశర్లపాడు గ్రామ సర్పంచ్‌గా హసన్ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా ఉండి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు చర్యలు : కలెక్టర్

బాపట్ల,డిసెంబర్2,ప్రభాతవార్త : సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సంబందిత శాఖల అధికారులు,మండల స్థాయి అధికారులతో వీక్షణా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ రక్తహీనత రహిత జిల్లాగా బాపట్లను అభివృద్ధిలోకి



తీసుకురావాలన్నారు. అందుకోసం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరకు బాపట్ల జిల్లాలో ప్రత్యే యాప్ రూపొందించామన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిదిలో కార్యకర్తల పర్యవేక్షణ పెరగాలన్నారు.రక్తహీనత,పోషణ లోపంతో బాధపడేవారు బాపట్ల జిల్లాలో ఉండరాదన్నారు. చిన్నారులు,గర్భిణీలు,కౌమార దశ బాలికలలో రక్తహీనత పోషణ లోపం నివారించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. హిమోగ్లోబిన్ శాతం10నుంచి 14 గ్రాముల వరకు ఉండేలా చర్యలు తీసుకో వాలన్నారు. దాని ద్వారామాతృ శిశు మరణాలు అరికట్టవచ్చునన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లక్ష్యం అన్నారు. చిన్నారుల ఎదుగుదల చక్కగా ఉండాలని ఆయన సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా విద్య,,వైద్యం ,పోషకాహారం ప్రతి ఒక్కరికి అందాలన్నారు. అర్హులైన ప్రజలందరికి లబ్ధి చేకూరినప్పుడే సుస్థిరాభివృద్ధి సాధించగలమన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోగలమని ఆయన వివరించారు.ఉచితంగా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోనేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ,డీఈవో రామారావు,మహిళా శిశు సంక్షేమశాఖ పిడి ఉమా,మండలస్థాయిలో ఎంపిడివోలు,తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు :జెసి

పొన్నూరు.డిసెంబర్2,ప్రభాతవార్త : పోలింగ్ కేంద్రాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి గనియా అధికారులను ఆదేశించారు.పొన్నూరు పట్టణంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ భవన స్థానంలో నూతన భవన నిర్మాన పనుల నిమిత్తం తహశీల్దార్,టౌన్ ప్లానింగ్,ఆర్అండ్‌బి అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ గనియా ఎస్ఎస్ఆర్ 2023లో భాగంగా స్పెషల్ క్యాంపైన్ డే ను పురస్కరించుకుని పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి బిఎల్వో రిజిస్టర్ నిర్వహణ పై బూత్‌లెవల్ అధికారులతో సమీక్షా



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్షన్ క్లెయిమ్స్ డిసెంబర్9లో గా పూర్తి చేయాలన్నారు. స్పెషల్ క్యాంపైన్ డే రోజు ఓటరు అవసరమైన ఫారం-6,7ఫారాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బిఎల్వో రిజిష్టరు అప్డేట్ చేసుకుని ఉండాలన్నారు. ఒక డోర్ నెంబర్లో 10 కన్నా ఎక్కువ ఓటర్లు ,జీరోడోర్ నెంబర్లు ,డెత్ ఓటర్లు వంటి సమస్యలు పై విచారణ జరిపి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు మంచినీరు,ర్యాంప్,టాయిలెట్స్,ఫ్యాన్స్ మొదలగున్నవి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకో వాలాని మున్సిపల కమీషనర్‌ను ఆదేశించారు.క్యాంపైన్ వద్ద బూత్ లెవల్ ఏజంట్లును కూడా ఓటరు జాబితా విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పదకములో బియ్యంలో పోషక పదార్థాలు పో కుండా చూడాలన్నారు. పిల్లలకు మెన్యూలో ప్రకారం ఆహారాన్ని అందించడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.పిల్లలకు కోడిగుడ్లు అందించాలన్నారు.పాఠశాల్లోని 9వ తరగతి విద్యార్థులతో పాఠ్యాంశాల గురించి ప్రశ్నలు అడిగి వారి పురోగతి గురించి స్వయంగా పరిశీలించారు.పాఠశాల్లలో మౌళిక సదుపాల కు అవసరమైన లైట్స్ ,ఫ్యాన్స్ నివేదిక పంపించాలన్నారు. పొన్నూరు తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్ నాథ్,మున్సిపల్ సయీం అహ్మద్,టౌన్‌ప్లానింగ్ అధికారులు,రెవిన్యూ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

బాపట్ల,డిసెంబర్2,ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి తీవ్ర తుఫాన్‌గా మారనున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు.స్థానిక జిల్లా పోలీస్‌ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్లకు ఈశాన్య దిశలో 710 కిలో మీటర్ల దూరంలో



బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర వాయుగుండం డిసెంబర్ 3వ తేదికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉన్నందున సముద్ర తీరం వెంబడి నివసిస్తున్న ప్రజలు పోలీస్,రెవిన్యూ అధికారులు సూచించిన విధంగా సురక్షిత ప్రాంతాలకు ,తుఫాను షెల్టర్ కు వెల్లాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళరాదన్నారు. సముద్ర తీరం బీచ్‌ల వద్దకు పర్యాటకులు ఎవ్వరూ రావద్దని ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని,అవసరమైన ప్రాంతాలలో సహాయక శిభిరాలు,పునరావాస కేంద్రాల గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులనుఆదేశించారు.ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఈదురు గాలులకు రోడ్లపై విరిగి పడే చెట్లను,కరెంట్ స్తంభాలను వెంటనే తొలగించి ప్రయాణాన్ని ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా చేయడానికి సంబందిత సామగ్రి వాహనాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఉద్ధృతంగా నది పరివాహక ప్రాంతాలలో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలన్నారు. ఇతర శాఖ అధికారులతో సమన్వయంతో ఉంటూ ఎప్పటి కప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ దానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే ఉన్న ప్రజలను రక్షించడానికి పోలీస్‌శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఎటువంటి పరిస్థితులనైనా ధీటుగా ఎదుర్కొని సహాయక చర్యలు అందించడానికి ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. అత్యవసర పరిస్థితులలో తక్షణ సహాయం కొరకు డయల్ 100,112,పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8333813228,లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారాన్ని అందించాలని ఆయన సూచించారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ ..టీడీపీతోనే సాధ్యం

కొల్లిపర,డిసెంబరు 2 ప్రభాతవార్త: భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీతోనే సాధ్యమని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలం అత్తోట యాదవపాలెంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.మాజీమంత్రి ఆలపాటి స్థానిక టీడీపీ నాయకులైన రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ నేతలు గుడిబండి గోవర్ధనరెడ్డి,దర్శి జీవరత్నం,టీడీపీ జిల్లా



కార్యదర్శి కంచర్ల అమృతరాజు,కఠారి ఆంజనేయులు,దాసరి నర్సయ్యలతో కలసి కార్యక్రమం ప్రారంభించారు.అత్తోట యాదవపాలెం గ్రామ వీధులలో ప్రతి ఇంటికీ వెళుతూ భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ చేస్తూ జగన్‌రెడ్డి చేస్తున్న అరాచక పాలన ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాశక పాలనకు చరమగీతం పాడాలన్నారు.అవినీతి వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపుదామన్నారు. నాయకులు వరికూటి నాగరాజు,దేశబోయిన పోతురాజు,అల్లాభక్షు పఠాన్,యర్రు కృష్ణార్జున,ఆళ్ళ సురేష్‌రెడ్డి,తుల్లిమిల్లి అమ్మారావు,జనసేన నాయకులు దివ్వెల ఏడుకొండలు,యర్రు శ్రీరామచంద్రమూర్తి,బొమ్ము శివారెడ్డి,చల్లా సుధాకర్,తుల్లిమిల్లి శివయ్య,బొంతా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త

## పేదలు అభివృద్ధి దిశగా అడుగులు వేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

బాపట్ల,డిసెంబర్2,ప్రభాతవార్త : నిరుపేదలంతా అభివృద్ధి దిశగా అడుగులు వేయడమే కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని వికసిత్ భారత్ సంకల్పయాత్ర రాష్ట్ర నోడల్ అధికారి రాహుల్ మాలిక్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మండలోని చెరువు జమ్ములపాలెం గ్రామంలో సంచార వాహనం శనివారం పర్యటించింది.అ వాహనానికి అధికారులంతా ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య



అతిధిగా పాల్గొన్న రాష్ట్ర నోడల్ అధికారి రాహుల్ మాలిక్ ముందుగా మేమంతా దేశాభివృద్ధికి కట్టుబడి ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు.చిన్నారుల నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేకస్టాల్స్‌ను పరిశీలించారు.కేంద్రప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన తిలకించారు.శిశువులకు అన్నప్రాసనం,గర్భిణీలకు సంప్రదాయ బద్దంగా శ్రీమంతాలు నిర్వహించారు.అయుష్మాన్‌బారతి కార్డులు లబ్దిదారులకు అందించారు. ప్రజా ప ంపిణి వ్యవస్థ పథకాల అమలు తీరుని ఆయన వివరాలు అడిగితెలుసుకున్నారు.జాతీయస్థాయి హాకీ క్రీడల్లో మూడవస్థానం సాధించిన ఇద్దరు క్రీడాకారులు,జాతీయ మెరిట్ పరీక్షలు ప్రథమస్థానం సాధించిన సు ప్రజ లకు శాలువాలు కప్పి సన్మానించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. సంకల్ప యాత్ర కొనసాగే గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. వివిధ కారణాలతో మిగిలిపోయిన అర్హులందరికి పథకాలు అందించాలని ఆయన సూచించారు.17 కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల కొరకు అమలు జరుగుతున్నాయన్నారు.క్షేత్రస్థాయిలో అధికారులుచిత్త శుద్ధితో పనిచేయాలని అదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి.రవీందర్,డిపిఒ డి.రాంబాబు,ఆడిఆర్డిఎ పిడి బి.ఆర్జున్‌రావు,అనుబంధశాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లను అభివృద్ధి చేస్తా: వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల,డిసెంబర్2,ప్రభాతవార్త : ఒక్కసారి గెలిపించండి బాపట్ల నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తా,అని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరే ంద్రవర్మ అన్నారు.మీమాటే నా బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 9వ వార్డు యస్‌టి కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శనివారం ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్ధిగా



పోటీచేసేందుకు చంద్రబాబు తనకు అవకాశం ఇచ్చారన్నారు. మీ అమూల్య మైన ఓటును వేసిగెలిపించాలని కోరారు.తాను శాసన సభ్యునిగా గెలిచిన అనంతరం బాపట్ల నియోజకవర్గంలో ఏవిధమైన సమస్యలు లేకుండా పరిష్కరిస్తానన్నారు. బాపట్లను బంగారు బాపట్లగా చేసుకునేందుకు కృషి చేస్తానన్నారు. నారా చంద్రబాబు నాయుడుని రాజకీయ కక్షతో జైలుకుపంపారన్నారు. 52 రోజులు ఆయనరిమాండ్‌లో ఉన్నా ఒక్క అధారం కూడా చూపించలేకపోయారన్నారు. నిజాయితిగా ఉండి ప్రజలకు సేవచేద్దాం అనుకున్న వ్యక్తి పై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు.వైసిపి ప్రభుత్వం దళితులకు ఎంతోఅన్యాయం చేసిందన్నారు. రాబోయే కాలంలో టిడిపి అధికారంలోకి రాగానే 9వ వార్డు యస్‌టికాలనీ వాసులకుసైడు9 కాల్వలు,కమ్యూనిటి హాల్,స్మశానం, మంచినీటికుళాయి కనెక్షన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. మాయ మాటలు చెప్పె నైజం నాదికాదన్నారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటువేసి అరాచక వైసిపి పాలనకు తగిన

## బుర్రిపాలెం నుండి తెనాలి వైకుంఠపురానికి తెదేపా పాదయాత్ర



తెనాలి, డిసెంబర్ 2, ప్రభాత వార్త : బుర్రిపాలెం తెలుగుదేశం పార్టీ శ్రేణులు చంద్రబాబుకు బెయిల్ వస్తే వైకుంఠపురంలో మొక్కులు చెల్లించుకుంటామని మొక్కుకున్న మొక్కులను శనివారం తీర్చుకున్నారు. ఈ క్రమంలో బుర్రిపాలెం నుండి గ్రామంలోని పలువురు మహిళలు తెలుగుదేశం నాయకులు పాదయాత్రగా తెనాలి వైకుంఠపురం దేవస్థానానికి నడిచి వచ్చి వారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను

## 'ఆలపాటి' వ్యాఖ్యలు ఆక్షేపణీయం: వైకాపా

తెనాలి, డిసెంబర్ 2, ప్రభాత వార్త : స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శివాజీచౌక్‌లో రోడ్డు ప్రక్కన టిఫిన్ సెంటర్ నడుపుకునే కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలకు ఆ సెంటర్లో ఆ కుటుంబ సభ్యులు వ్యవహరించిన తీరుకు వైసిపి నాయకులకు ఎటువంటి సంబంధం లేదని వాస్తవాలు పూర్తిగా తెలుసుకోకుండా విఖ్యాత కలిగిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ తమపై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం తగదని ఛైర్‌పర్సన్ భర్త వైఎస్ఆర్‌సిపి నాయకులు తాడిబోయిన రమేష్ అన్నారు. శనివారం శివాజీచౌక్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో తమ దృష్టికి వచ్చిన వాస్తవ పరిస్థితులను మీడియాకు వివరించారు. 5వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రఘురామ్ టిఫిన్ సెంటర్ వారిని నెలకు రూ.12వేలు డిమాండ్ చేసినట్లుగా చేసిన ఆరోపణలు వాస్తవం లేదన్నారు. గతవారం రోజులుగా మురుగు



కాల్వలల్లో వ్యవర్ధాలను తొలగించే కార్యక్రమాన్ని కార్మికులు చేపట్టిన క్రమంలో శివాజీచౌక్‌లో కాల్వల్లో పేరుకుపోయిన పూడికను తీయించే విషయంలో తాము కలుగజేసుకున్నామని ఆ సమయంలో కాల్వపైన ఏర్పాటు చేసిన టిఫిన్ బండి వల్ల కాల్వలో చెత్త పేరుకుపోతున్న విషయాన్ని గుర్తించి బండిని తొలగించాలని సూచించడం జరిగిందన్నారు. అయితే గత కొంత కాలంగా అదే సెంటర్‌లో ఉన్న ఆటో స్టాండ్ వారికి టిఫిన్ బండి వారికి వివిధ అంశాల్లో చోటు చేసుకున్న విధానాలను ఉద్దేశ్యపూర్వకంగా తమపై అభియోగాలకు ఉపయోగించారని అన్నారు. ఈ విషయంలో 5వార్డు కౌన్సిలర్ కలుగజేసుకుని ఆ ప్రాంతంలో కాకుండా మరో ప్రక్క ఏర్పాటు చేసుకోవాలని చెప్పాడం తప్ప డబ్బులు డిమాండ్ చేసిన విధానం లేదన్నారు. అలా డబ్బులు డిమాండ్ చేసి ఉంటే గత రెండున్నరేళ్ళుగా 5వవార్డు కౌన్సిలర్‌గా వ్యవహరిస్తున్న రఘురామ్ ఎంత డబ్బులు వసూలు చేసి ఉండాలని వారు ఎంత ఇచ్చి ఉండాలని ప్రశ్నించారు. ఎప్పుడూ లేని తప్పుడు ఆరోపణలను తమపై చేశారని ఇది ఉద్దేశ్య పూర్వకంగా వారి ద్వారా ఎవరో చేయించారని రమేష్ ఆరోపించారు. శివాజీచౌక్‌లో సైడ్ కాల్వలపై ఉన్న ఆక్రమణలను తొలగించే విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని రమేష్ వివరణ ఇచ్చారు. నిజం నిద్రలేచో లోపల అబద్ధం ఆరు ఆమడలు ప్రయాణం చేస్తుందని విధంగా ఈ అంశం ప్రజల్లోకి వెళ్ళిందని వాస్తవాలను ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పలువురు వైసిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలోనే వైశ్యులకు రాజకీయ గుర్తింపు

### టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు 'ఈదర'



తెనాలి, డిసెంబర్ 2, ప్రభాత వార్త : వైశ్యులకు తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో రాజకీయంగా ఎటువంటి గుర్తింపు లభించలేదని వెల్లంపల్లి శ్రీనివాస్ వ్యాఖ్యానించడం అర్ధరహితం, హాస్యస్పదమని ఈ విషయంలో తెలుగుదేశం వాణిజ్య విభాగం చర్చకు సిద్ధంగా ఉందని మీరు సిద్ధమా అంటూ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ఈదర వెంటపూర్ణచంద్ సవాల్ విసిరారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం హయాంలో వైశ్యులకు కీలకమైన పదవులు కల్పించడంలో విశేషంగా కృషి చేసిందని అందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయని ఈ విషయంలో తమ పార్టీ నాయకుడు దూండీ విసిరిన సవాల్‌కు వెల్లంపల్లి సిద్ధమేనా అంటూ ప్రశ్నించారు. తెనాలి నియోజకవర్గం అంశాన్ని ప్రస్తావిస్తూ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో, అంతకు ముందు తెలుగుదేశం హయాంలో నియోజకవర్గంలో, పట్టణంలో ఆర్యవైశ్యులకు ఇచ్చిన ప్రాధాన్యతను అంశాల వారీగా వివరించారు. ఎవరి మెప్పుకోసమో ఏదో మాట్లాడితే ప్రజలు నమ్మేస్తారనుకోవడం భ్రమే అవుతుందన్నారు. విజయవాడలో ఈ అంశంపై చర్చకు సిద్ధమై విజయవాడ వస్తున్నామని మీరు సిద్ధమేనా అంటూ మీరు సిద్ధం కావాలంటూ సవాల్ విసిరారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకుని వ్యాఖ్యలు చేయాలని ఈదర వెంకట పూర్ణచంద్ వెల్లంపల్లికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, ఫజల్‌ఖాన్, బాబా రహీమ్, మీసాల మహేష్, ఈదర శ్రీను, జాస్తి సత్యనారాయణ, సోను, పాల్గొన్నారు.

## 'వరి పంటను వెంటనే కోత కోయండి'

తెనాలి, డిసెంబర్ 2, ప్రభాత వార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతవరణంలో చోటు చేసుకుంటున్న మార్పులను దృష్టిలో ఉంచుని రైతులు పక్వానికి వచ్చిన వరి పంటను తక్షణమే కోత కోయడం అవసరమని ఈ క్రమంలో వ్యవసాయాధికారులు సూచించే సూచనలు పాటించాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా వనరుల కేంద్రం పిడి శ్రీరామాంజనేయులు వివరించారు. మండలంలోని బుర్రిపాలెం, సంగంజాగర్లమూడి గ్రామాల్లో శనివారం గ్రామీణ విత్తన పథకం క్రింద రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం పిడి శ్రీరామాంజనేయులు



ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ స్వయంగా విత్తనాలను తయారు చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. వరి పంట కోతలను త్వరిత గతిన పూర్తి చేసుకోవాలన్నారు. అల్పపీడనం కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికాణి రాజవంశీ, మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్, వీఎఎలు గోపినాథ్, ప్రజ్ఞనాన్, మోహన్, గ్రామీణ విత్తన పథకం రైతులు పాల్గొన్నారు.

## విజయబాబుకు 'ఆలపాటి' అభినందన

తెనాలి, డిసెంబర్ 2, ప్రభాత వార్త : వేమూరు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగుదేశం పార్టీ





పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబులు పాల్గొని విజయబాబుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధిగా విజయబాబు మెరుగైన విధానాలతో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. అదే విధంగా మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు విజయబాబు అభిమానులు విజయబాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో శుభాకాంక్షలు తెలిపారు.

## 'రైతులు అప్రమత్తంగా ఉండాలి'

తెనాలి, డిసెంబర్ 2, ప్రభాత వార్త : పక్వానికి వచ్చిన వరి పంటలో గింజగట్టిపడి కోతకు సిద్ధంగా ఉన్న వరిని సత్వరమే కంబైండ్ హార్వెస్టర్ యంత్రాన్ని ఉపయోగించి వచ్చి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతంలో వర్షానికి తడవకుండా ఆరబెట్టుకోవడంలో రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని మండల వ్యవసాయాదికారి జి.ప్రేమ్‌సాగర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో రైతులు తగినన్ని టార్పాలిన్, పాలిదిన్ పట్టాలను పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవడం, తుఫాన్ తీరం చేరిన తరువాత ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వరి పంట కోసి పనులు చేలోనే ఉండే పరిస్థితుల్లో తక్షణమే పనలను కట్టలు కట్టి గూడుకుప్పలు పోసి వర్షం నుండి పంటను తడవకుండా చూసుకోవాలని తడిసిన పనలలో మొలకలు రాకుండా ఐదు శాతం ఉప్పునీటి ద్రావణం పిచికారిపై ముందస్తుగా దిగువ శ్రేణి క్షేత్ర సహాయకులు అవగాహన కల్పించాలని

## తెనాలి వార్డుల్లో ముమ్మరంగా 'బాబు ష్యూరిటీ' కార్యక్రమం

తెనాలి, డిసెంబర్ 2, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఏజెండా ప్రజల్లోకి తీసుకువెళ్ళే కార్యచరణలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం





శ్రేణులు వివిధ వార్డుల్లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. శనివారం పట్టణంలోని 1వ వార్డుల్లో ఈదర వెంకట పూర్ణచంద్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి సూపర్ 6 పథకాలను వివరిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న వాస్తవ పరిస్థితులను తెలియజేస్తూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. అదే విధంగా 12వ వార్డులో, 8వ వార్డు, 17వ వార్డులో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాని న్ని ఆయా వార్డుల బాధ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగా నరసింహా, రమ్య, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## 'పాలకుల చట్ట వ్యతిరేక విధానాలను లీగల్‌గా ఎదుర్కొంటాం': 'తాడిబోయిన'

తెనాలి, డిసెంబర్ 2, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో చట్టాన్ని అతిక్రమించి వ్యవహరిస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు మోపుతూ అరాచక పాలన కొనసాగిస్తున్నారని చట్ట వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న తీరును తెలుగుదేశం లీగల్ సెల్ ద్వారా



న్యాయపరంగానే ఎదుర్కొంటామని ఈ విషయం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళనున్నట్లు సీనియర్ న్యాయవాది టిడిపి నాయకులు తాడిబోయిన శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం టిడిపి లీగల్ సెల్ నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు పలు అంశాలను వివరించారు. జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు అవినీతి, చట్ట వ్యతిరేక విధానాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు అంశాలు రూపకల్పన చేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా రానున్న ఎన్నికల్లో ఎపి హైట్స్ జగన్ అనే విషయాలను వైసిపి పాలకులకు అర్ధమయ్యే విధంగా ప్రజాభాగస్వామ్యంతో ఉద్యమిస్తామని అన్నారు. లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మద్ది మల్లిఖార్జునరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజల పక్షాన ప్రశ్నించే టిడిపి నేతల గొంతు నొక్కే విదంగా అక్రమ కేసులు పెడుతున్న క్రమంలో వాటిపై న్యాయపరమైన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కనక రాంబాబు, కిలారి అనిత, జగదీశ్వరి, లలిత, వెంకటేశ్వరరావు, కిషోర్, రవి, కొండలు తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం ఉన్నవారికి షరతులు లేకుండా పెన్షన్ అందించాలి

పొన్నూరు,డిసెంబర్ 2 ప్రభాతవార్త: ఎలాంటి షరతులు లేకుండా కనీసం 40 నుండి 100 శాతం అంగవైకల్యం కలిగినటువంటి వారికి షరతులు లేకుండా కేటగిరీల ప్రకారం కాకుండా పెన్షన్ రూ.5000 అందించాలని ప్రెసిడెంట్ ఎం.సాంబశివరావు అన్నారు.శనివారం పొన్నూరు పట్టణంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సాంబశివరావు మాట్లాడుతూ వికలాంగ కుటుంబాలకు 200 యూనిట్ల వరకు విద్యుత్ను ఉచితంగా



అందించాలన్నారు.వికలాంగుల జీవనోపాధి కొరకు రూ.2 లక్షల వరకు బ్యాంకుల ద్వారా ఋణ సౌకర్యం కల్పించాలన్నారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ ప్రణతికి అందజేసారు సెక్రెటరీ రాంబాబు నాయక్,ట్రెజరర్ షేక్ సుభాని పాల్గొన్నారు.

## 10న ప్రేమ విందును జయప్రదం చేయండి

పొన్నూరు,డిసెంబర్ 2 ప్రభాతవార్త: హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిడుబ్రోలు శాంతోమ్ కరుణాలయం అనాధ ఆశ్రమం నందు ఈ నెల 10 వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు ఏర్పాటు చేయుచున్న ప్రేమ విందును జయప్రదం చేయాలని పొన్నూరు అర్బన్ సిఐ అల్తాఫ్ హుస్సేన్ కోరారు.స్థానిక మార్కెటింగ్ కమిటీ యార్డు ఆవరణలో శనివారం కరపత్రాన్ని ఆయన



విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంధ సంస్థ వారు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు.హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంధ సంస్థ అనాథలకు పండ్లు పంపిణీ,అన్నదాన కార్యక్రమాల ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారన్నారు.హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు రాజా మాట్లాడుతూ 10 వ తేదీన జరిగే ప్రేమ విందు కార్యక్రమంలో పొన్నూరు అర్బన్ సిఐ అల్తాఫ్ హుస్సేన్,డాక్టర్ ప్రేమ్నాథ్,డాక్టర్ శివకుమార్,డాక్టర్ కీర్తి,వల్లా వెంకట్రామిరెడ్డి,హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తదితరులు పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో అభిమానులు,శ్రేయోభిలాషులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన

## ఓటర్ల నమోదుపై ప్రత్యేక శిబిరాల నిర్వహణ


యడ్లపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త : రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశానుసారంగా శనివారం మరియు ఆదివారం రెండురోజులు మండలంలోని 57 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓట్ల నమోదు, సవరణలకు సంబంధించి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ సందర్భంగా అయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించటం జరిగిందని మండల అసిస్టెంట్ ఓటరు



అధికారి మరియు తహశీల్దార్ వైవిబి కుటుంబరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని మైదవోలు, లింగారావుపాలెం, సొలస గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను అకస్మిక తనిఖీ నిర్వహించటం జరిగిందని, స్దానిక బిఎల్ఓలు యొక్క రిజిస్టర్లను, విచారణ వివరాలను పరిశీలించటం జరిగిందన్నారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి అదేశాలను సారంగా అదివారం ప్రత్యేక క్యా ంపులు నిర్వహించటం జరుగుతుందని, 18సంవత్సరాల వయస్సుదాటిన నూతన ఓటర్లను తప్పనిసరిగా నమోదు చేసి వారి అందరికీ తప్పకుండా ఓటు హక్కు కల్పించాలి అని ఓటు విలువను ఓటర్లకు ఈ శిబిరాల ద్వారా అవగాహన తెలియజేయాలని తెలిపారు. శనివారం 57పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన ప్రత్యేక శిబిరాల్లో మొత్తం 68దరఖాస్తాలు అందజేశారు. ఇందులో ఫారం 6లు 41, ఫారం 7లు 11, ఫారం 8లు 16 ఉన్నాయని తెలిపారు.

## పొగ మంచుతో నిండిన జాతీయ రహదారి

యడ్లపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త : జాతీయ రహదారి 16వ నెంబరుపై నిత్యం వేలసంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. అయితే పొగమంచు కారణంగా చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని వాహనదారులు వాపోతున్నారు. నిత్యం ఏదోఒకచోట ప్రమాదాలు



చోటుచేసుకుంటున్నాయి. కార్తీక మాసం కావటంతో తెల్లవారుజాము నుండే మంచు తీవ్రత ఏర్పడి అది ఉదయం 10గంటలవరకు ఉండటంతో అటు వాహనదారులే కాకుండా గ్రామాలలో సామాన్య ప్రజానీకం ఒకింత ఇబ్బంది వ్యక్తంచేస్తున్నారు. పగటిపూట ఉష్ణోగ్రతలు తీవ్రస్దాయిలో పడిపోవటంతో ఉదయం నుండే ప్రారంభించవలసిన పనులు వాయిదాపడక తప్పటం లేదని అంటున్నార.

## క్రీడాకారులకు ఏకరూక దుస్తులు పంపిణీ....

వినుకొండ,డిసెంబర్2,ప్రభాతవార్త: బీ ద చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని చీకటీగలపాలెం మోడల్ స్కూల్ నందు క్రీడాకారులకు ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పలువురు సంస్థ ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు



విద్యతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, సంస్థ సభ్యులు పాపసాని సురేష్, చిన్నకొండ మల్లికార్జునరెడ్డి, కొర్ని విజయభాస్కర్రెడ్డి, అంజిరెడ్డి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షాస్వాములకు సద్ది వితరణ....

వినుకొండ,డిసెంబర్2,ప్రభాతవార్త: నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామానికి చెందిన అయ్యప్ప, శివ, భవాని మాలధారణ చేసిన స్వాములు సంయుక్తంగా పట్టణంలోని మార్కాపురం రోడ్డులోని అయ్యప్పస్వామి దేవస్థానం నందు స్వాములకు సద్ది వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో మాల ధరించిన స్వాములకు



సద్ది ఏర్పాటు చేయడం ఎంతో పుణ్యప్రదం అన్నారు. నియమ,నిష్ఠలతో కొనసాగే అయ్యప్ప దీక్ష అత్యంత పవిత్రమైనదని తెలిపారు. కార్యక్రమంలో ఐనవోలు గ్రామానికి చెందిన దీక్షాస్వాములు, వారి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఏకరూక దుస్తులు పంపిణీ....

వినుకొండ,డిసెంబర్2,ప్రభాతవార్త: బీ ద చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని చీకటీగలపాలెం మోడల్ స్కూల్ నందు క్రీడాకారులకు ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పలువురు సంస్థ ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు



విద్యతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి, సంస్థ సభ్యులు పాపసాని సురేష్, చిన్నకొండ మల్లికార్జునరెడ్డి, కొర్ని విజయభాస్కర్రెడ్డి, అంజిరెడ్డి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవరసిద్ధి వినాయక సహిత గౌరీ కేదారేశ్వర దేవాలయం శంకుస్థాపన

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 2,ప్రభాతవార్త : మాతృశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక నల్లపాడు రోడ్డులోని హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీవేంకటేశ్వరస్వామి గుడి ఎదుట శ్రీవరసిద్ధి వినాయక సహిత శ్రీగౌరీ కేదారేశ్వర దేవాలయం తాళ్ళాయపాలెం శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివస్వామి వారి స్వహస్తాలతో శంకుస్థాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు.తొలుత ప్రధాన అర్చకులు కొండూరి మల్లికార్జున శాస్త్రి నేతృత్వంలో వేదపండితులచే నడింపల్లి జానకీ శైలన



విజయప్రసాద్,చాపవరపు అనంతలక్ష్మీ గోపాల్రెడ్డి దంపతులచే శాస్త్రయుక్తంగా పూజలు,హోమాలు గావించారు.పశ్చిమ శాసనసభ్యులు మద్దాళి గిరి ముఖ్యఅతిథిగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీశివస్వామి అనుగ్రహ భాషణం చేస్తూ కార్తీకమాసం పార్వతీ పరమేశ్వరులకు అత్యంత ప్రీతిపాత్రమని వరసిద్ధి వినాయక సహిత శ్రీగౌరీ కేదారేశ్వరస్వామి వార్ల దేవస్థానం త్వరితగతిన పూర్తి చేసుకొని విశేష పుణ్యక్షేత్రంగా వర్ధిల్లుతుందని ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్టీ నడింపల్లి విజయ్ప్రసాద్ దేవాలయంతో పాటు గోశాల,వృద్ధుల ఆశ్రమం,వేద పాఠశాల వధాన్యుల సహకారంతో నిర్మించబోతున్నట్లు తెలియజేశారు.కార్యక్రమంలో కోట సత్యనారాయణ,గూడూరు వెంకటేశ్వరరావు,గుండు సుబ్రహ్మణ్యం,కటకంశెట్టి కోటేశ్వరరావు,వణుకూరి సాంబిరెడ్డి,నగర ప్రముఖులు భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

## కాలుష్యంపై అవగాహన

గుంటూరు విద్య,డిసెంబర్ 2,ప్రభాతవార్త : స్థానిక చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌడవరంలోని శ్రీవేంకటేశ్వర బాలకుటీర్ పాఠశాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత స్కూల్ అవరణలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కాలుష్య




నియంత్రణపై అవగాహన కార్యక్రమం,పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివిధ రకాల కాలుష్యం వాటివల్ల ప్రకృతికి,మానవాళికి భవిష్యత్తు తరాలకి కలిగే నష్టాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జె.సుబ్బారావు హాజరై,భావి భారత పౌరులమైన మనం కాలుష్యాన్ని నియంత్రించేందుకు కార్యక్రమాలు చేపట్టడం ఎంతో ముఖ్యమని తెలియజేశారు అని ప్రిన్సిపల్ తెలిపారు.ఈ కార్యక్రమానికి పాఠశాల సెక్రటరీ,కరసా ్పండెంట్ మరుధ్వతి హాజరై ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## స్టెమ్లో న్యాయవాదుల దినోత్సవ వేడుక

గుంటూరు విద్య,డిసెంబర్ 2,ప్రభాతవార్త : భారత మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకొని న్యాయవాదుల దినోత్సవ వేడుక స్టెమ్ పాఠశాల్లో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ భరత్రెడ్డి,హైకోర్టు న్యాయమూర్తులు కె.రవితేజ ముఖ్యఅతిథులుగా పాల్గొని డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రవితేజ మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ గొప్పతనాన్ని గురించి వివరించి,విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని మ్యాథ్స్,సైన్స్లతో పాటు సోషల్



సబ్జెక్టుల్లో కూడా రాణించాలని,సమాచార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అప్పుడే ఉత్తమ పౌరులుగా తీరి ్చదిద్దబడతారని తెలియజేశారు.ఫాదర్ భరత్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు డాక్టర్లు,ఇంజనీర్లే కాదు లాయర్లు కూడా తయారవ్వలని లాయర్లే దేశాభివృద్ధికి ఎంతో దోహదపడతారని తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులతోపాటు వైస్ ప్రిన్సిపాల్ జయశీలి,ఉపప్రధానోపాధ్యాయులు రమాదేవి,మోనికా లు పాల్గొన్నారు.

## సబ్జూనియర్లో కేశవరెడ్డి గిత్తలు ప్రథమం

దుర్గి, డిసెంబర్ 2, ప్రభాతవార్త : ధర్మవరం శ్రీహరిహర బాలనాగేంద్రస్వామి తిరునాళ్ళ సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న ఎడ్ల బండలాగు పోటీలు రెండవ రోజు శనివారం సబ్జూనియర్ విభాగంలో జరిగాయి. నంద్యాలజిల్లా పెద్దకొట్టాలగ్రామానికి చెందిన బోరెడ్డి కేశవరెడ్డి ఎడ్లజత 3337.01 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నాయి. దుర్గికి చెందిన కెవిఆర్ బుల్స్ కటకం వెంకటేశ్వర్లకు చెందిన ఎడ్ల జత 3100 అడుగుల దూరం లాగి ద్వితీయ బహుమతిని గుంటూరు జిల్లా కొండబాలవారిపాలెం గ్రామానికి చెందిన పి.చౌదరిబుల్స్ గూడవల్లి లక్ష్మీ దీక్షిత్ చౌదరి, రెంటచింతలకు చెందిన పియస్ఆర్ బుల్స్ పి.ఈశ్వరి ప్రవీణ్యాదవ్



సంయుక్త ఎడ్లజత 3001.09 అడుగుల దూరం లాగి తృతీయ స్థానంలో నిలువగా గుంటూరు జిల్లా లింగాయపాలెం గ్రామానికి చెందిన ఎల్లం సాంబశివరావు ఎడ్లజత 3000 అడుగుల దూరం లాగి నాల్గవ బహుమతిని, గుంటూరు జిల్లా కొండపాటూరి గ్రామానికి చెందిన కాకాబుల్స్ పోతిన లక్ష్మీచౌదరి ఎడ్లజత 2643.03 అడుగుల దూరం లాగి ఐదవ బహుమతిని దక్కించుకున్నాయి. గుంటూరు జిల్లా నాగులపాడు గ్రామానికి చెందిన ఆళ్ళ మోహన్రావు, పాటిబండ్ల శ్రీనివాసరావు ఎడ్లజత 2503 అడుగుల దూరం లాగి 6వ స్థానంలో నిలువగా, ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం బురుజుపల్లి గ్రామానికి చెందిన యరమల సోహిత్రెడ్డి ఎడ్లజత 2500 అడుగుల దూరం లాగి 7వ బహుమతిని దక్కించుకున్నాయి. ఎడ్ల విజేతల యజమానులకు నగదు బహుమతులను అందచేశారు. న్యాయ నిర్ణేతలుగా పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి, గూడ శ్రీనివాసరెడ్డిలు వ్యవహరించారు.

## ఓటర్ల జాబితాలో తప్పులను సరిచేయాలి: తహసీల్దార్ దానియేలు

గురజాల, డిసెంబర్ 2 ప్రభాతవార్త: ఓటరు జాబితాలోని తప్పులను సరిచేయాలని తహసీల్దార్ దానియేలు సూచించారు. గురజాల నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేసి బీఎల్వోలకు పలు సూచనలు చేశారు. 18 యేళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈనెల 5వ తేదీలోగా సరిచేసిన ఓటర్ల జాబితాను అందించాలన్నారు. ఆదివారం కూడా స్పెషల్ క్యాంపేన్ నిర్వహించాలన్నారు.



ఓట్ల విషయంలో సమాచారం కావాల్సిన వారు ఆదివారం పోలింగ్ బూత్ల వద్ద తీసుకోవచ్చన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## 'సంక్షేమ పథకాలు ప్రజలకు చేరటమే ప్రభుత్వ ధ్యేయం'

విజయపురిసౌత్, డిసెంబరు 2 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని మాచర్ల మండలం లచ్చంబావి గ్రామంలో నిర్వహించారు. మాచర్ల మండల పరిషత్ అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు ముందుగా గ్రామంలో వైకాపా జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామం లోని ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, నవరత్నాలను



వివరించారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా చేకూరిన ప్రయోజనాలను తెలిపారు. జగనన్నను మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లుస్వామి, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ ఛైర్మన్ బూడిద సైదులు, జేసీఎస్ మండల వైకాపా కన్వీనరు శేరెడ్డి వీరారెడ్డి, ఓరుగంటి జయప్రకాశ్రెడ్డి, ఉప ఎంపీపీ సుజాత కోటిరెడ్డి, శంకర్నాయక్, వైకాపా మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చిన్న వెంకయ్య, ఎంపీటీసీ రంగానాయక్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వలంటీర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ ఖోఖో పోటీలకు కారంపూడి విద్యార్థి ఎంపిక

కారంపూడి, డిసెంబరు 2 ప్రభాతవార్త: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత నెల నవంబరులో చిత్తూరు జిల్లాలోని బంగారుపాలెంలో జరిగిన అండర్-14 ఖో-ఖో బాలుర విభాగంలో కారంపూడి బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి బి.రెయిన్ పాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివ తెలిపారు. రెయిన్పాల్ ఈ నెల 4వ వారం నుండి ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగే జాతీయ స్థాయి ఖో-ఖో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జె.శ్రీనివాసరావు, బి.స్వర్ణరాజులు



తెలిపారు. పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ గోపి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికై ఎంఈఓకు వినతి

కారంపూడి, డిసెంబరు 2 ప్రభాతవార్త: విద్యాశాఖ సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఆంధ్రప్రదేశ్ సర్వశిక్ష అభియాన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జేఏసీ) ఆధ్వర్యంలో ఈ నెల 4న ఆవేదన దీక్ష, 11వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిపై ఎంఈఓ కార్యాలయ ఎంఆర్సీ సిబ్బంది, సీఆర్పీలు, ఐఈఆర్టీఉ, పీటీఐలు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ప్రతినెలా ఒకటో తేదీన



వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎంఈఓకి మెమోరాండం అందజేశారు.

## మృతులపేరున్న ఉన్న ఓట్లను తొలగించండి: బ్రహ్మారెడ్డి

### తహశీల్దారుకు వివరాలు అందజేసిన బ్రహ్మారెడ్డి

కారంపూడి, డిసెంబరు 2 ప్రభాతవార్త: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 2, 3 తేదీల్లో జరగనున్న స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గ తెదేపా ఇన్ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి తహశీల్దారు శ్రీనివాస్ యాదవ్ను కలిసి మండలంలోని అన్ని బూత్లలో చనిపోయిన, డబల్ ఎంట్రీ, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను అందజేశారు. విచారణ జరిపి



చర్యలు తీసుకోవాలని కోరారు. గత పదేళ్లుగా మరణించచిన వారి ఓట్లు తొలగించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎన్నికల కమిషన్ జనాభాను బట్టి ఓట్ల శాతం నిర్ణయించడంతో చనిపోయిన, డబల్ ఎంట్రీ ఓట్లు తొలగించి కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికి అవకాశం కల్పించాలన్నారు. చాలామందికి వేర్వేరు బూత్లలో రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని తహశీల్దారు దృష్టికి తీసుకెళ్లారు. తహశీల్దారు స్పందిస్తూ డేటాను పరిశీలించి బీఎల్ఓలతో విచారణ జరిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు పంగులూరు అంజయ్య, మాజీ ఉప ఎంపీపీ పంగులూరు పుల్లయ్య, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్యాదవ్, చప్పిడి రాము, కోదాటి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్జాని, తుపాకుల రత్తయ్య, యూనిట్ ఇన్ఛార్జిలు కర్నాటి మహేష్, మంచి సైదులు, చంటి, మీరావలి, బూత్ కన్వీనర్లు వెంకటేష్, బాలూనాయక్, హరికృష్ణ, యేసుబాబు, దుర్గారావు, బత్తుల హరి, గుడిపాటి పున్నయ్య, జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 22న శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ




## అయోధ్యలో భారీగా ఏర్పాట్లు
## హాజరుకానున్న ప్రధాని మోడీ

**అయోధ్య,డిసెంబరు 2 :** యావత్తు భారతదేశం ఎంతో అసక్తి ఎదురు చూస్తున్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో చేపట్టిన రామమందిరం ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. ప్రాణపతిష్టాపన కార్యక్రమానికి మొత్తం 6,000 మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. యావత్తు భారత దేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఉత్తర ప్రదేశ్‌లోని ఆయోధ్యలో చేపట్టిన రామ మందిరం ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. జనవరిలో ఈ ఆలయం భక్తులకు అందుబాటులోకి రానుంది. పదిరోజుల పాటు జరిగే ప్రతిష్ఠ ఉత్సవాలు వచ్చే ఏడాది జనవరి16న ప్రారంభమవుతాయి.ఆలయ గర్భగుడిలో రాముని విగ్రహ ప్రతిష్ఠను 2014 జనవరి 22 మధ్యాహ్నం 12.45-1.00గంట మధ్య నిర్వహించనున్నట్టు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్ఠాప మహోత్సవానికి ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఇక ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమానికి మొత్తం 6,000 మంది ప్రముఖులు ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ పోస్టు ద్వారా అందరికీ ఆహ్వానాలు పంపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పూజారులు, దాతలు సహా దేశంలోని పలువురు రాజకీయ నాయకులు సహా మొత్తం 6,000 మంది అతిథులకు ఆహ్వానం పంపినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న పలువురు పూజారులు, సాధువులేకాదు, ప్రధాని మోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సహా అగ్ర రాజకీయ నాయకులు కూడా జనవరి 22న జరిగే వేడుకుల్లో పాల్గొననున్నారు. అయోధ్య సాధువులు అతిథులను సాదరంగా ఆహ్వానించనున్నారు. మరో వైపు రామమందిర ప్రారంభత్సవం సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జనవరి2024లో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో అఖండ రామాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలను నిర్వహించనుందని వారు వెల్లడించారు. మరోవైపు ఆలయ నిర్మాణ పనులుకూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది చివరికల్లా పూర్తవుతాయని రామజన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ఇప్పటికే తెలిపింది.

**15 కల్లా అయోధ్యలో అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధం**

అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామాలయం ప్రారంభోత్సవానికి ముందే అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రయాన్ని సిద్ధంచేయనున్నట్లు యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్ తెలిపారు. శనివారం ఆయన అయోధ్యలోనిర్మాణ కార్యక్రమాలను సమీక్షించిన తర్వాత మాట్లాడుతూ మొదటిదశ అంతర్జాతీయ విమానాశ్రయం ఈనెల 15వ తేదీకి సిద్ధం అవుతుందని, ఈ ఎయిర్ పోర్టును మర్యాద పురుషోత్తం శ్రీరాం అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరుపెడుతున్నట్లు తెలిపారు. ఈ విమానాశ్రయంలో బోయింగ్ 737, ఎయిర్‌బస్ 319, ఎయిర్‌బస్ 320 విమానాలను కూడా లాండింగ్ అయ్యేందుకు వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్రపౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి మేజర్‌జనరల్ వికెసింగ్‌లు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించిన మొత్తం డిజిటల్ నివేదికలను కేంద్ర మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రధాని మోడీ చూపించిన ప్రత్యేక శ్రద్ధ వల్లనే అయోధ్యలో రామమందిర నిర్మాణం శరవేగంగా సాగుతున్నదని అన్నారు. నవీన భారతావనికి కొత్త అయోధ్య ఇకపై కనిపిస్తుందని అన్నారు. అయోధ్యలో ఇప్పటివరకూ చిన్నపాటి ఎయిర్‌పోర్టు మాత్రమే ఉందని, ఇపుడు 821 ఎకరాల్లో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధం అవుతున్నదని అన్నారు. అయోధ్య సందర్శకులకు అనువైన మౌలికవసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా హనుమాన్‌గర్హి ప్రాంతంలో సిఎం ఆరతి, దర్శన్‌పూజలు నిర్వహించారు. హనుమాన్ గర్హితోపాటు రామ్ లల్లా విగ్రహాలకు ప్రముఖులందరూ పూజలు నిర్వహించారు.



## ఆదిత్య-ఎల్1లో రికార్డయిన సౌరగాలులు
### ఫొటో షేర్ చేసిన ఇస్రో

**బెంగళూరు,డిసెంబరు 2 :** సూర్యుడిని అధ్యయనంచేసేక్రమంలో లాగ్రాంజ్ పాయింట్‌కు చేరువవుతున్న 'ఆదిత్య-ఎల్1'.. సౌర గాలులను రికార్డు చేసింది. ఆ ఫొటోలను ఇస్రో సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు రోదసిలోకి దూసుకెళ్లిన 'ఆదిత్య-ఎల్1' తన ప్రయాణంలో మరో రాయిని అందుకుంది. ఈ ఉపగ్రహంలోని ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ తన ఆపరేషన్స్‌ను ప్రారంభించిందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తాజాగా వెల్లడించింది.ఈ పేలోడ్‌లోని రెండు పరికరాలు పరిశోధనలను విజయవంతంగా కొనసాగిస్తున్నాయిని, ఇవి సౌరగాలులను అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఈ ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్‌లో రెండు పరికరాలు ఉన్నాయి. ఇందులోని సూపర్ థర్మల్ అండ్ ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రో మీటర్‌ను సెప్టెంబరు10న, సోలార్ విండ్ అయాన్ స్పెక్ట్రో మీటర్‌ను నవంబరు 2న యాక్టివేట్ చేశారు. ఈ రెండు తమ కార్యకలాపాలను సజావుగా సాగిస్తున్నాయని ఇస్రో తమ తాజా ప్రకటనలో వెల్లడించింది. స్విస్‌లో ఉన్న రెండు సెన్సర్లు 360 డిగ్రీల్లో తిరుగుతూ పనిచేస్తున్నాయి. ఇవి నవంబరులోని రెండు తేదీల్లో సోలార్ విండ్ ఆయాన్లు, ప్రైమరీ ప్రోటాన్స్, అల్ఫా పార్టికల్స్‌ను విశ్లేషించినట్లు ఇస్రో తెలిపింది. ఈ సెన్సర్ సేకరించిన ఎనర్జీ హిస్టోగ్రామ్‌ను పరిశీలించిన తర్వాత ప్రోటాన్, ఆల్ఫా పార్టికల్స్‌లో కొన్ని వైవిధ్యాలు ఉన్నట్లు గుర్తించామని ఇస్రో పేర్కొంది. ఈ తాజా విశ్లేషణతో.. సౌర గాలులు లక్షణాలపై సుదీర్ఘంగా నెలకొన్న ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు దొరికే అవకాశముందని ఇస్రో వివరించింది. అంతేగాక, సౌర గాలుల్లో అంతర్లీనంగా ఉండే ప్రక్రియలు, భూమిపై అవి ఎలాంటి ప్రభావం చూపుతాయనే విషయంపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపింది. ఇక, లాంగ్రాంజ్ పాయింట్ వద్ద చోటు చేసుకునే కరోనల్ మాస్ ఎజెక్షన్‌పై ఓ అవగాహనకు రావచ్చని వెల్లడించింది.

సూర్యుడిపై అధ్యయనం కోసం ఈ ఏడాది సెప్టెంబరు 2న నింగిలోకి దూసుకెళ్లిన 'ఆదిత్య-ఎల్1'తన ప్రయాణంలో దాదాపు చివరి దశను చేరుకుంది. ఈ ఉపగ్రహాన్ని ఎల్1 పాయింట్ ఎల్1లో ప్రవేశపెట్టేందుకు నిర్వహించాల్సిన విన్యాసాలు వచ్చే ఏడాది జనవరి 7వ తేదీ నాటికి పూర్తవుతాయని ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. భూమి నుంచి 15 లక్షల కి.మీ దూరంలో ఉన్న లాంగ్రాంజ్ పాయింట్-1 చేరాక.. దాని కక్ష్యలో పరిభ్రమిస్తూ ఆదిత్య-ఎల్1 సూర్యుడిని అధ్యయనం చేస్తుంది.



## భారత్-బంగ్లా సరిహద్దుల్లో
## చొరబాటుదారులు 716 మంది అరెస్టు

**త్రిపుర, డిసెంబరు 2:** త్రిపురలోని భారత్-బంగ్లాదేశ్ సరిహద్దులో ఈ యేడాది 716 మందిని అరెస్టు చేశారు. చొరబాటుదారుల్లో 112 రోహింగ్యాలు, 319 మంది బంగ్లాదేశీయులు ఉన్నారని సరిహద్దు భద్రతా దళం అధికారి పేర్కొన్నారు. బిఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా త్రిపుర ఫ్రాంటియర్ హెడ్‌క్వార్టర్స్‌ను ఉద్దేశించి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆర్కే సింగ్ మాట్లాడారు. గతేడాది ఈశాన్య రాష్ట్రాలతో అంతర్జాతీయ సరిహద్దు దాడి అక్రమంగా 150 మంది బంగ్లాదేశీయులు, 160 మంది భారతీయులు, 59 మంది విదేశీయులు ఉన్నారన్నారు.

2023లో 319 మంది బంగ్లాదేశీయులు, 112 మంది రోహింగ్యాలు, 285 మంది భారతీయులను పట్టుకున్నారు. ఈ యేడాది బిఎస్ఎఫ్ రూ. 23.12 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. బంగ్లాదేశ్‌తో బిఎస్ఎఫ్ సరిహద్దు గార్డులకు మంచి సంబంధాలుఉన్నాయి. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు తగినస్థాయిలో క్రమం తప్పకుండా చర్చలు జరుపుతున్నాయి. బంగ్లాదేశ్‌తో త్రిపుర 856 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును పంచుకుంటుంది.

## 'ట్రాక్.. హంట్.. కిల్..'
## యుద్ధం ఆగినా.. ఇదే మంత్రం!



**జెరూసలెం,డిసెంబరు 2 :** వివిధ దేశాల్లో తలదాచు కుంటున్న హమాస్ ఉగ్రవాద సంస్థలోని కీలక నేతల్ని మట్టుబెట్టేందుకు ఇజ్రాయెల్ సరికొత్త వ్యూహాన్ని అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఇజ్రాయెల్-హమాస్ పరిస్థితులు ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. ప్రపంచ దేశాల ఒత్తిడితో ఒక వేళ గాజాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని విరమించినా.. హమాస్ ఉగ్రవాద సంస్థలోని కీలక నేతలను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఈ విషయంలో ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు.. పూర్వపు ప్రధాని గోల్డా మెయిర్ అడుగు జాడల్లో నడుస్తున్నట్లు తెలుస్తుంది. అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇజ్రాయెల్ శత్రువులను అంతం చేసేందుకు గోల్డా మెయిర్ 'ఆపరేషన్ రేత్ ఆఫ్ గాడ్' పేరుతో ఆపరేషన్ చేపట్టారు. తాజాగా నెతన్యాహు కూడా వివిధ దేశాల్లో ఉన్న హమాస్ కీలక నేతలను ఏరివేసేలా తమ దేశ నిఘా సంస్థ మొసాద్‌కు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం వెలువరించింది. నేతన్యాహు ఆదేశాల మేరకు మొసాద్ కూడా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

హమాస్‌లో కీలక నేతలు ఎవరు? వాళ్లు ఏయే దేశాల్లో ఉంటూన్నారు?తదితర వివరాలు ఇప్పటికే నేతన్యాహు దగ్గర ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా హమాస్‌లోని కీలక నేతలంతా తుర్కియే, లెబనాన్, ఖతార్ దేశాల్లో ఉంటున్నారు. అక్కడి నుంచే కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. వాళ్లను మట్టుబెట్టేందుకు ట్రాక్.. హంట్.. కిల్ (అనుసరించు.. వేటాడు.. చంపు) అనే సూత్రాన్ని ఇజ్రాయెల్ పాటిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఇజ్రాయెల్ అనుసరించబోయే వ్యూహంపై మొసాద్ మాజీ డైరెక్టర్ ఎఫ్రైమ్ హేలెవి ఆందోళన వ్యక్తం చేసినట్లు వాల్‌స్ట్రీట్‌పేర్కొంది. అలాంటి ఆనాలోచిత చర్యలు తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని, ఇజ్రాయెల్ దేశాన్ని మరింత అస్థిరపరుస్తాయని ఆయన హెచ్చరించునట్లు సమాచారం. ప్రపంచ వ్యాప్తంగా హమాస్ లక్ష్యాలను నిర్మూలించేందుకు ప్రయత్నిస్తే.. ఇజ్రాయెల్‌కు ముప్పు తప్పదని ఆయన అభిప్రాయపడినట్లు వాల్‌స్ట్రీట్ వెల్లడించింది. "ప్రపంచ వ్యాప్తంగా హమాస్ మూలాలను అంతమొందిచాలనుకోవడం ప్రతీకారం తీర్చుకోవడమే తప్ప.. తమ లక్ష్యాన్ని సాధించినట్లు కాదు అని హేలెవి పేర్కొన్నారు. హిట్‌లిస్ట్‌లో ఉన్నద వీళ్లే: 60 ఏళ్ల ఇస్మాయిల్ హనియే గతంలో పాలస్తీనా ప్రధానమంత్రిగా సేవలందించారు.

2017లో హమాస్ పొలిటికల్ బ్యూరో అధిపతిగా ఎన్నికయ్యారు. 2006లో అతడు ప్రధానిగా ఉన్న సమయంలో విషంపూసిన లేఖను ఆయనకు పంపి ..అంతమొందించేందుకు కుట్ర జరిగింది. ప్రస్తుతం హమాస్ కార్యకలాపాలకు దూరంగా తుర్కియే-ఖతార్ మధ్య ప్రాంతంలో ఉంటున్నట్లు సమాచారం. హమాస్ మిలటరీ విభాగానికి మహ్మద్ డెయిఫ్ అధ్యక్షుడు. ఇతడిని అంతమొందించేందుకు ఇజ్రాయెల్ ఇప్పటి వరకు దాదాపు 6 సార్లు ప్రయత్నించి విఫలమైంది. అమెరికా రూపొందించిన అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో 2015 నుంచి ఇతడి పేరు ఉంది. అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన మారణహోమం సమయంలో బయటపడిన వాయిస్ మెసేజ్‌లో మాట్లాడింది ఈయనేనని ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. ప్రస్తుతం ఇతడు ఎక్కడ ఉన్నాడని స్పష్టంగా తెలియక పోయినా.. గాజాస్ట్రిప్‌లోనే ఉంటూ ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొంటున్నట్లు ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. 61ఏళ్ల యహ్యా సిన్వార్ .. హమాస్ మిలటరీ విభాగం బ్రిగేడ్స్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. 2017లో గాజాలోని హమాస్ విభాగానికి సిన్వార్ అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. దాదాపు 23 ఏళ్లకు పైగా ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న ఇతడు .. 2011లో విడుదలయ్యాడు. ఫ్రాన్స్-ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షలిత్‌ను అపహరించిన హమాస్ ఉగ్రవాదులు. అతడిని అప్పగించాలంటే సిన్వార్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఇజ్రాయెల్ అప్పగించింది. ఖలేదా మషల్ ...హమాస్ పొలిట్ బ్యూరో వ్యవస్థాపక సభ్యుడు 2017 వరకు పొలిట్ బ్యూరో ఛైర్మన్‌గానూ వ్యవహించాడు. ప్రస్తుతం ఇతడు ఖతార్‌లో ఉన్నట్లు ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. 1997లో జోర్డాన్ వెళ్లిన ఇతడిపై మొసాద్ ఏజెంట్లు హత్యాప్రయత్నం చేశారు. కెనడా టూరిస్టుల వేషంలో వెళ్లి అతడి కళ్లలోకి ప్రమాద కరమైన స్ప్రే కొట్టడంతో కోమాలోకి వెళ్లిపోయాడు. అతడిని కిడ్నాప్ చేసిన మొసాద్ ఏజెంట్లు రహస్యప్రదేశంలో బంధించారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటర్ జోక్యం చేసుకోవడంతో .. ఆసయంలో మొసాద్ చీఫ్‌గా ఉన్న డానీ విరుగుడు మందుతో జోర్డాన్ రాజధాని అమ్మన్‌కు వెళ్లాల్సి వచ్చింది. మరోవైపు వందలాది మంది ఉగ్రవాదుల ఫొటోలు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం గోడలపై ఉన్నాయని, వాళ్లందరినీ ఎట్టిపరిస్థితుల్లోనూ విడిచిపెట్టేది లేదని రక్షణశాఖ మంత్రి యోవ్ గల్లాంత్ చెప్పడం వాల్‌స్ట్రీ జర్నల్ కథనానికి మరింత బలం చేకూరుస్తోంది.

## రైటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లోనే
## ఆర్బిట్రేషన్ వ్యవస్థ: ఉపరాష్ట్రపతి



**న్యూఢిల్లీ,డిసెంబరు 2 :** దేశ ఆర్బిట్రేషన్ వ్యవస్థ రిటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అన్నారు. ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో శనివారం.. జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అర్హులైన ఇతరులకు అవకాశాలు కల్పించడం లేదన్నారు. దేశ ఆర్బిట్రేషన్ వ్యవస్థ రిటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లో ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ అన్నారు. ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఈవ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు మనం అత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం వచ్చిందని, అవసరమైన మార్పులు చేయాలన్నారు. అవసరమైతే చట్టాలను సైతం మార్పు చేయాలన్నారు. దేశంలో ఉన్నతంగా రిటైర్డ్ జడ్జిలకు ఆర్బిట్రేషన్ వ్యవస్థపై ఇంత బలమైన పట్టు ఏదేశంలోనూ, మరే ఇతర వ్యవస్థలోనూ లేదని అన్నారు. కార్యక్రమానికి హాజరైన సుప్రీం కోర్టు సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌ను ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. ఒక వ్యక్తి ఈ దేశ న్యాయవ్యవస్థలో పెనుమార్పులు తెస్తున్నారని, ఆయే దేశప్రధాన న్యాయమూర్తి అంటూ కితాబిచ్చారు.

కార్యక్రమంలోపాల్గొన్న సిజెఐ ఆర్మిట్రేషన్ వ్యవస్థలో వైవిధ్యం కొరవడిందని.. రిటైర్డ్ న్యాయమూర్తిలు ఈ రంగంలో ఆధిపత్యం చెలాయిస్తున్నారన్నారు. దీనిపై వైస్ ప్రెసిడెంట్ స్పందిస్తూ.. ఆయనకు (సిజెఐకి) సెల్యూట్ చేస్తున్నా నని.. ఇతర అర్హులైన వారిని విస్మరిస్తున్నారన్నారు. సిజెఐ చేసిన ఈ ప్రకటన తనకు చిరకాలం గుర్తుండిపోతుందని, మధ్యవర్తిత్వ ప్రక్రియకు బలం చేకూరుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు. భారత్‌లో తగినంత సంఖ్యలో అర్హత ఉన్న వ్యక్తులు ఉన్నారని.. కానీ వారు ఆర్బిట్రేషన్ వ్యవస్థలోకి ఎంపికవడం లేదన్నారు.

## అంతర్జాతీయ మారిటైమ్ సంస్థకు భారత్ ఎన్నిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** అంతర్జాతీయ మారిటైమ్ సంస్థ పాలకమండలికి భారత్ రెండోసారి ఎన్నికయింది. లండన్‌లో జరిగిన ద్వైవార్షిక సమావేశంలో జరిగిన ఎన్నికల్లో భారత్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయింది. అంతర్జాతీయ సముద్ర రవాణా వాణిజ్యం ఉన్న పది దేశాల్లో భారత్ కూడా ఉంది. ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, స్పెయిన్, స్వీడన్, యునైటెడ్ అరబ్ దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. బ్రిటన్‌లోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైసామి మాట్లాడుతూ ఈ ఎన్నిక ప్రపంచ మారిటైమ్ కార్యకలాపాలకు భారత్ చిత్తశుదద్ధిని స్పష్టంచేస్తోందని అన్నారు. అంతర్జాతీయ సమాజం భారత్‌కు అందిస్తున్న మద్దతుకు ఆయన ధననయవాదాలు చెప్పారు. ఐఎంఒ మండలి కేటగిరిబిలో భారత్ నిరంతర సేవలు అందిస్తున్నదన్నారు. సత్వర అభివృద్ధి, విస్తరణ వంటి వాటితోపాటు దేశీయ షిప్పింగ్ రంగంనుంచి గ్లోబల్ మారిటైమ్ కార్యకలాపాలు మరింతగా విస్తరించేందుకు వీలుకలుగుతుందని దొరైసామి చెప్పారు. జలవనరుల రంగంలో ఐఎంఒ అత్యున్నతస్థాయి సంస్థగా నిలుస్తోంది. అంతర్జాతీయ వాణిజ్యం, రవాణ వంటి ఇతర అన్ని మారిటైమ్ కార్యకలాపాలను నియంత్రిస్తోంది. ప్రతిసారి సమావేశాలు ఐఎంఒ కేంద్రకార్యాలయం లండన్‌లో సమావేశం అవుతాయి. మొత్తం 175 దేశాలు ఈ సంస్థలో సభ్యత్వం కలిగి ఉన్నాయి. మరో మూడు అసోసియేట్ సభ్యదేశాలు కూడా ఉన్నాయి. కేంద్రకార్యాలయంలో జరిగే వార్షిక సమావేశాల్లోనే 40 మంది సభ్యులతోకూడిన మండలిని వచ్చే రెండేళ్లకాలానికి ఎన్నుకుంటుంది.

## దేశంలో కరోనా తాజా కేసులు-88
### మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 88 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,02,103కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,407మంది కోలుకోగా 396 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,300కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,942కి చేరగా,80,23,367మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,961కి చేరింది.అందులో 68,35,654 మంది కోలుకున్నారు. 72,043 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,936కి చేరింది.అందులో 40,48,569మంది కోలుకున్నారు. 40,359 మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,744కి చేరింది. అందులో 35,72,667మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,504మందికి కరోనా సోకింది. 21,21,731మంది కోలుకున్నారు. 23,715మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,543కి చేరింది.అందులో 21,04,986మంది కోలుకున్నారు.

## ఎథిక్స్ కమిటీ సిఫారసుల లీక్‌పై
## అఖిలపక్ష భేటీలో విపక్షం ఫైర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈనెల 4వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం పార్లమెంటు భవనం లైబ్రరీ హాలులో నిర్వహించారు. మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, ప్రహ్లాద్‌జోషిలతోపాటు వివిధ పక్షాల నాయకులు ఈసమావేశంలో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలు సజావుగా సాగాలని ఇందుకు విపక్షాలు పూర్తిస్థాయిలో సహకరించాలని మంత్రులు విజ్ఞప్తిచేసారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం, ఐపిసి సిఆర్పీసీ చట్టాల్లో మార్పులుచేస్తున్న బిల్లులు పార్లమెట్‌లో ప్రవేశపెట్టేందుకు వస్తున్నాయి. అంతేకాకుండా సమావేశంలో టిఎంసి సభ్యులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. తమ పార్టీ ఎంపి మహువామైత్రిపై క్రమశిక్షణ వేటును ఎథిక్స్ కమిటీ సిఫారసు చేసిందన్న వార్తలు లోక్‌సభలోప్రవేశపెట్టడానికి ముందే మీడియాకు ఎలా లీక్ అయ్యాయని ఎంపిలు డెరెక్ ఓబ్రెయిన్, కాంగ్రెస్ నేత ఆధిర్‌రంజన్ చౌదరిలు ప్రశ్నించారు. లోక్‌సభలో చర్చకురాకముందే మీడియాకు లీక్ కాకుండా చర్యలుచేపట్టాల్సింది పోయి ఎలా లీక్‌చేసారని ప్రశ్నించారు. ఎథిక్స్ కమిటీ తాజా నివేదిక ఇప్పటికే మీడియాలో ప్రచురించారని, కొందరు ఎంపిలు సస్పెన్షన్ అవుతారని ఆ నివేదికలో సిఫారసుచేసినట్లు మీడియా కథనాలు వచ్చాయన్న అంశాన్ని గుర్తుచేసారు. ఉభయసభల్లో చర్చించిన తర్వాత మాత్రమే సభాధ్యక్షులకు ఈ నివేదికపై చర్యలు తీసుకునే హక్కు ఉంటుందని ఎంపి ఓబ్రెయిన్ చెప్పారు.

అలాగే ఐపిసి, సిఆర్పిసి,సాక్ష్యం చట్టాల్లో మార్పులు తెచ్చే బిల్లులను ఇప్పటికిప్పుడు ప్రవేశపెట్టవద్దని పలువురు విపక్షనేతలు సూచించారు. టిఎంసి ఎంపిలతోపాటు కాంగ్రెస్ ఎంపి జైరామ్‌రమేష్ పలువురు విపక్ష పార్టీల నాయకులు ఈసమావేశంలో పాల్గొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మూడు కీలక బిల్లులను తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. అలాగే క్యాష్ ఫర్ క్వయిరీ (ప్రశ్నలు వేసేందుకు సొమ్ములు) ఆరోపణలు ఎదుర్కొంటున్న టిఎంసి ఎంపి మహువా మోయిత్రాపై ఎథిక్స్ కమిటీ నివేదికకూడా చర్చకు వస్తోంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఈబిల్లులను అధికారపక్షం ప్రవేశపెట్టలేదు. విపక్షాలనుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈబిల్లులు మినహాయించి మహిళా రిజర్వేషన్ బిల్లునుమాత్రమే ప్రవేశపెట్టింది. అలాగే చీఫ్ ఎలక్షన్‌కమిషనర్; ఎలక్షన్ కమిషనర్‌ల నియామకాలు, కేబినెట్ సెక్రటరీల నియామకాల పైనా కూడా విపక్షాలు సవరణలపై మండిపడ్డాయి.

## లడఖ్‌లో బంగ్లా భూకంప ప్రభావం
### తీవ్రస్థాయిలోనే ప్రకంపనలు

**ఢాకా, డిసెంబరు 2:** బంగ్లాదేశ్‌లోమరోసారి భూకంపం వణికించింది. రిక్టర్‌స్కేలుపై 5.6 తీవ్రతతో ఈ ప్రకంపనలు సంభవించాయి. శనివారం ఉదయం 9.05 గంటలకు బంగ్లాదేశ్‌లోని చాలాప్రాంతాల్లో భూమి కంపించింది. బంగ్లాకు సరిహద్దుల్లోనే ఉన్న పశ్చిమబెంగాల్‌లోని చాలా ప్రాంతాల్లోకూడా భూమి స్వల్పంగా కంపించింది. ఈఘటనల్లో ఎలాంటి నష్టం జరగలేదని భూకంప తీవ్రతకు సంబంధించి నివేదిక రావాల్సి ఉందని అధికారులు వెల్లడించారు.

కోల్‌కత్తాపోలీసులు మున్సిపల్ అధికారులుసైతం ఇందుకు సంబంధించి ఎలాంటి ప్రాణ,ఆస్తినష్టాలు జరగలేదని వెల్లడించారు. అలాగే ఢాకా భూకంప ప్రభావం సరిహద్దుల్లో ఉన్న లడక్‌ప్రాంతంలో కూడా చూపించింది.

రెండుపర్యాయాలు భూమి వణికించే విధంగా ప్రకంపనలు సంభవించినట్లు అధికారులు తెలిపారు. రిక్టర్ స్కేలుపై 3.4 తీవ్రతతో సంభవించినట్లు తేలింది. పదికిలోమీటర్ల లోతున లడక్‌లో ఈప్రకంపనలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## 4 రాష్ట్రాల్లో గెలుస్తాం: మల్లికార్జున ఖర్గే

**బెంగళూరు,వార్త బెంగళూరు ప్రనినిధి, డిసెంబర్2:** 5రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగుచోట్ల గెలుస్తుందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గె చెప్పారు.ఆయన శనివారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు.తనకు అందిన సమా చారం మేరకు తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్తాన్,చత్తీస్‌ఘర్ రాష్ట్రాల్లో ఈసారి కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయనుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన నాయకులు కార్యకర్తలు ఈసారి పై నాలుగుచోట్ల విజయం సాధిస్తామని ఆత్మ విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.ఈ ఎన్నికల్లో మోదీ ఆటలు సాగలేదని చెప్పారు.తెలంగాణలో కొత్త రాజ్యం ఏర్పాటయ్యాక తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ సర్కారు ఏర్పాటు కానుం దన్నారు.ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ నాయకత్వం సమైక్యంగా పనిచేసింది. ఇది పార్టీ విజయానికి దోహదం చేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దేశ సమైక్యత కోసం మానవత్వం ఆధారంగా అందరికి అవకాశాలు పేరిట పనిచేస్తుందని చెప్పారు.దేశ సమగ్రత కోసం మాపార్టీ దేనితో రాజీ పడబోదని చెప్పారు.కాగా బీదర్‌లో జరిగిన కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి భీమణ్ణ ఖండ్రె శత జయత్యుత్సవాల్లో పాల్గోన్న సిఎం సిద్దరామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాలుగు రాష్ట్రాల్లో గెలుస్తుందని చెప్పారు.

తెలంగాణలో కాంగ్రెస్ గెలుపుఖాయమని చెప్పారు. అక్కడ పార్టీ ఎంఎల్ఎలను బిఆర్ఎస్ కొనుగోలు చేస్తుందన్న వార్తల్లో నిజం లేదని చెప్పారు. ఆపరేషన్ కమలం మాదిరిగా తెలంగాణలో శాసన సభ్యుల అమ్మకాలు జరక్కుండా పార్టీ నాయకత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు. కాగా బెంగళూరులో ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ 72సీట్లు గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.తాను హైదరాబాదుకు వెళుతున్నట్లు తెలిపారు.పార్టీ ఎంఎల్ఎలను రక్షించుకునేందుకు అన్నిచర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే పార్టీ ఎంఎల్ఎలను బెంగళూరుకు షిఫ్ట్ చేస్తామని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.



## తుఫాన్ ప్రభావం: తిరుమలలో జోరువాన

### జలమయమైన కొండ

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం,తుఫాన్ ప్రభావంతో శనివారం ఉదయం నుండి తిరుమలలో భారీ వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు శనివారం ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో జోరువాన కురుస్తోంది. సాయంత్రం మొదలన వాన రాత్రి కూడా కురుస్తోంది.భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వరదనీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. ఇప్పటికే కొండల్లోంచి జలపాతాలు హోరున ప్రవహిస్తున్నాయి.వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను,ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించే పరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది.చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకురావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ సుపరిపాలన రాబోతోంది


### మాజీ మంత్రి తుమ్మల జోస్యం

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పాటుకానున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన అందించే దిశగా పనిచేస్తుందని మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజాపాలనతోబాటు సుపరిపాలన చేయనున్నారని తెలిపారు. తెలంగాణా ప్రజలు అభివృద్ధికి స్పష్టమైన సంకేతాన్ని ఇవ్వబోతున్నారని తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజలు సోదరభావంతో కలసి, సుఖసంతోషంగా ఉండాలని, స్వామివారి కరుణా కటాక్షాలు కలగాలని వేడుకున్నట్లు తెలిపారు. ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవడం శుభంగా భావిస్తున్నానన్నారు. శనివారం ఉదయం తుమ్మలనాగేశ్వరరావు తిరుమలకు



చేరుకుని ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు దర్శన ఏర్పాట్లుచేసి, అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మూడు నెలల తర్వాత 'ఆదిత్య' సమాచారం విజయవంతంగా పనిచేస్తున్న సోలార్ విండ్స్



**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 2 ప్రభాతవార్త:** సూర్య పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సెప్టెంబర్ 2న ప్రయోగించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహం విజయవంతంగా పనిచేస్తున్నట్లు శాస్త్రవేత్తలు ప్రకటించారు. సరిగ్గా మూడు నెలల తర్వాత ఈ పేలోడ్‌లోని సూపర్ థర్మల్ అండ్ ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్టోమీటర్ (ఎస్‌టిఇపిఎస్) సెప్టెంబర్ 10న యాక్టివేట్ అయ్యిందని, సోలార్ విండ్ అయాన్ స్పెక్టోమీటర్‌ను (ఎస్‌డబ్ల్యుఐఎస్‌ఎస్) నవంబర్ 2న స్టార్ట్ చేశామని ఇస్రో వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఇవి సోలార్ విండ్స్‌ను అధ్యయనం చేస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. వీటి వల్ల భూమిపై సోలార్ విండ్స్ ప్రభావం గురించి సమగ్రంగా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఆదిత్య ఎల్1 125 రోజుల తర్వాత లాగ్రాంజ్ 1కు చేరి అసలైన పరిశోధనలు చేపట్టాల్సి ఉంది. ఇస్రో ఇప్పటికే ఇందుకు తగిన ప్రణాళికలు రచించింది.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో లక్ష బిల్వార్చన, కుంకుమార్చన

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 2 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగాప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ఇష్టమైన బిల్వ పత్రాలతో బిల్వార్చన, అమ్మవారికి ప్రీతిపాత్రమైన కుంకుమతో కుంకుమార్చన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శనివారం ఈనెల 2వతేదీ నుంచి 11రోజుల వరకు ఈ కార్యక్రమాల్ని నిర్వహించనున్నట్లు ఆలయాధికారులు వివరించారు. కార్యక్రమాల్ని ఎసి మల్లికార్జున ప్రసాద్, ఎఇఒ ధనపాల్, సతీష్ మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్‌ల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు.



అలంకార మండపంలో జరుగుతున్న స్వామిఅమ్మవార్ల లక్ష బిల్వార్చన కుంకుమార్చన

ఆలయంలోని అలంకార మండపంలో లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల ఉత్స మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలకు ఇఓ కె.యస్.రామారావు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరు తారకశ్రీనివాసులు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఉదయంఅలంకార మండపం వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ పారోహితులు అర్థగిరి స్వామి మంత్రాలను పఠిస్తుండగా ఆలయ పూజారి వారి సహచరులు పూజలు నిర్వహించారు.1వ కాలాభిషేకం అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్స వర్లకు చక్కగా ఆలంకరించి పూజలు నిర్వహించారు. కొందరు భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో కూడా పూజలు జరుపుకొని తీర్థ ప్రసాదాలు తీసుకునే అవకాశం కల్పించినట్లు ఆలయాధికారులు తెలిపారు.కాగా ఆలయంలో నిర్వహించే పూజల్లో పాల్గొనే వారు రూ.200ల టిక్కెట్లు చెల్లించి పూజలు చేసుకోవచ్చునని వివరించారు.ప్రతి రోజూ ఈ పూజలు నిర్వహించబడుతుందన్నారు. ప్రతి రోజూ ఆర్చనల సందర్భంగా అమ్మవారికి లలిత సహస్రనామం, శివ సహస్రనామం రోజుకు పదివేల సార్లు పఠిస్తామని వేదపండితులు వివరించారు. ఇలా 11 రోజులు లక్ష సార్లు పఠించబడుతుందని వివరించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని వివరించారు. రోజులో ఐదు కాలాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలిపారు.

## విజయవంతంగా 'జలగన్న గుంతల' పథకం : లోకేష్ వ్యాఖ్య

**అమరావతి, డిసెంబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా జలగన్న గుంతల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం రాత్రి పోస్ట్‌పెట్టారు.. పిఠాపురం ఉప్పాడ సెంటర్ రైల్వేగేటు వద్ద గోతులమయమైన రోడ్డు, రాష్ట్రంలోని అధ్వాన రోడ్లపై పొరుగు రాష్ట్ర సిఎం సెటైర్లు వేస్తున్నా.. నవ్విపోదురుగాక.. నాకేటి సిగ్గు ..అంటూ తనకేమీ పట్టనట్టుగా సిఎం వ్యవహరిస్తున్నారని అన్నారు..రూ.2లక్షల కోట్లు బకాయిలు పెట్టటంతో టెండర్లు పిలిచినా రోడ్లు వేసేందుకు ఎవరూ ముందుకు రావటం లేదన్నారు. 10 కి.మీ ప్రయాణానికి కూడా హెలికాప్టర్



ఉపయోగించే జగన్‌రెడ్డికి జనం కష్టాలెలా తెలుస్తాయి? అని ప్రశ్నించారు.

# బడుగులను అక్కున చేర్చుకున్న ప్రభుత్వం

### జగన్‌ను ఆదర్శంగా తీసుకునే రాప్తాడులో అమలు చేశా

### 4న రాప్తాడులో జరిగే సామాజిక సాధికార సభను జయప్రదం చేయాలి

### రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపు

అనంతపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ సంక్షేమ పథకాల ద్వారా రాప్తాడు నియోజకవర్గంలోని పేదలకు 2,500 కోట్ల రూపాయల లబ్ధి జరిగింది. ఇందులో బిసి, ఎస్‌సి, ఎస్టీ, మైనార్టీ ఉన్నారు. సామాజికంగా, ఆర్థికంగా ఆయా వర్గాలను ప్రభుత్వం అక్కున చేర్చుకుంది. రాజకీయంగా కూడా ఆయా వర్గాలకు అగ్రతాంబూలం ఇచ్చింది. బడుగులు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సామాజిక



సాధికార బస్సు యాత్ర ఈ నెల 4న రాప్తాడుకు చేరుతోంది. ఈ సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట చేస్తునానరు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన ముఖ్య ప్రజా ప్రతినిధులు హాజరవుతారు. ఆయా వర్గాలను అప్రమత్తం చేయడానికే ఈ బస్సు యాత్ర చేపడుతున్నారు. 4వ తేది మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సామాజిక సాధికార సభను జయప్రదం చేయాలి. వైఎస్ జగన్‌ను ఆదర్శంగా తీసుకునే రాప్తాడు నియోజకవర్గంలో మండల స్థాయి పదవులు 80 శాతం ఆయా వర్గాలకు కేటాయించామన్నారు. ఎంపిటిసి, సర్పంచులు, వార్డు మెంబర్లు 70 శాతానికి పైగా కేటాయించారు. తమకు ఓట్లు వేయని వారికి, ఓడించిన వారికి లబ్ధి జరగకూడదనే ఎజెండా పెట్టుకున్న పరిటాల సునీత. రాప్తాడు నియోజకవర్గంలో తమకు ఓట్లు వేయని వారికి, ఓడించిన వారికి జగన్ ప్రభుత్వంలో లబ్ధి జరగకూడదనే ఎజెండాను పరిటాల సునీత పెట్టుకున్నారు. అందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా చాలా ( గామాల్లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా కోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చి అడ్డుకున్నారన్నారు. కరోనా సమయంలో నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. ప్రాణాలు పోతున్నా పట్టించుకోని పరిటాల సునీత నాలుగేళ్ల విరామం తర్వాత తీరా ఎన్నికలకు ముందు నియోజకవర్గంలో తిరుగుతూ కల్లిబొల్లి మాటలు చెబుతోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 50 వేల ఓట్ల తొలగింపునకు పరిటాల సునీత కుట్ర పన్నింది. ఈ విషయాన్ని ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు కూడా చేశామన్నారు. అలాగే తమకు అనుకూలమైన బిఎల్‌ఓల ద్వారా 15, 16, 17 ఏళ్ల పిల్లలను ఓటర్లుగా ఎక్కిస్తున్నారు. గతంలో ఆమె మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ జరిగిందో దాన్నే ఈ రోజు తప్పుపడుతోంది. 18 ఏళ్లు నిండిన వారే ఆ రోజు ఎన్‌రోల్ చేసుకుంటే వాటిని దొంగ ఓట్లుగా చెబుతోంది. మంత్రిగా ఉన్న సమయంలో దొంగ ఓట్లు ఎక్కిస్తే ఆమె నిద్రపోతోందా..? ఆ మహాతల్లి ఓడిపోయిన నాలుగేళ్ల తర్వాత మేలుకుంది. వారుఓట్లు తొలగించాలంటూ ఇచ్చిన జాబితాలో 90 శాతం మంది బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే ఉన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు, తాము వైఎస్ జగన్ వెంటనే నడుస్తామని బాహాటంగా చెబుతున్నారే వారి పేర్లే తొలగింపు జాబితాలో చేర్చారు. పరిటాల సునీత జీవితకాలమా నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేయడమే. దొంగ ఓట్ల విషయంలో ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలి.

## ప్రతి పేద బ్రాహ్మణునికి ఉద్యోగం, ఉపాధి

### బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావు

**విజయవాడ, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద బ్రాహ్మణునికి ఉద్యోగం, ఉపాధి కల్పించే దిశగా పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు తాను కృషి చేస్తానని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావు అన్నారు. శనివారం కార్పొరేషన్ భవన్ చాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ రు.10,90,000 లను మంజూరు చేశామన్నారు. గుంటూరు జిల్లా యడవల్లిలో వున్న సత్రాలను మరమ్మతులు చేయాలని తగు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని తీర్మానించామన్నారు. విదేశీ బ్రాహ్మణులు ఇచ్చే విరాళాలను సుధామ స్కీం ద్వారా ఆయా ఎన్‌ఆర్‌ఐలు ఇచ్చే పేద బ్రాహ్మణులకు ఆర్థిక సహాయంగా అందిస్తామన్నారు. పౌరహిత్యాన్ని



శనివారం మీడియాతో మాట్లాడుతున్న బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావు

డైరెక్టర్లందరూ గవర్నమెంట్ సిబ్బంది వద్ద పూర్తి సమాచారం తీసుకుని ఆ మేరకు కార్యాచరణ రూపొందించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎటువంటి వివక్ష లేకుండా బ్రాహ్మణులందరికి ఈ నాలుగున్నరేళ్ళల్లో అన్ని రకాల సదుపాయాలు నవరత్నాల ద్వారా రు.716కోట్లను వెచ్చించి అందిస్తున్నామని, 109 మంది మరణించిన కుటుంబ సభ్యుల వారసులకు రూ.10వేల చొప్పున ఒక్కొక్కరికి కులవృత్తిగా గుర్తించాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలనుకుంటున్నామన్నారు. ఇంకా బ్రాహ్మణుల శ్రేయస్సు కోసం అనేక రకాల కార్యక్రమాలు చేపడుతామన్నారు.

కార్యక్రమంలో ఎండి సుసర్ల శ్రీనివాసరావు, డైరెక్టర్లు తుర్లపాటి కనకదుర్గ, బి అనుపమ, డబ్ల్యువిఎల్‌ఎన్ రాయల్, పూర్ణానంద శర్మ, వై సాయి సురేష్, డి పేరుబాబు, కుప్పం ప్రసాదరావులు పాల్గొన్నారు.



## యువగళం.. అశేష జనదళం పాదయాత్రలో సమస్యలపై వినతులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , డిసెంబర్ 2, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, పార్టీ ఇంచార్జ్ ఎస్‌విఎస్‌ఎన్ వర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ సమక్షంలో జనసేన శ్రేణులు, వీర మహిళలు మద్దతు తెలిపారు. శనివారం పిఠాపురం నియోజకవర్గంలో చిత్రాడ గ్రామంలో యువగళం పాదయాత్రలో లోకేష్‌కు మహిళలు హారతులు పట్టారు. అశేష జన వాహిని నడుమ లోకేష్ పాదయాత్ర చిత్రాడ నుండి ముందుకు సాగింది. లోకేష్ ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజా సమస్యలను, వినతులను వింటూ లోకేష్ తన పాదయాత్రను పిఠాపురంలో అడుగులు వేసింది. చిత్రాడ గ్రామంలో నుండి పాదయాత్ర ప్రారంభించి పిఠాపురం పట్టణంలోకి ప్రవేశించి స్థానిక ఉప్పాడ బస్టాండ్ వరకు చేరుకుంది. అనంతరం ఉప్పాడ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన చేరుకునే లోగా వాతావరణం అనుకూలించకపోవడంతో బహిరంగ సభను నిలిపివేశారు. దాంతో అక్కడి నుండి పాదయాత్రను పిఠాపురం నియోజకవర్గం నవ కంద్రవాడ కొండవరం గ్రామాల మీదుగా ఎండవల్లి గ్రామంకు బయలుదేరింది. పాదయాత్రలో ఆయనతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

## సీమలో రైల్వే భద్రతా పనులు: రెండు మాసాలకుపైగా రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** రాయలసీమలోని నైరుతి రైల్వే చేపట్టనున్న రైల్వే భద్రతా పనుల కారణంగా దక్షిణాది వైపు రాకపోకలు సాగించే రైళ్ల నిర్వహణకు 63 రోజుల పాటు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. నైరుతి రైల్వే జోన్, బెంగుళూరు డివిజన్ యలహంక-ధర్మవరం సెక్షన్, సత్యసాయి జిల్లా ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బాసంపల్లె స్టేషన్ల మధ్య కిలోమీటర్ నెంబర్ 21/552-786 వద్ద నిర్మించిన సొరంగం వద్ద గల 65-ఎ వ నెంబర్ వంతెన పటిష్ట పరిచే భద్రతా పనులను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 08 వరకు 63 రో జుల పాటు చేపట్టనున్న నేపథ్యంలో ఈ మార్గంలో తిరిగే అనేక రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. మరికొన్ని రైళ్లను దారి మల్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :** బెంగుళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 06515/56 మెమో ప్రత్యేక రైళ్లను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 8 వరకు రద్దు చేశారు. అలాగే బెంగుళూరు-ధర్మవరం-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 06595/96 మెమో ప్రత్యేక రైళ్లను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 08 వరకు, హిందూపురం-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07694 డెమో ప్రత్యేక రైలును ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 09 వరకు, గుంతకల్లు నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 07693 ప్రత్యేక డెమో రైలును ఈ నెల 07 నుంచి ఫిబ్రవరి 08 వరకు రద్దు చేశారు. ప్రతి ఆదివారం కోయంబత్తూరు నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12647 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 10 నుంచి ఫిబ్రవరి 04 వరకు రద్దు చేశారు. తిరుగు ప్రయాణంలో హజరత్ నిజాముద్దీన్ నుంచి కోయంబత్తూరు వెళ్లే న ఎంబర్ 12648 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 123, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31 ఫిబ్రవరి 07 తేదీల్లో రద్దు చేయగా, ప్రతి బుధవారం చెన్నై సెంట్రల్ న ఉంచి సాగర్ షిర్డికు బయల్దేరే నెంబర్ 22601 షిర్డి ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 06, 13, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31, ఫిబ్రవరి 07 తేదీల్లో, తిరుగు ప్రయాణంలో సాగర్ షిర్డి ను ంచి చెన్నైకు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 22602 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08, 15, 22, 29 జనవరి 05, 12, 19, 26 ఫిబ్రవరి 02, 09 తేదీల్లో రద్దు చేశారు. ప్రతి గురువారం బెంగుళూరు నుంచి ఆగ్దోరి (గౌహతి) వెళ్లే నెంబర్ 00635 పార్సల్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07, 14, 21, 28, జనవరి 04, 11, 18, 25 ఫిబ్రవరి 01, 08 తేదీల్లో, తిరుగు ప్రయాణంలో ఆగ్దోరి (గౌహతి) నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 00636 పార్సల్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 11, 18, 25, జనవరి 03, 10, 17, 24, 31 ఫిబ్రవరి 07 తేదీల్లో ర ద్దు చేశారు. ప్రతి ఆదివారం డాక్టర్, అంబేద్కర్ నగర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 19301 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10, 17, 24, 31, జనవరి 07, 14, 21, 28, ఫిబ్రవరి 04 తేదీల్లో రద్దు చేశారు. తిరుగు ప్రయాణంలో ప్రతి మంగళవారం యశ్వంతపూర్ నుంచి డాక్టర్. అంబేద్కర్ నగర్‌వెళ్లే నెంబర్ 19302 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 12, 19, 26, జనవరి 02, 09, 16, 23, 30 ఫిబ్రవరి 06 తేదీల్లో ప్రతి శుక్ర, సోమ, బుధవారాల్లో మచిలీపట్నం నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 17211 కొండవీడు ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08, 11, 13, 15, 18, 20, 22, 25, 27, 29 జనవరి 01, 03, 05, 08, 10, 12, 15, 17, 19, 22, 24, 26, 29, 31 ఫిబ్రవరి 02, 05, 07 తేదీల్లోనూ, తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి మ చిలీపట్నంకు ప్రతి శని, మంగళ, గురు వారాల్లో బయల్దేరే నెంబర్ 17212 కొండవీడు ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09, 12, 14, 16, 19, 21, 23, 26, 28, 30, జనవరి 02, 04, 06, 09, 11, 13, 16, 18, 20, 23, 25, 27, 30, ఫిబ్రవరి 01, 03, 06, 08, తేదీల్లో రద్దు చేశారు. ప్రతి శుక్ర, ఆది, బుధవారాల్లో సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే న ఎంబర్ 12735 గరీభ్ రథ్ ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08, 10, 13, 15, 17, 20, 22, 24, 27, 29, 31, జనవరి 03, 05, 07, 10, 12, 14, 17, 19, 21, 24, 26, 29, 31, ఫిబ్రవరి 02, 04, 07 తేదీల్లోనూ, తిరుగు ప్రయాణంలో ప్రతి శని, సోమ, గురువారాల్లో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12736 గరీబ్ రథ్ ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09, 11, 14, 16, 18, 21, 23, 25, 28, 30, జనవరి 01, 04, 06, 08, 11, 13, 15, 28, 20, 22, 25, 27, 29, ఫిబ్రవరి 01, 03, 05, 08 తేదీల్లో రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :** కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వె ళ్లే నెంబర్ 17603 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి ఫిబ్రవరి 07 వరకు, యశ్వంతపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 18604 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 08 వరకు యలహంక-ధర్మవరంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ప్రతి బుధవారం హౌరా న ఉంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు బయల్దేరే నెంబర్ 22831వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06, 13, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31 ఫిబ్రవరి 07 వరకు తిరుగు ప్రయాణంలో ప్రతి శుక్రవారం సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832 వీక్లీ ఎక్ ఐసప్రెస్‌ను ఈ నెల 08, 15, 22, 29, జనవరి 05, 12, 19, 26, ఫిబ్రవరి 02, 09 వరకు ధర్మవరం-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ప్రతి శుక్రవారం చెన్నై సెంట్రల్ నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు బయల్దేరే నెంబర్ 12691 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 22, 29, జనవరి 05, 12, 19, 26, ఫిబ్రవరి 02 వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి శనివారం సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లే నెంబర్ 12692 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09, 16, 23, 30, జనవరి 06, 13, 20, 27, ఫిబ్రవరి 03 వరకు బెంగుళూరు-పుట్టపర్తిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 08 వరకు.. బెంగుళూరు నుంచి న్యూ ఢిల్లీ వెళ్లే నెంబర్ 12627 కర్ణాటక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 22691 రాజధాని ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు నుంచి 18464 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మైసూర్ నుంచి బాగల్ కోట్ నెంబర్ 17307 బసవ ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ప్రతి సోమవారం యశ్వంతపూర్ నుంచి లక్నోకు బయల్దేరే నెంబర్ 22683 లక్నో ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11, 18, 25, జనవరి 01, 08, 15, 22, 29 ఫిబ్రవరి 05 వరకు, ప్రతి శుక్రవారం యశ్వంతపూర్ నుంచి కొర్బా వెళ్లే నెంబర్ 12251 వైన్ గంగా ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08, 15, 22, 29, జనవరి 05, 12, 19, 26, ఫిబ్రవరి 02, 06, వరకు, ప్రతి శనివారాల్లో యశ్వంతపూర్ నుంచి పూరి వెళ్లే నెంబర్ 22884 గరీభ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09, 16, 23, 30, జనవరి 06, 13, 20, 27, ఫిబ్రవరి 03 వరకు, ప్రతి గురువారాల్లో యశ్వంతపూర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 15024 గోరఖ్ పూర్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07, 14, 21, 28, జనవరి 04, 11, 18, 25, ఫిబ్రవరి 01 వరకు, ఈ నెల 06 ఫిబ్రవరి 06 వరకు న్యూ ఢిల్లీ నుంచి బెంగుళూరు బయల్దేరే నెంబర్ 12628 కర్ణాటక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, హజరత్ నిజాముద్దీన్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22692 రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లను అలాగే ఈ నెల 07 నుంచి ఫిబ్రవరి 07 వరకు ముంబై నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 11301 ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్, బాగల్ కోట్ నుంచి మైసూర్ వెళ్లే నెంబర్ 17308 బసవ ఎక్స్‌ప్రెస్‌ను, భువనేశ్వర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 18463 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను పెనుకొండ, నాగసముద్రం, ధర్మవరంల మీదుగా మల్లించారు. ప్రతి శుక్రవారం బెంగుళూరు నుంచి అజ్మీర్‌కు బయల్దేరే నెంబర్ 16532 గరీబ్ నవాజ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08, 15, 22, 29, జనవరి 05, 12, 19, 26 ఫిబ్రవరి 02 వరకు, తిరుగు ప్రయాణంలో అజ్మీర్ నుంచి బెంగుళూరుకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 16531 గరీబ్‌నవాజ్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11, 18, 25, జనవరి 03, 10, 17, 24, 31 జనవరి 05, వరకు ప్రతి ఆదివారం బెంగుళూరు నుంచి జోద్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 16534 జోద్ పూర్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10, 17, 24, 31

### మరొకిన్ని పాక్షిక రద్దు, ఇంకొన్ని దారి మళ్లింపు

జనవరి 07, 14, 21, 28, ఫిబ్రవరి 04, వరకు, ప్రతి బుధవారం జోధ్‌పూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 16533 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06, 13, 20, 27, జనవరి 03, 10, 17, 24, 31 ఫిబ్రవరి 07 వరకు యశ్వంతపూర్, అరిసికెర, హుబ్లీ మీదుగా మల్లించారు. ప్రతి మంగళవారం అహ్మదాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 22689 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 12, 19, 26, జనవరి 02, 09, 16, 23, 30 ఫిబ్రవరి 06 వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి ఆదివారం యశ్వంతపూర్ ను ంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 22690 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10, 17, 24, 31, జనవరి 07, 14, 21, 28, ఫిబ్రవరి 04 వరకు యశ్వంతపూర్, జోలార్‌పేట్, రేణిగుంట, గుంతకల్లు మీదుగా మల్లించారు. ప్రతి శుక్రవారం కోయంబత్తూరు ను ంచి ర ఆజ్‌కోట్‌కు బయల్దేరే నెంబర్ 16614 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 02 వరకు, తిరుగు ప్రయాణంలో రాజ్‌కోట్ నుంచి కోయంబత్తూరుకు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 16613 ఎక్స్‌ప్రెస్‌ను సేలం, తిరుపుత్తూరు, జో లార్‌పేట్, రేణిగుంట, గుంతకల్లు మీదుగా మల్లించారు. ప్రతి ఆదివారం ట్యూటికోరిన్ నుంచి ఓఖాకు బయల్దేరే నెంబర్ 19567 వివేక్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10, 17, 24, 31, జనవరి 07, 14, 21, 28, ఫిబ్రవరి 04 వరకు, తిరుగు ప్రయాణంలో ఓఖా నుంచి టూటికోరిన్‌కు ప్రతి శుక్రవారాల్లో బయల్దేరే నెంబర్ 19568 వివేక్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 ను ంచి ఫిబ్రవరి 02 వరకు సేలం, జోలార్‌పేట్, రేణిగుంట, గుంతకల్లు మీదుగా మల్లించారు. ప్రతి ఆదివారం ముంబై నుంచి తిరువనంతపురంకు బయల్దేరే నెంబర్ 16331 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10 నుంచి ఫిబ్రవరి 04 వరకు ధర్మవరం కాట్పాడి జోలార్‌పేట్, తిరుప్పూరుల మీదుగా, తిరుగు ప్రయాణంలో ప్రతి వనివారం తిరువనంతపురం నుంచి ముంబే వెళ్లే నెంబర్ 16332 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 09 నుంచి ఫిబ్రవరి 03 వరకు తిరుప్పూరు, జోలార్‌పేట్, రేణిగుంట గుంతకల్లు మీదుగా మల్లించారు.

ముంబై ఎల్‌టిటి నుంచి కో యంబత్తూరు వెళ్లే నెంబర్ 11013 కుర్లా డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి ఫిబ్రవరి 07 వరకు, తిరుగు ప్రయాణంలో కోయంబత్తూరు నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే నెంబర్ 11014 కుర్లా డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 నుంచి ఫిబ్రవరి 08 వరకు సేలం, జోలార్ పేట్, రేణిగుంట, గుంతకల్లు మీదుగా మల్లించారు.

హుబ్లీ నుంచి మైసూర్ వెళ్లే నెంబర్ 16591 హంపి డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి ఫిబ్రవరి 07 వరకు తిరుగు ప్రయాణంలో మైసూర్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 16592 హంపీ డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను బళ్లారి కంటోన్‌మెంట్, రాయదుర్గం, చిక్‌జాజూర్, అరిసికెర, యశ్వంతపూర్‌ల మీదుగా మల్లించామన్నారు.



## బస్సుయాత్రను విజయవంతం చేయండి

### రాష్ట్ర గనులు, భూగర్భశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** వైసిపి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్, గనులు, భూగర్భశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 9వతేదీన అనంతపురం జిల్లా గుంతకల్లులో నిర్వహించే బస్సు యాత్ర నేపథ్యంలో ఆయన శనివారం పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు జరిగిన మేలు వివరించడమే యాత్ర ప్రధాన లక్ష్యమన్నారు. గుంతకల్లులో 6 కిలోమీటర్ల బస్సు యాత్ర వుంటుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని కార్య క్రమాలు వైసిపి చేసిందన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు అమలు చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. అంత కుమునుపు పట్టణంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంత్రి పెద్దిరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి తలారి రంగయ్య, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్మన్లు నైరుతిరెడ్డి, మైమూన్, కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథరెడ్డి, మాజీ మున్సిపల్‌చైర్మన్లు రామలింగప్ప, జింకల రామాంజినేయులు, పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి చిన్నబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన విధానంలో వరి, పత్తి సాగు

**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి, వరి పంటలను నూతన విధానాలతో సాగు చేసేందుకు వ్యవసాయ శాఖ ప్రణాళికలు రూపొందించింది. ఆధునిక సాంద్రత పద్ధతిలో చైనా దేశంలో ఒక్కో ఎకరంలో 20 నుండి 30 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తున్న నేపథ్యంలో తెలంగాణలోనూ అదే స్థాయిలో పత్తి దిగుబడి తీసకు రావాలని యోచిస్తోంది. ఇప్పటికే తెలంగాణ పత్తికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉంది. దీంతో పత్తిలో అధిక దిగుబడులు సాధించేందుకు గాను ఆధునిక పద్ధతుల్లో వరి, పత్తి పంటనున సాగు చేసేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసినట్లు అధికావర్గాలు వెల్లడించాయి.

## ఈ యేడాది చలితీవ్రత తక్కువే: వాతావరణ శాఖ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 2ప్రభాతవార్త:** ఈ ఏడాది చలి తీవ్రత తక్కువేనని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో డిసెంబరు నెలలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కన్నా కాస్త అధికంగానే ఉంటాయని తాజాగా పేర్కొంది. డిసెంబరు మొదటి వారంలోకి ప్రవేశించినా ఈ ఏడాది చలి తీవ్రత అంత ఎక్కువగా కనిపించడం లేదు.

# మెగా జాబ్ మేళాలో 1828మంది ఎంపిక

### ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలలను సాకారం చేయుటకు వైఎస్‌ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో స్థిరపడా



లని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్ రెడ్డి అన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ప్రజల సమస్యలు గుర్తిస్తూ పరిష్కారానికి తండ్రికి తగ్గ తనయుడిగా ఆడారి ఆనంద్‌కుమార్ తనవంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో నిరుద్యోగ యువతీ యువకులతో మమేకమైన వారి సమస్యలను గుర్తించారు. దీనిలో భాగంగానే నిరుద్యోగాన్ని ప్రారద్రోలెందుకు తక్షణమే స్పందించి అందరి సహకారంతో విశాఖ వెస్ట్‌లో రెండు రోజులు పాటు 86కంపెనీలు పాల్గొనే విధంగా ఉద్యోగ మేళా ఏర్పాటు చేశామన్నారు. దీనిలో మొదటి రోజు 1256, రెండవ రోజు 572 మంది ఆయా ఆయా కంపెనీలో ఉద్యోగాలు లు పొందారు. అదేవిధంగా ఉద్యోగాలు పొందారు అదేవిధంగా ఉద్యోగాలు పొందని నిరుద్యోగులు ఎవరు నిరుత్సాహం చెందకుండా వారందరికీ ఆడారి ఆనంద్‌కుమార్ సొంత ఖర్చులతో నైపుణ్య శిక్షణ అందించి ఇదే రీతిలో మరొక జాబ్ మేళాను ఏర్పాటు కు కృషిచేస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య శిక్షణ అందించి ఇదే రీతిలో మరొక జాబ్ మేళాను ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ స్కిల్ కేస్ కెడింగ్ సిస్టమ్ ద్వారా రాష్ట్ర వా ్యప్తంగా 1992 స్కిల్ హాబ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా 25పార్లమెంట్ నియోజకవర్గాల్లో 26స్కిల్ కాలేజులు ఏర్పాటు చేశామన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో ఏపీ ఎస్ఎస్ డి సి అకాడమిక్ విభాగంలో 2, 40, 979శిక్షణ ఇవ్వటమే కాకుండా 1,35,184 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. దీంతో పాటు గ్రామ వార్డు సచివాలయాలు ఆరోగ్య విభాగంతో పాటు ఆర్టీసీల్లో 2లక్షలు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాము వీటితో పాటు గ్రామ వార్డు సచివాలయాలు ఆరోగ్య విభాగంతో పాటు ఈ ఏడాది కల్పించాము వీటితో పాటు ఈఏడాది నాటికి మరో లక్ష ఉద్యోగాలు కల్పించనున్నాము అదే విధంగా సీడాప్ ద్వారా రాష్ట్ర వ్యాప ్తంగా 27స్కిల్ కాలేజీల్లో 67కోరు ్సలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో ఈ ఏడాది 1162 మంది శిక్షణ పొందితే 1110 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఇంకా ఈ కోర్సులో 1676 మంది శిక్షణ పొందుతున్నారు. ప్రధానంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన లో దేశంలో తొలి ఐదు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానం సంపాదించింది. ప్లేస్మెంట్లో 2వ స్థానం సంపాదించడం చాలా హర్షనీయం వీటిలో రాష్ట్ర వ్యాప్తంగా 1, 24, 868 మంది శిక్షణ పొందితే 90,221 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ఈజాబ్ డ్రైవ్ ను విజయవంతం చేసిన స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రిన్సిపల్, ప్రిన్సిపల్ సెక్రటరీ పి సురేష్‌కుమార్, కి ఏపిఎస్ఎస్‌డిసి ఎండీ సీఈఓ ఎంకెవి శ్రీనివాసులు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ ్యమంత్రి కలల స్వరాజ్యమైన స్కిల్ డెవలప్మెంట్ శాఖపై ప్రత్యేక దృష్టి సారించి ఇండస్ట్రీయల్ కు అనుకూలంగా ప్రైవేట్ కంపెనీల్లో సైతం ఉచిత శిక్షణ ఇచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. అనంతరం వైఎస్ఆర్ సీపీ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు రెహమాన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ బెనీ ్స ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ వైఎస్ఆర్‌టీయూసీ అధ్యక్షులు అంగ రాంప్రసాద్, నమ్మి శ్రీను, పలు కంపెనీలు ప్రతినిధులు వైఎస్ఆర్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శనివారం కొండవీటివాగు లిఫ్ట్ వద్ద చంద్రబాబుతో ఉమెన్స్‌కాలేజీ విద్యార్థినులు

## బిఇడి విద్యార్థులను పలకరించిన చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును గుంటూరు ఉమెన్స్ కళాశాల విద్యార్థులు అనుకోకుండా కలిశారు. ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానంతరం చంద్రబాబు ఉండవల్లిలోని నివాసానికి వెళ్తూ ఉండగా, కొండవీటివాగు లిఫ్ట్ వద్ద విద్యార్థినులు కన్పించారు. దీంతో కారు ఆపి చంద్రబాబు వారిని పలకరించారు.

ఎక్కడ నుంచి వచ్చారు?' అని అడగ్గా, తాము బిఇడి విద్యార్థిను ల మని, స్టడీ టూర్ కోసం గుంటూరు నుంచి వచ్చామని విద్యార్థినులు బదులిచ్చారు. ఈసంద ర్భంగా చంద్రబాబుతో విద్యార్థినులు సెల్ఫీలు, ఫొటోలు దిగి ఆనందం వ్యక్తం చేశారు.



శనివారం సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు తదితరులు

## బిసి కులగణన, రాజకీయ భవిష్యత్-కార్యాచరణపై రౌండ్ టేబుల్ సమావేశం

**అమరావతి, డిసెంబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో బిసిల కులగణన, రాజకీయ భవిష్యత్‌పై కార్యాచరణ రూపొందించనున్నట్లు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. శనివారం గుంటూరుచుట్టుగుంటలోని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజనకార్యాలయంలో ఈమేరకు బిసి కులాల సంఘ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిపారు. పలువురు వివిధ అంశాలతోపాటు రాజకీయ పరిస్థితులను వెల్లడించారు.. బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, గుంటూరుజిల్లా అధనయక్షుడు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తన్నీరు ఆంజనేయులు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్, గౌరవాధ్యక్షుడు నిమ్మల శేషయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నాల శ్రీనివాస్, బిసి కులాల నాయకులు పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న మాజీ సిఎం చంద్రబాబు





మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దుర్గమ్మ చిత్రపటం, దాతలకు అమ్మవారి మెమొంటో ఇస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం శ్రీ అమ్మ వారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి శనివారం విజయవాడకు చెందిన కె సుజాత రు.1,00,116ల విరాళాన్ని అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**సర్వశుభకరం సహస్ర లింగార్చన :** దుర్గమ్మ ఆలయంలో అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చనను శనివారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకి సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లు తూ శ్రీస్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహిం చారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

**దుర్గమ్మకు నృత్య నీరాజనం:** దుర్గమ్మకు శనివారం నృత్య నీరాజనాన్ని పలువురు కళాకారులు అందించారు. శనివారం ఆలయంలో జరిగిన నృత్య కార్యక్రమంలో గణేశ, ఆనందతాండవం, అఖిలాండేశ్వరి, మహాకనకదుర్గా, శంభోమహాదేవ, కృష్ణం కలయసః, తిల్లానా, వచ్చెను అలమేలు మంగ, దండాలు దండాలు, సరస్వతి తదితర కీర్తనలకు అనుగుణంగా నాట్యాచార్య వేంకట శివరామకృష్ణ కుమార్ నేతృత్వంలో శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ అకాడమికి చెందిన నర్తకీమణులు దత్త, గేయ అక్షిత, చంద్రిక, ప్రియాంక, గీష్మశ్రీ, హేమశ్రీ, సుభిక్ష, యశస్విని, తుషార వెన్నెల, చార్విశ్రీ, నహుష లు అందించిన నృత్యం ఆహుతులను అలరించింది.

## ఎమ్మెల్యేగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనర్హుడు

### వేధింపులు తట్టుకోలేక ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం బాధాకరం: అచ్చెన్నాయుడు

**అమరావతి, డిసెంబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా అనర్హుడని టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శనివారం రాత్రి ఈమేరకు ఆయన ప్రకటన చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సి న ప్రజాప్రతినిధులే రాబందుల్లా ప్రజలను పీక్కుతినటమనేది రాష్ట్రంలోనే జరుగుతోందన్నారు. ఎమ్మెల్యేలు తమ విధులను మర్చిపోయారని తెలిపారు. రాష్ట్రంలోని భూములను గద్దల్లా ఎగరేసుకుపోతున్నారని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. లంచం అడగటం నేరం.. కానీ, ఎమ్మెల్యేలు అడిగితే ధర్మం.. ఇదే రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్నతీరు అని పేర్కొన్నారు. శనివారం తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ఘటనే దీనికి నిదర్శమని తెలిపారు. భూవివాద పరిష్కారానికి నరసరావుపేటకు చెందిన కుటుంబం స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని కలవగా, ఆయన రూ.16లక్షలు అడగటం చూస్తుంటే రాష్ట్రంలో ఎమ్మెల్యేల పనితీరు ఏవిధంగా ఉందో




అర్థమవుతోందన్నారు. ఎమ్మెల్యే వేధింపులకు తట్టుకోలేక సిఎంకు చెప్పుకునేందుకు వచ్చిన తమకు న్యాయం జరగదని ఆందోళన చెందిన ఆ కుటుంబం చేసేదేమి లేక ఆత్మహత్యకు యత్నించటం తీవ్రంగా కలచివేసిందన్నారు. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా అనర్హుడన్నారు. కాబట్టి వెంటనే ఆయన్ని ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరఫ్ చేసి, వేధింపుల నుంచి ఆ కుటుంబాన్ని రక్షించి రాజ్యాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు

### తుఫాను హెచ్చరికపై ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

**విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వలన రాష్ట్రంలోని తీర ప్రాంతంలో ఈదురు గాలులతో పాటు సముద్రపు అలలు ఎగిసి పడే అవకాశముందని జారీ చేసిన హెచ్చరికను అనుసరించి తుపానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి సిద్ధంగా ఉండాలని కలెక్టరు డా.ఎ.మల్లికార్జున ఆదేశించారు. తుపాను పై రాష్ట్ర ప్రభుత్వ రియల్ టైమ్ గవర్నెన్స్ చేసిన హెచ్చరికను అనుసరించి శనివారం సాయంత్రం వివిధ శాఖ అధికారులతో వెటక్స్ ద్వారా జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మతో కలిసి అత్యవసర సమావేశాన్ని కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ నెల 4,5 తేదీల్లో మిచాంగ్ తుఫాను మూలంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలో అధిక వేగంతో గాలులు వీచే అవకాశముందని, ఈ మేరకు తీర ప్రాంత మండలాల్లోని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను హెచ్చరికలు మూలంగా అధికారులెవరికి సెలవులు మంజూరు చేయబడవని, మత్స్యకారులను సముద్రంలోనికి వేటకు వెళ్లరాదని కలెక్టర్ హెచ్చరించారు. జీవీఎంసీ పరిధిలో గల అనుభవాలు దృష్ట్యా ముంపు ప్రాంతాలు, కొండవాలు ప్రాంతాల ప్రజలను ముందుగా అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరుకైన నీటి ప్రవాహ కాలువలను ముందుగా గుర్తించి చెత్తను తొలగించాలని పేర్కొన్నారు. తుఫాను తరువాత వెను వెంటనేన ముంపు నీటిని తొలగించుటకు అన్ని ఏర్పాట్లు ముందుగా చేసుకోవాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం వారు గ్రామాల్లో తాగునీటి సరఫరా చేయాలని ఇందుకు పంపింగ్ స్టేషన్లో డిజిల్ జనరేటర్స్ సిద్ధంగా ఉంచాలని సంబంధిత ఎస్ఇని ఆదేశించారు. ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇను తుఫాను సమయంలో ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్స్ వస్తే అందుకు అనుగుణంగా ఇన్వెంటర్ లెవెల్ ట్రాన్స్‌ఫార్మర్ సిద్ధం చేయాలన్నారు. వర్షం తరువాత విద్యుత్ వెనువెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి ఎస్ఇ పవర్ చార్జర్స్, పవర్ కట్టర్స్, పవర్ సాస్ తదితర పరికరాలతో సిద్ధంగా ఉండాలని కలెక్టరు ఆదేశించారు. అందరు టెలికాం ఆపరేటర్లు మొబైల్ సిగ్నల్స్‌కు అంతరాయం లేకుండా జనరేటర్స్ వంటి సదుపాయాలు ముందుగా ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. పౌరసరఫరాల శాఖాధికారులను రేషన్ సిద్ధంగా ఉంచాలని, రక్షిత కేంద్రాల్లో రేషన్ పంపిణీపై సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ జెడిని రైతులకు తుఫాను సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని ఆదేశించారు. పొలాల్లో ఉన్న పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించేటట్లు రైతులకు సమాచారం అందించాలని అన్నా రు. సైక్లోన్ రిలీఫ్ సెంటర్స్ అన్ని కండీ షన్లో ఉంచాలని, శానిటేషన్ చేయిం చాలని రెవెన్యూ అధికార్లకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధి కారిని మెడికల్ క్యాంప్స్ పెట్టి మందులు అందు బాటులో సిద్ధంగా ఉంచాలని ఆదేశిం చారు. కేజీహెచ్, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ అన్ని కేంద్రాలు సన్నద్ధతతో ఉండానలి, ఆశా లైట్స్ అన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. తహశీల్దార్లు అందరూ తుఫాను సమయంలో ప్రజలను అవసరం మేరకు సైక్లోన్ షెల్టర్లకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించుటకు తగు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ పరిధిలో 25, గ్రామీణ ప్రాంతంలో 20 తుఫాను రక్షిత కేంద్రాలు గుర్తించినట్లు తెలిపారు. వీటిలో సుమారు యాభై వేల మందికి వసతి కల్పించవచ్చని అన్నారు. ఈ కేంద్రాల్లో భోజన ఏర్పాట్లు, లైటింగ్ సదుపాయం, మెడికల్ కిట్స్, దుప్పట్లు, మంచినీరు వంటి సదుపాయాలతో సిద్ధంగా ఉండానలి జీవీఎంసీ జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ఎన్‌డిఆర్ఎఫ్ ఎస్డీ ఆర్ఎఫ్ దళాలు సిద్ధంగా ఉన్నాయని, అవసరం మేరకు వారి సేవలు తీసుకుంటామని అన్నారు. జెడ్పీ సీఈఓ ఎంపీడీవోలు, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ సహకారంతో గ్రామాల్లో తుఫాను సహాయక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామ వార్డు, సచివాలయ సిబ్బంది తుఫాను పట్ల అప్రమత్తం కలిగివిధుల్లో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పోలీసు శాఖ అధికారులు తుపాను ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ వెటెక్స్ సమావేశంలో రెవెన్యూ, జీవీఎంసీ, వ్యవసాయ శాఖ, ఆర్‌డబ్ల్యుస్, పంచాయితీరాజ్, జెడ్పీసీఈవో, రోడ్లు, భవనాలు, వైద్య శాఖ, ఏపిఇపిడిసిఎల్, సమాచార శాఖ తదితర శాఖల ఉన్నతాధికారులు మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.



### కలెక్టర్, జీవీఎంసీలో తుఫాను కంట్రోల్ రూంలు ఏర్పాటు

కలెక్టర్ తుఫాన్ కంట్రోలు రూం నెంబర్లు 0891-2590102, 0891-2590100
జీవీఎంసీ తుఫాన్ కంట్రోల్ రూం నెంబర్లు ... టోల్ ఫ్రీ నెంబర్లు 180042500009
కంట్రోల్ రూం నెం.0891-2869106

మిచాంగ్ తుఫాన్ కారణంగా జిల్లా కలెక్టరేట్, జీవీఎంసీ విభాగంలో తుఫాను, కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరేట్ కంట్రోల్ రూం. 0891-2590102, 0891-2590100, జీవీఎంసీ విభాగంలో టోల్ ఫ్రీ నెం.180042500009 కంట్రోల్ రూం నెం. 0891-2869106 ఫోన్ నంబర్లతో పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. తుఫాను సమాచారాన్ని పట్టణ ప్రజలు పొందవచ్చని, గ్రామాల్లో పరిస్థితులను తెలియజేయవచ్చని తెలిపారు.





## ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ అధ్యక్షుడిగా శిద్దా సుధీర్

**ఒంగోలు, ప్రభాతవార్త:** టీటీడీ సభ్యులు, వైసీపీ యువనేత శిద్దా సుధీర్‌కుమార్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. స్థానిక కర్నూల్ రోడ్డులోని ఓ హోటల్‌లో ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు హాజరయ్యారు. మరో అతిథిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పోట్లూరి భాస్కరరావు పాల్గొన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్‌గా శిద్దా సుధీర్‌కుమార్, వైస్ చైర్మన్‌గా సతీష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, వ్యాపారస్తులకు మధ్య వారధిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ పనిచేస్తుందన్నారు. వ్యాపారస్తులకు ఎలాంటి సమస్య వచ్చినా ఎలాంటి కష్టం వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురిరాకుండా ఎస్కేయూకు ప్రహరీగోడ నిర్మించాలి

**అనంతపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి 500 ఎకరాల భూమి ఉండగా, అందులో 150 ఎకరాలు ఖాళీగా ఉంది. ఆ భూమి ఆక్రమణలకు గురికాకుండా యూనివర్సిటీ చుట్టూ గతంలోనే ప్రహరీగోడ నిర్మించాలని సిపిఐ రాష్ట్రె కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. గతకొంత కాలంగా జగనన్న కాలనీ పేరుతో భూకబ్జాకు వైసీపీ నేతలు కుట్ర చేశారు. యూనివర్సిటీ కాంపౌండ్‌లోని 5 ఎకరాల భూమిని స్థానిక వైసీపీ నేతలు కబ్జా చేశారు. ఎస్కేయూ ఇంజినీరింగ్ కాలేజీ వెనుక భాగంలో కాంపౌండ్ లోపల ఉన్న స్థలాన్ని చదును చేసి, కంచె వేసి ఆక్రమించారు. యూనివర్సిటీ ప్రధాన గేటు నుంచి జెసిబిలు, ట్రాక్టర్లు, పనివారు లోపలికి వస్తున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. గత వైస్ ఛాన్స్‌లర్ రామకృష్ణారెడ్డి హయాంలోనే యూనివర్సిటీలో భూ ఆక్రమణలకు ప్రయత్నాలు జరుగగా, పాలకమండలి తిరస్కరించి నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఇన్‌చార్జ్ విసి చింతా సుధాకర్ భూకబ్జా గురించి తనకేమీ తెలియనట్లు చెబుతున్నారు. ఎస్కేయూ ప్రాంగణంలో 5 ఎకరాల భూఆక్రమణ జరుగుతున్నా వర్సిటీ, రెవెన్యూ అధికారులు కళ్లుండి చూడలేని కబోదులుగా వ్యవహరించడం దుర్మార్గం. విద్యార్థుల ప్రయోజనాల కోసం వినియోగించాల్సి న ఎస్కేయూనివర్సిటీ భూమిలో జగనన్న కాలనీ ఎలా నిర్మిస్తారు? అని ప్రశ్నిస్తున్నాం. రాష్ట్రంలో అధికారం ఉంది కాబట్టి తామేమైనా చేయొచ్చన్నట్లు వైసీపీ నేతలు వ్యవహరించడాన్ని తీవ్ర తప్పుబడుతున్నాం. విశ్వవిద్యాలయాల్లో వైసీపీ దౌర్జన్యాలు, కబ్జాలను నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎస్కేయూనివర్సిటీలో భూ కబ్జాలకు కారకులైన వారిపై తక్షణ చర్యలు చేరపట్టాలని సిపిఐరాష్ట్రకార్యదర్శి కె.రామకృష్ణ తెలియజేశారు.

# ప్రొటీస్‌తో సిరీస్‌కు షమీ డౌటే!



**ముంబయి:** దక్షిణాఫ్రికాతో టూర్‌కువెళుతున్న టీమిండియాలో స్టార్ పేసర్‌మహ్మద్ షమీ దూరం అవుతుండటంతో భారత జట్టుకు షాక్ తగిలిందనే చెప్పాలి. టెస్ట్ సిరీస్‌కు మాత్రమే ఎంపికయినషమీ ప్రస్తుతం చీలమండ గాయంతో బాధపడుతున్నాడు. ప్రస్తుతం ఆతడు ముంబయిలోని స్పోర్ట్స్ ఆర్థోపెడిక్ స్పెషలిస్టువద్ద చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికాతో టీమిండియా రెండు టెస్టులు ఆడనుండగా తొలిమ్యాచ్ ఈనెల 26న ప్రారంభం అవుతుంది. ఈ బాక్సింగ్‌డే టెస్ట్‌కు షమీ అందుబాటులో ఉండటం అనుమానంగా మారింది. ఈ సిరీస్‌కు 16 మంది సభ్యులతోకూడిన జట్టును అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ ప్రకటించింది. బిసిసిఐ ప్రకటనలోనే మహ్మద్‌షమీ ఫిట్‌నెస్ అంశం ప్రస్తావించింది. ఆతడు పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే మ్యాచ్ ఆడతాడని కూడా ప్రకటించింది. అయితే చీలమండ గాయం మైదానంలో అయింది కాదని కొన్నాళ్లుగా చీలమండలో పెరిగిన గాయం స్పోర్ట్స్ ఆర్థోను కలిసేందుకు షమీ ముంబయికి వచ్చాడు. చికిత్స తర్వాత నేరుగా ఎన్సీయేకు వెళ్లి రిహ్యాబిలిటేషన్ తీసుకుంటున్నాడని కొందరు చెపుతున్నారు. బాక్సింగ్‌డే టెస్ట్ సమయానికి కోలుకోకపోతే సెలక్టర్లు ఆతడిని జట్టునుంచి తప్పించక తప్పదు. అందువల్లనే పరిమిత ఓవర్ల సిరీస్‌కు షమీని ఎంపికచేయలేదు. వన్డే ప్రపంచకప్‌లో 24 వికెట్లు తీసిన షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇక దక్షిణాఫ్రికాకు భారత్ టీమ్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్; రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్‌కిషన్, కెఎల్‌రాహుల్; రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహనమద్ సిరాజ్, ముఖేష్‌కుమార్; మహనమద్ షమీ, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణలుంటారు.




## నాలుగైదేళ్లు నా కెరీర్‌లో బ్లాక్‌డేస్!

-రవిచంద్రన్ అశ్విన్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటనకు టీమిండియా సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ ఎంపికయ్యాడు. పరిమిత ఓవర్ల సిరీస్‌లకు కాకుండా టెస్టులకు మాత్రమే ఎంపికయ్యాడు. వరల్డ్‌కప్ టీమ్‌లో ఉన్నప్పటికీ కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడాడు. మెగా టోర్నీకి ఎంపికవుతాడని ఎవ్వరూ అనుకోలేదు. నాలుగేళ్లనుంచి జట్టులో సుస్థిరమైన స్థానం సాధించడంలో ఇబ్బందులు పడుతున్నాడు. తాను మానసికంగా ధృఢంగా మారేందుకు నిపుణులసాయం కూడా తీసుకున్నట్లు అశ్విన్ తెలిపాడు. క్లిష్టపరిస్థితులు ఎదురయినపుడు ఇబ్బంది పడకుండా తట్టుకోగల సమర్థుడినేమీ కాదు. నాలుగైదేళ్లు నా కెరీర్‌లో గడ్డురోజులను చవిచూసానని అన్నాడు. మానసికంగా లంగా మారేందుకు నిపుణులు, ఇతరుల సాయం తీసుకున్నా. తానిప్పుడు ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నానని, క్రరికెటర్‌గా వచ్చే ఐదేళ్లు ఎలా ఉండాలనే దానిపై ఎప్పటికప్పుడు సిద్ధమవుతానని అన్నాడు. దానికోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటానన్నాడు. బానయంటింగ్‌లోనూ నాభాగస్వామ్యం అవసరమని భావించినపుడు యుఎస్‌ఎ వెళ్లి బేస్‌బాల్‌తోకూడా ప్రాక్టీస్‌చేసానన్నాడు ఎప్పుడయితే ఆసక్తి పోతుందే ఆక్షణమే గేమ్‌కు వీడ్కోలు చెపుతానన్నాడు. అందరికీ ధనయవాదాలు చెప్పేసి జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభిస్తానని అశ్విన్ అన్నాడు. వన్డేప్రపంచకప్‌ఫైనల్‌లో అశ్విన్‌కు ఛాన్స్‌వస్తుందని భావించినా కెపన్టెన్ రోహిత్‌మార్పులు లేకుండా సెమీస్ జట్టుతోనే బరిలోకి దిగాడు. ఫైనల్‌లో ఆడకపోవడంపై వందలాదిగా సందేశాలు వచ్చాయని, ఒకదశలో ఫోన్ పక్కన పెట్టేశానని అన్నాడు ఛాన్స్‌వస్తే ఫైనల్‌లో ఆడేందుకు తానెప్పుడూ సిద్ధమేనన్నాడు.

# మహిళా ప్రీమియర్‌లీగ్‌కు సర్వంసిద్ధం

### వేలానికి 30 స్లాట్లు

### 165 మంది పేర్లనమోదు

**న్యూఢిల్లీ:** టాటా మహిళాప్రీమియర్‌లీగ్ రెండో ఎడిషన్ వేలానికి సంబంధించి జాబితాలను విడుదలయ్యాయి. మొత్తం 165 మంది క్రికెటర్లు తమ పేరు నమోదుచేసుకున్నారు. ఈనెల 9న ముంబయి వేదికగా ఈ వేలం జరుగుతుంది.మొత్తం 165 మందిలో 104 మంది భారత క్రికెటర్లు కాగా 61 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు.మరో 15 మంది అసోసియేట్ దేశాలనుంచి కూడా తమ పేర్లు నమోదుచేసుకున్నారు. అయితే 56 మంది మాత్రమే క్యాప్డ్ ప్లేయర్లు అయితే 109 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు ఉన్నారు. జాతీయ జట్టు తరపున ఆడినవారిని క్యాప్డ్‌ప్లేయర్లు, నేషనల్ టీమ్‌కు ఆడనివారిని అన్‌క్యాప్డ్‌గా పరిగణిసానతరు ఐదు ఫ్రాంచైజీ జట్లు వేలంలో పాల్గొంటాయి. 30 స్లాట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. వీటిలోనూ 9 స్లాట్లుఓవర్సీస్ ప్లేయర్లవే. ఢిల్లీకేపిటల్స్ మూడు స్లాట్లకోసం 2.25 కోట్లు, గుజరాత్ జైయింట్స్ పది స్లాట్లకోసం 5.95 కోట్లు, ముంబయి ఇండియన్స్ ఐదు స్లాట్లకోసం 2.1 కోట్లు, ఆర్సీబీ ఏడు స్లాట్లకోసం 3.35 కోట్లు, యూపి వారియర్స్ ఐదు స్లాట్లకోసం నాలుగు కోట్లను వెచ్చించనున్నాయి. దీంద్రా డాటిన్, కిమ్ గార్త్ అత్యధికంగా రూ.50 లక్షలతో వేలంలోకి వస్తున్నారు. గత ఏడాది డాటిన్‌ను 60 లక్షలకు గుజరాత్ కొనుగోలుచేసింది. డాటిన్‌ప్లేస్‌లో జట్టులోకి వచ్చిన గార్త్‌ను కూడా గుజరాత్ వదిలేసింది. మరో నలుగురు ప్లేయర్లు 40 లక్షలతో తమ పేరునమోదుచేసుకున్నారు. కనీసం పదిలక్షలతోకూడిన క్రికెటర్లు వేలంలోకి వచ్చారు.




## ఒకే ఇంటినుంచి ఇద్దరు గ్రాండ్ మాస్టర్లు



**చెన్నై:** అంతర్జాతీయ చదరంగంలోభారత ప్లేయర్లు ప్రజ్ఞానంద, ఆతడి సోదరి వైశాలిలు అరుదైన ఘనత సాధించారు. ఒకే ఇంటినుంచి ఇద్దరు గ్రాండ్ మాస్టర్లుగా అవతరించి రికార్డు సృష్టించారు. అంతర్జాతీయ చెస్ ఫెడరేషన్ ర్యాంకులప్రకారం వైశాలి 2500ప్లస్ రేటింగ్ పాయింట్లు సాధించి గ్రాండ్ మాస్టర్‌గా వచ్చింది. ఇప్పటికే ఆమె సోదరుడు ప్రజ్ఞానంద గ్రాండ్ మాస్టర్‌గా మారాడు. దీనితో ఒకే ఇంటినుంచి ఇద్దరు గ్రాండ్ మాస్టర్లు ఉన్నట్లయింది.

చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి, హారిక ద్రోణవల్లి, బారువా, పెండ్యాల హరికృష్ణ తదితరుల చెంత ఇపుడు వైశాలిచేరింది. తెలుగు చెస్ ప్లేయర్లు హంపి, హారిక తర్వాత మూడో మహిళాగ్రాండ్ మాస్టర్‌గా వైశాలి నిలిచింది. తమిళనాడునుంచి తొలి మహిళా గ్రాండ్ మాస్టర్ మాత్రం వైశాలినే. తమిళనాడు సీఎం వైశాలికి శుభాకాంక్షలు తెలిపారు. వీరిద్దరూక్యాండెట్స్ టోర్నీకి అర్హత సాధించి రికార్డు సృష్టించారన్నాడు. చెస్‌ను క్రీడగా ఎంచుకోవాలనే వారికి నువ్వే స్ఫూర్తి అని తమిళనాడులోమహిళా సాధికారతకు నీవే నిదర్శనమని స్టాలిన్ కొనియాడారు.

## 100 మీటర్ల దూరం వెళ్లిన రింకూ సిక్సర్

**రాయ్‌పూర్:** టీమిండియా నయాబ్యాటింగ్ సెన్సేషన్ రింకూసింగ్ కొత్త రికార్డు సాధించాడు. నాలుగో టి20లో రింకూసింగ్ 29 బంతులతో నాలుగు ఫోర్లు రెండు సిక్స్‌లతో 46 పరుగులుచేసాడు. శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ వంటి బలమైన వికెట్లు పడిన సమయంలోక్రీజులోకి వచ్చిన రింకూ అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. టీమిండియా 174 పరుగులుచేయడంలో కీలకం అయ్యాడు. అయితే ఆమ్యాచ్‌లో రింకూ కొట్టిన ఓ సిక్సర్ ఏకంగా 100 మీటర్ల దూరం వెళ్లింది. దీనితో ఈసిరీస్‌లో భారీ సిక్సర్ కొట్టిన ఆటగాడిగా రింకూ సింగ్‌నిలిచాడు.

మ్యాచ్ అనంతరం తన పవర్‌హిట్టింగ్‌కు గల సీనరకెట్‌ను రింకూ బయటపెట్టాడు. రోజూ వ్యాయామం చేయడం, మంచి ఆహారాన్ని తీసుకోవడమే తన బలానికికారణమని అన్నాడు. మ్యాచ్‌ముగిసాక రింకూసింగ్, జితేష్ శర్మలు పరస్పరం మాట్లాడుకుంటూ నేను నీతో కలిసి జిమ్‌చేస్తున్నానని, మంచి ఫుడ్ తీసుకుంటు న్నానని, బరువులు ఎత్తడంకూడా నాకిష్టం. అందుకే సహజంగా నాలో అంతపవర్ ఉంది అని రింకూ జవాబిచ్చాడు. మొత్తంగాచూస్తే 100 మీటర్ల దూరం రింకూసింగ్‌చేసిన సిక్సర్ అందరినీ ఆకట్టుకుంది.

# వాణిజ్యం

## ఎగుమతులపై భారత్ ఫోకస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** నైజీరియా, ఇథియోపియా, ఘనా వంటి సహారా ప్రాంత ఆఫ్రికా దేశాలు, ఇతరత్రా గల్ఫ్ దేశాలకు ఎగుమతులను పెంచుకోవడంపై భారత్ మరింతగా దృష్టిపెడుతోంది. ఇందులో భాగంగా టారిఫ్‌యేతర అవరోధాలను తొలగించడంపై కేంద్ర వాణిజ్య శాఖ కసరత్తు చేస్తోంది. దీనికోసం గణనీయస్థాయిలో ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలున్న సహారా ప్రాంత దేశాలు, గల్ఫ్ దేశాల్లోని భారతీయ మిషన్‌లతో వర్చువల్ సమావేశాలు నిర్వహించినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఆయా దేశాలతో ఆర్థిక, వ్యాపార సంబంధాలు, ఎగుమతుల స్థితిగతులు, టారిఫ్‌యేతర అడ్డంకులు మొదలైన వాటి గురించి చర్చించినట్లు వివరించారు. సహారా ప్రాంత దేశాలకు సంబంధించి దక్షిణాఫ్రికా, భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2022-23లో దక్షిణాఫ్రికాతో మొత్తం 18.9బిలియన్ డాలర్ల వాణిజ్యం నమోదైంది. ఇందులో 8.5బిలియన్ డాలర్ల ఎగుమతులు ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో నైజీరియా 11.85బిలియన్ డాలర్ల వాణిజ్యం, 5.15 బిలియన్ డాలర్ల ఎగుమతులు, టోగో 6.6 బిలియన్ డాలర్ల వాణిజ్యం, 6 బిలియన్ డాలర్ల ఎగుమతులు, టాంజానియా 6.5 బిలియన్ డాలర్ల వాణిజ్యం, 3.93 బిలియన్ డాలర్ల ఎగుమతులు ఉన్నాయి. మిగతా ఆఫ్రికన్ దేశాల్లో మొజాంబిక్, అంగోలా, కెన్యా ఉన్నాయి. గల్ఫ్‌లో సౌదీ అరేబియా 52.76 బిలియన్ డాలర్లు, ఖతర్ 18.77 బిలియన్ డాలర్లు తదితర దేశాలతో అత్యధికంగా వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. ఎగుమతులకు ఊతమిచ్చే క్రమంలో ప్రధానంగా ఆహారం, ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్ వంటి రంగాలు, ప్రధాన మార్కెట్లపై దృష్టిపెట్టాలంటూ ఎగుమతిదార్లకు వాణిజ్య శాఖ సూచించింది. అలాగే అంతర్జాతీయంగా మరిన్ని ఎగ్జిబిషన్స్ వంటివి నిర్వహించవచ్చని పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో ఎగుమతులు 7శాతం తగ్గి సుమారు 245 బిలియన్ డాలర్లకు, దిగుమతులు దాదాపు 9శాతం తగ్గి 392 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.



## ముడిచమురుపై తగ్గనున్న విండ్‌ఫాల్ ట్యాక్స్


**న్యూఢిల్లీ, డిసెంబరు 2 :** ముడిచమురుపై విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను ప్రతి టన్నుకు తగ్గిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. టన్నుకు 1300 నుంచి ఐదువేల రూపాయల వరకూ తగ్గించనున్నట్లు కేంద్రం సూచనప్రాయంగా వెల్లడించింది. ముడిపెట్రోలియంపై 1300 రూపాయలుగాఉంది. ఈ మొత్తం ఇపుడు ఐదువేల నుంచి 6300 వరకూ తగ్గించేందుకు కేంద్రం కసరత్తులుచేస్తోంది. అలాగే జెట్ ఇంధనంపై సుంకం కూడా కిలో లీటరుకు 1.06 లక్షలుగా ఉంది. ఇపుడు ఆ మొత్తాన్ని 1.11 లక్షలుగా పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేసింది. నడుస్తున్న ధరలను పరిగణనలోనికి తీసుకుని ప్రతి పక్షం రోజులకు ఒకసారి విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను సరిచేస్తుంటారు. ప్రస్తుతం ముడిచమురు ధరలు బ్యారల్‌కు 82 డాలర్లుగా నడుస్తున్న సంగతి తెలిసిందే. గత పక్షంలో ప్రభుత్వం ఈ పన్నును పెట్రోలియంపై 6300 నుంచి 9800 వరకూ తగ్గించింది. అదే డీజిల్‌పై లీటరుకు రెండు రూపాయల నుంచి రూపాయికి తగ్గించింది. ఇక ఎగుమతి చేసే జెట్ ఇంధనంపై పెట్రోలును ఎలాంటి మార్పులు చేయకుండానే ఉంచింది. కేంద్ర ప్రభుత్వం మొదటిసారిగా 2022 జులైలో ఈ పన్ను విధించింది.




పెరుగుతున్న ముడిచమురు ధరలను పరిగణనలోనికి తీసుకుని ఈ పన్ను వసూలు చేసింది. దేశీయ ముడిచమురుపై ఈ ట్యాక్స్‌ను ప్రపంచస్థాయి బెంచ్‌మార్క్ ధరలు బ్యారల్‌కు 75 డాలర్లు దాటి పెరిగితే వసూలుచేసానతరు. డీజిల్, ఎటిఎఫ్ పెట్రోలు ఎగుమతులపై సుంకం పడుతుంది. ఉత్పత్తుల మార్జిన్‌లు బ్యారెల్‌కు 20 డాలర్లు దాటితే ఈసుంకం పడుతుంది. ఆసియా ట్రేడ్‌లో శుక్రవారం ధరలు నష్టాల్లోనే ఉన్నాయి. బ్రెంట్ ముడిచమురరు ఫ్యూచర్లు ఫిబ్రవరినాటి ధరలనుచూస్తే 0.2శాతం దిగజారి బ్యారెల్‌కు 80.72 డాలర్లుగా ఉన్నాయి. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియేట్ ముడిచమురు ధరలు 0.2శాతం తగ్గి 75.84 డాలర్లుగా నడుస్తున్నాయి.

## సావరిన్ గోల్డ్ బాండ్లను ఇలా రిడీమ్ చేయండి!

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలోని దాదాపు అందరూ గోల్డ్‌లో ఇన్వెస్ట్ చేయడానికి ఆసక్తి చూపుతారు. అయితే ఫిజికల్ గోల్డ్ స్టోరేజ్, ఇన్సూరెన్స్ వంటి అదనపు బాధ్యతలు ఉంటాయి. కానీ ఇలాంటి ఇబ్బందులు ఏవీ లేకుండా ఫిజికల్ గోల్డ్‌కి ప్రత్యామ్నాయంగా వచ్చిన సావరిన్ గోల్డ్ బాండ్‌లు చాలా పాపులర్ అయ్యాయి. సావరిన్ గోల్డ్ బాండ్లు ఒక ప్రత్యేకమైన ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్. ఇందులో పెట్టుబడిదారుల ఫిజికల్ గోల్డ్ లేకుండానే గోల్డ్‌లో ఇన్వెస్ట్ చేయవచ్చు. ప్రభుత్వం జారీచేసిన, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహించే ఈ బాండ్లు మెచ్యూరిటీ తర్వాత నగదు అందిస్తాయి. పెట్టుబడిదారులు ఎస్‌జిబిలతో రెండు రిడమ్షన్ ఆప్షన్‌లు పొందుతారు. అవి ప్రీమెచ్యూర్ రిడమ్షన్, రిడమ్షన్ ఆన్ మెచ్యూరిటీ. బాండ్ జారీ చేసిన తేదీ నుంచి ఐదు సంవత్సరాల తర్వాత ప్రీ మెచ్యూర్ రిడమ్షన్ సాధ్యమవుతుంది. అయితే ప్రామాణిక మెచ్యూరిటీ పీరియడ్ ఇష్యూ తేదీ నుంచి ఎనిమిది సంవత్సరాలు. పూర్తి కాలానికి ముందు పెట్టుబడి నుంచి నిష్క్రమించాలని చూస్తున్న వారికి, ప్రీ మెచ్యూర్ రిడమ్షన్ ఆప్షన్ ఉంటుంది. కూపర్ పేమెంట్ తేదీకి ముప్పై రోజుల ముందు పెట్టుబడిదారులు సంబంధిత బ్యాంకు, ఎస్‌హెచ్‌సిఐఎల్ ఆఫీసులు, పోస్టాఫీసు లేదా ఏజెంట్‌ను సంప్రదించవచ్చు. కూపన్ పేమెంట్ తేదీకి కనీసం ఒక రోజు ముందు ఈ ప్రాసెస్ ప్రారంభించడం అవసరం. ప్రీమెచ్యూర్ రిడమ్షన్ ద్వారా వచ్చే ఆదాయం పెట్టుబడిదారు అందించిన బ్యాంకు అకౌంట్‌లో జమ అవుతుంది. బాండ్ మెచ్యూర్ కావడానికి ఒక నెల ముందు పెట్టుబడిదారులు ముందస్తు నోటీసు అందుకుంటారు. మెచ్యూరిటీ తేదీలో, మునుపటి మూడు పని దినాలలో బంగారం సగటు ముగింపు ధర ఆధారంగా లింక్ చేసిన బ్యాంకు అకౌంట్‌కు రిడమ్షన్ మొత్తం క్రెడిట్ చేస్తారు. రీపేమెంట్ తేదీకి ముందు మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛతతో బంగారం ముగింపు ధర సాధారణ సగటు ద్వారా రిడమ్షన్ ధర నిర్ణయిస్తారు. ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ఈ ధరలను ప్రచురిస్తుంది. ఎస్‌జిబిలకు టాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ ఉండదు. అయితే పన్ను చట్టాలను పాటించడం పెట్టుబడిదారుల బాధ్యత. ఎస్‌జిబి సురక్షితమైన పెట్టుబడి మార్గాన్ని అందిస్తున్నప్పటికీ, బంగారం మార్కెట్ ధర తగ్గితే కేపిటల్ లాస్ అయ్యే ప్రమాదం ఉంది. అయితే పెట్టుబడిదారులు మొదట్లో చెల్లించిన బంగారం యూనిట్లపరంగా నష్టపోరని గమనించడం చాలా ముఖ్యం.




## దేశంలో తగ్గిన నిరుద్యోగ రేటు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశవ్యాప్తంగా సెప్టెంబర్ త్రైమాసికంలో పట్టణ ప్రాంతాల్లో 15 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి నిరుద్యోగిత రేటు 6.6శాతానికి తగ్గింది. గతేడాది ఇదే కాలంలో ఇది 7.2శాతం నమోదైంది. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఎస్‌ఒ) ప్రకారం, గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు 6.8 శాతంగా ఉండగా, ఏప్రిల్-జూన్‌లో 6.6శాతంగా ఉంది. పట్టణ ప్రాంతాల్లోని స్త్రీలలో 15 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో నిరుద్యోగం రేటు 2023-24 ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబర్‌లో 8.6శాతానికి వచ్చి చేరింది. యేడాది క్రితం ఇదే త్రైమాసికంలో 9.4శాతంగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్‌లో 9.1శాతం, జనవరి-మార్చిలో 9.2 శాతం, అక్టోబరు- డిసెంబర్ 9.6శాతం నమోదైంది. పట్టణ ప్రాంత పురుషులలో నిరుద్యోగిత రేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై-సెప్టెంబర్‌లో 6శాతానికి తగ్గింది. యేడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఇది 6.6శాతంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్‌లో 5.9శాతం ఉంది. 2022-23 జనవరి-మార్చిలో 6శాతం, అక్టోబర్-డిసెంబర్‌లో 6.5శాతంగా నమోదైంది. 2023 జులై-సెప్టెంబర్‌లో పట్టణ ప్రాంతాలలో 15 యేళ్లు, అంతకంటేఎక్కువ వయస్సు గల వ్యక్తుల్లో క్రియాశీల శ్రామికశక్తి 49.3శాతానికిపెరిగింది. యేడాది క్రితం ఇదే కాలంలో ఇది 47.9శాతంగా ఉంది. 2023 ఏప్రిల్-జూన్‌లో 48.8శాతం, 2022-23 ఆర్థికసంవత్సరం జనవరి-మార్చిలో 48.5శాతం, అక్టోబర్-డిసెంబర్‌లో 48.2శాతం నమోదైంది.



## కస్టమర్లకు పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు గుడ్‌న్యూస్

**ముంబై, డిసెంబరు 2:** బ్యాంకులో డబ్బులు దాచుకోవాలని భావించే వారికి గుడ్‌న్యూస్ అందించింది. స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ గడువును మరింత కాలం పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. దీని వల్ల బ్యాంకులో డబ్బులు ఎఫ్‌డి చేయాలని భావించే వారికి ఊరట కలుగుతుందని చెప్పుకోవచ్చు. ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటిగా ఉంటూ వస్తున్న పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు తాజాగా గుడ్ న్యూస్ అందించింది. బ్యాంకు స్పెషల్ ఎఫ్‌డి స్కీమ్ టెన్యూర్ 444 రోజులు. ఈ పథకం గడువు సాధారణంగా నవంబరు 30తో ముగియాల్సి ఉంది. అయితే ఇప్పుడు దీని గడువును 2024 జనవరి 31వరకు పొడిగించారు. అంటేమరో రెండు నెలల పాటు ఈస్కీమ్ అందుబాటులో ఉంటుందని చెప్పుకోవచ్చు.




## 5 బ్యాంకులపై ఆర్‌బిఐ జరిమానా

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించే సంస్థ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గత కొన్ని నెలలుగా ఆర్‌బిఐ చిన్న తప్పులను కూడా అస్సలు ఉపేక్షించడం లేదు. తాజాగా దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకుగా కొనసాగుతున్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బ్యాంకు ఆఫ్ అమెరికాతో పాటు మరో మూడు కో-ఆపరేటివ్ బ్యాంకులపై నిబంధనలు ఉల్లంఘించినందుకు చర్యలు చేపట్టింది. ఎన్‌ఆర్‌ఐల నుంచి డిపాజిట్లు సేకరణ విషయంలో రూల్స్ అతిక్రమించినందుకు హెచ్‌డిఎఫ్‌సి, బ్యాంకు ఆఫ్ అమెరికాలపై రూ.10వేల చొప్పున ఫైన్ విధించింది. ఇవి ఫెమా చట్టాలను ఉల్లంఘించాయని సెంట్రల్ బ్యాంకు పేర్కొంది. మానిటరీ పెనాల్టీ విధించడానికి ముందు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సదరు సంస్థలకు ముందుగా షోకాజ్ నోటీసులు జారీచేసింది. దీనికి సదరు బ్యాంకింగ్ సంస్థలు రాతపూర్వకంగా బదులిచ్చిన తర్వాత చర్యలు వచ్చాయి. ఇక కో-ఆపరేటివ్ బ్యాంకుల విషయానికి వస్తే ఇతర బ్యాంకులతో డిపాజిట్లను ఉంచడం విషయంపై గుజరాత్‌లోని ధృంగాద్ర పీపుల్స్ కో-ఆపరేటివ్ బ్యాంకుపై రూ.లక్షజరిమానా విధించబడింది. అలాగే నిబంధనలు పాటించనికారణంగా బీహార్ లోని పాట్లీపుత్ర సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకుపై రెగ్యులేటర్ రూ.1.50 లక్షల జరిమానా విధించింది. చివరిగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని మండల్ నాగరిక్ సహకారి బ్యాంకుకు నిబంధనలు పాటించనందుకు రిజర్వ్ బ్యాంకు 1.50 లక్షల రూపాయల జరిమానాను విధించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14